: fb.com/vaartha Digital
WWW.VAARTHA.COM
epaper.vaartha.com

తిరుపతి

Published from Tirupathi, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

5-11-2026
గురువారం
సంపుటి: 32
సంచిక: 276
పేజీలు: 10+4
వెల: 6.50

చంద్రబాబుకు ప్రధాని మోడీ ఫోన్

- 'అర్నబ్', 'మురస్సు తుఫాన్ల నష్టంపై ఆరా
- నష్టం, రైతుల ఇబ్బందులు వివరించిన సిఎం
- 'అర్నబ్ తో ఎపికి రూ.4,563 కోట్ల నష్టం
- 'మురస్సు తో రూ.343.95 కోట్ల ప్రాథమిక నష్టం
- మొత్తం నష్టంలో 94శాతం వ్యవసాయ రంగంలోనే
- కేంద్రానికి సమగ్ర నివేదిక పంపినట్లు వెల్లడి
- రాష్ట్ర ప్రభుత్వ సహాయక చర్యలను ప్రశంసించిన ప్రధాని
- కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు సిఎం చంద్రబాబు లేఖ

అమరావతి, నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: వరుస తుపాన్లతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు అండగా నిలుస్తామని కేంద్రం భరోసా ఇచ్చింది. వారం రోజుల వ్యవధిలో 'అర్నబ్', 'మురస్సు తుఫాన్లు రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫోన్ చేసి తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తుపాన్ల ప్రభావం, వాటి వల్ల జరిగిన నష్టం గురించి చంద్రబాబు ప్రధానికి వివరించారు. భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల రంగాల్లోనూ భారీ నష్టం వాటిల్లిందని, రాష్ట్రాన్ని ఆదుకోవడానికి

>>2

పరిషత్ పోరు:

నేడు ఓటరు తీర్పు

582 జడ్‌పిటిసి స్థానాల్లో 2,169 మంది అభ్యర్థులు

7,767 ఎంపిటిసి సీట్లలో 18,843 మంది పోటీ

మొత్తం 2.61 కోట్ల మంది ఓటర్లు... మహిళలే అధికం

పోలింగ్‌కు సర్వం సిద్ధం... భారీ భద్రతా ఏర్పాట్లు

అమరావతి, నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో నవంబరు 5 గురువారం జరగనున్న ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లాల పరిధిలో ఎన్నికల నిర్వహణకు అధికారులు సిద్ధమయ్యారు. మొత్తం 582 జడ్‌పిటిసి స్థానాలు, 7,767 ఎంపిటిసి స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఇప్పటికే కొన్ని స్థానాలు ఏకగ్రీవం కావడంతో మిగిలిన స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో 77 జడ్‌పిటిసి, 2,051 ఎంపిటిసి స్థానాలు కూడా ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన స్థానాల్లో అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. మొత్తం 2,169 మంది జడ్‌పిటిసి అభ్యర్థులు, 18,843 మంది ఎంపిటిసి అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయ పార్టీలకు ఈ ఎన్నికలు కీలకంగా మారాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2.61 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 1.28 కోట్లమంది పురుషులు, 1.32 కోట్ల మంది మహిళలు కాగా, 1,282మంది ఇతర ఓటర్లు ఉన్నారు. మహిళా ఓటర్ల సంఖ్య పురుషుల కంటే ఎక్కువగా ఉండటం విశేషం. ఎన్నికల

>>2

కుండపోత

ఏలూరు జిల్లాలో పొంగిపొర్లుతున్న వాగు

మురసు తుఫాను బీభత్సానికి నేలకొరిగిన వరిపంట.. రైతన్నలు ఆందోళన

- కోస్తాంధ్రలో విస్తారంగా భారీ వర్షాలు
- చెరువుల్లా మారిన రహదారులు
- 'పెదవాగ్ను కు గండి.. గ్రామాల్లోకి నీరు
- స్తంభించిన రాకపోకలు...
- నీట మునిగిన పంటలు.. భారీగా నష్టం
- ప్రకాశం బ్యారేజీకి పోటెత్తిన వరద

అమరావతి, నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: 'మురస్సు తుఫాన్ ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన రహదారులు, నివాస ప్రాంతాల్లోకి వరద నీరుచేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

తుఫాన్ ప్రభావంతో ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గంలో భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా తిరువూరులో 20 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవగా.. విస్సన్నపేట, ఏ.కొండూరు మండలాల్లో 10 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. వర్షాల ధాటికి వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహించడంతో లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. తిరువూరు ఆర్టీసీ డిపో గ్యారేజీలోకి వరద నీరు చేరడంతో కార్మికులు ఇబ్బందులు పడ్డారు. గంపలగూడెం మండలంలోని వినగడప-తోటమూల గ్రామాల మధ్య కట్టలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో శివారు ప్రాంతాల్లోని 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. తిరువూరు-గంపలగూడెంమధ్య గుర్రపువాగు, తిరువూరు-అక్కపాలెంమధ్య లోలెవల్ వంతెన, లక్షీ ్మ పురం- మల్లెలగ్రామాల మధ్య జాతీయ రహదా రిపై వరదప్రవాహం కొనసాగుతోంది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్ప డింది. మురసు తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిశాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి ఏలూరు నగరంలోని ప్రధాన కూడళ్లు జలమయమయ్యాయి. పలు ప్రభుత్వ కార్యాలయాల్లోకి వరద నీరు చేరింది. ఏలూరు రిజిస్ట్రార్ కార్యాలయంలోని పాత భవనంలో సుమారు రెండు అడుగుల మేర వర్షపు నీరు నిలిచిపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు రాజమహేంద్రవరంలోని ఇందిరానగర్ ప్రాంతం జలదిగ్బంధంలో చిక్కుకుంది. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా చేరుతున్న వర్షపు నీరు దిగువ ప్రాంతాల్లో నిలిచిపోవడంతో కాలనీలోని వీధులన్నీ నీట మునిగాయి. పలు ఇళ్లలోకి వరద నీరు ప్రవేశించడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరద నీటితో పాటు పాములు, ఇతర విషపురుగులు ఇళ్లలోకి వస్తుండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం ఎదురవుతుందోనని భయంతో బిక్కు బిక్కుమంటూ గడుపుతున్నారు.

స్తంభించిన రాకపోకలు:
మరోవైపు మురసు తుపాను ప్రభావంతో గుంటూరు జిల్లా పెదనందిపాడు సమీపంలో నల్లమడ వాగు తీవ్ర రూపం దాల్చింది. నల్లమడ వాగు, నక్కవాగుకు గండ్లు పడ్డాయి. పెదనందిపాడు, నాగులపాడు గ్రామాలతో పాటు కాకుమాను మండలం కొమ్మూరు, గార్లపాడు గ్రామాలను వరద నీరు చుట్టు ముట్టింది. పెదనందిపాడు నుంచి కొమ్మూరుకు వెళ్లే బాపట్ల ప్రధాన రహదారిపై నుంచి వరద నీరు పొంగి ప్రవహిస్తోంది. దీంతో ఆయా

>>2

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సిఎం చంద్రబాబు ఏరియల్ సర్వే

అపార నష్టం

గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సిఎం ఏరియల్ సర్వే

బాధితులను ఆదుకుంటాం: సిఎం

బుధవారం కేంద్ర బృందంతో తుఫాన్ నష్టాన్ని వివరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

కరవు రైతులను ఆదుకోండి

వ్యవసాయానికి విబి జి రామ్ జి అనుసంధానం

డ్రాట్ కార్డుల జారీకి, జెజెఎం విస్తరణకు సహకరించాలి

పంటల బీమా పరిహారం త్వరగా అందేలా చూడండి

కేంద్ర బృందానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి

అమరావతి, నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా వ్యవసాయ రంగానికి జరిగిన నష్టాన్ని, ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను తీర్చేలా కేంద్ర ప్రభుత్వం అన్నివిధాలా సాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితుల అంచనా కోసం రాష్ట్రంలో పర్యటించిన ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం (ఐఎంసిటి) బుధవారం ముఖ్యమంత్రిని కలిసింది. ఈనెల 2, 3తేదీల్లో రెండుబృందాలుగా కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో పర్యటించిన సభ్యులు తమ కరువు అధ్యయన వివరాలు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలోని తీర ప్రాంతం తుఫాన్ల సమస్యతో ఇబ్బందులు పడుతుంటే... మరోవైపు తీవ్ర వర్షాభావ పరిస్థితులు, ఎల్ నినో కారణంగా రాయలసీమ సహా ఇంకొన్ని ప్రాంతాలు తీవ్ర కరవుతో అల్లాడుతున్నాయని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆబృందానికి వివరించారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, పంట నష్టాలు, రైతుల సమస్యలు, ప్రభుత్వం చేపడుతున్న ఉపశమన చర్యలపై స్పష్టత లభించిందని వెల్లడించారు. రాష్ట్రంలో ఈ యేడాది సాధారణం కంటే గణనీయంగా తక్కువ వర్షపాతం నమోదైందని, దీర్ఘకాలిక వర్షాభావ పరిస్థితుల కారణంగా ఖరీఫ్ పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఐఎంసిటి సభ్యులకు తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ జిల్లాల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, సాగునీటితో పాటు తాగునీరు, పశుగ్రాసం సమస్యలు కూడా తలెత్తాయని వివరించారు. అనంతపురం జిల్లాలో దేశంలోనే రెండో అత్యల్ప వర్షపాతం నమోదైన పరిస్థితిని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో 21 జిల్లాల్లో 388 మండలా

>>2

ట్రంప్‌కు షాక్!

మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లు ఘోర పరాజయం

ఉభయ సభల్లో విపక్ష డెమొక్రాట్ల ఆధిపత్యం

కీలక రాష్ట్రాల గవర్నర్‌లు డెమొక్రాట్ల వశం

VOTE
REPUBLICAN
DEMOCRAT

రిపబ్లికన్ల కోటలకు బీటలు...

డెమొక్రాట్ల పాగా

- 94యేళ్ల తర్వాత కాన్సాస్‌లో డెమొక్రాట్ విజయం
- పలువురు ప్రవాస భారతీయులు గెలుపు
- యుఎస్ చరిత్రలో తొలిసారి ముస్లిం సెనేటర్
- ప్రతిపక్ష పార్టీ విజయాలను స్వాగతిస్తున్నా.. డెమొక్రాట్లతో కలిసి పనిచేస్తా: ట్రంప్

వాషింగ్టన్, నవంబరు 4: అమెరికా మధ్యంతర ఎన్నికల్లో అధికార రిపబ్లికన్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అగ్రరాజ్య పార్లమెంటులోని ప్రతినిధుల సభ, సెనేట్ రెండింటిలోనూ డెమోక్రాట్లు స్పష్టమైన మెజారిటీ సాధించి పట్టు సాధించారు. రెండవ విడత అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తొలి రెండేళ్లలోనే రెండు సభలపై నియంత్రణ కోల్పోవడం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు రాజకీయంగా పెద్ద షాక్. అయితే, ఈ పరాభవంపై స్వయంగా ట్రంప్ పలు అంతర్జాతీయ మీడియా సంస్థలతో మాట్లాడుతూ తమ పార్టీ ఓటమికి దారితీసిన ఐదు ప్రధాన కారణాలను విశ్లేషించారు. రిపబ్లికన్ల ఓటమికి ప్రధాన కారణాల్లో మొదటిది ఇరాన్ యుద్ధ ప్రభావమని ట్రంప్ స్వయంగా అంగీకరించారు. ఇరాన్‌తో

>>2

'అగ్నివీర్ల్ లకు శుభవార్త

- పదవీకాలం రెండేళ్లు పెంపు
- ఆరేళ్లకు పెరిగిన సేవా కాలం
- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం
- రూ.14,500 కోట్లతో 92 గిగావాట్-అవర్ల ఎనర్జీ స్టోరేజ్, 'క్రిటికల్ మినరల్స్ ప్రాసెసింగ్ పథకాలకు ఆమోదం
- రూ.97,600 కోట్ల పెట్టుబడులకు అవకాశం

న్యూఢిల్లీ, నవంబరు 4: ఆర్మీలో అగ్నిపథ్ పథకం కింద విధుల్లో చేరిన అగ్నివీర్‌ల కోసం కేంద్ర ప్రభుత్వం తీపికబురు ఇచ్చింది. తొలి నాలుగు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న అగ్నివీర్లలో ఏకంగా 75 శాతం మందికి మరో రెండేళ్లపాటు సేవలను పొడిగించే ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం వల్ల అగ్నివీర్ల మొత్తం సేవా కాలం ఆరు సంవత్సరాలకు పెరుగుతుంది. ఈ అదనపు సేవా కాలం పూర్తయిన తర్వాత వారి ప్రతిభ, క్రమశిక్షణ, బాధ్యతల ఆధారంగా సైన్యంలో శాశ్వత ప్రాతిపదికన రెగ్యులర్ సర్వీసులోకి తీసుకోవడానికి అవకాశం లభిస్తుంది. ఈ వివరాలను చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ రాజా రమణ వెల్లడించారు. ఢిల్లీలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి బ్యాచ్ అగ్నివీర్ల నాలుగు సంవత్సరాల పదవీకాలం ముగింపునకు రావడం, వారి సేవలు, పనితీరుపై సైనిక దళాల నుంచి అత్యంత

>>2

అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా

జాతీయ పరీక్షా విధానం

- అన్ని రాష్ట్రాల ఏకాభిప్రాయంతో అత్యుత్తమ విధాన రూపకల్పన
- హై పవర్డ్ టాస్క్‌ఫోర్స్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు
- విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా చూడాలన్న మంత్రి లోకేష
- సిఎంతో ఎగ్జామినేషన్ రిఫార్మ్స్ హై పవర్డ్ టాస్క్‌ఫోర్స్ చైర్మన్ నందన్ నీలేకని భేటీ



అమరావతి, నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: విభిన్న రాష్ట్రాలు, భాషలు కలిగిన భారతదేశంలో అందరినీ కలుపుకొని వెళ్లేలా జాతీయ పరీక్షా సంస్కరణలు చేపట్టాలని సిఎం చంద్రబాబు సూచించారు. అన్ని రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, ఏకాభిప్రాయంతో పారదర్శకమైన, విశ్వసనీయమైన జాతీయ పరీక్షావిధానాన్ని రూపొందించాలని అన్నారు. దేశంలోని ఏ ప్రాంతానికి చెందిన విద్యార్థికైనా, ఏ భాష మాట్లాడే విద్యార్థికైనా సమాన అవకాశాలు, న్యాయం జరిగేలా సంస్కరణలు ఉండాలని స్పష్టం చేశారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో ఎగ్జామినేషన్ రిఫార్మ్స్ హై పవర్డ్ టాస్క్‌ఫోర్స్ చైర్మన్ నందన్ నీలేకని నేతృత్వంలోని టాస్క్ ఫోర్స్ సభ్యులు సిఎంతో సమావేశమయ్యారు. సచివాలయానికి వచ్చిన నందన్ నీలేకనికి మంత్రి నారా

>>2

ఇద్దరు పిల్లల నిబంధన పునఃపరిశీలించండి

కేంద్రం, రాష్ట్రాలకు సుప్రీం సూచనలు

న్యూఢిల్లీ, నవంబరు 4: ఎన్నికల్లో పోటీ చేయాలంటే ఇద్దరు పిల్లలకు మించి ఉండకూడదనే నిబంధన ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతవరకు సమంజసమని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. దేశంలో సంతానోత్పత్తి రేటు గణనీయంగా తగ్గిన నేపథ్యంలో ఇద్దరికి మించి పిల్లలున్నవారిని స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హులుగా ప్రకటించే చట్టాలను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. గత రెండు దశాబ్దాల్లో దేశ

>>2

మొన్న 'అర్నబ్.. నిన్న 'మురస్సు

నేడు 'అక్వాన్ ముప్పు

15 తర్వాత బంగాళాఖాతంలో వాయుగుండం

దక్షిణ కోస్తాకు భారీ వర్షసూచన: ఐఎండి

అమరావతి, నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి: మొన్న 'అర్నబ్... నిన్న 'మురస్సు తుఫాన్లు బీభత్సం సృష్టించాయి. తాజాగా బంగాళాఖాతంలో మరో తుఫాను ఏర్పడబోతున్నదని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ తుఫానుకు 'అక్వాన్'గా నామకరణంచేశారు. ఈతుఫాను తీవ్రతను బట్టి ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరుతో పాటు

>>2

ఉమ్మడి ఎపి శాసనమండలి మాజీ చైర్మన్

చక్రపాణి కన్నుమూత

తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, టిపిసిసి చీఫ్ మహేశ్‌కుమార్, మంత్రులు సంతాపం

హైదరాబాద్,నవంబరు4,ప్రభాతవార్త: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి మాజీ చైర్మన్ డాక్టర్ ఎ. చక్రపాణి కన్నుమూశారు. బుధవారం హైదరాబాద్‌లోని తన స్వగృహంలో ఆయన తుదిశ్వాస విడిచారు. శాసన వ్యవస్థలో విశేష అనుభవం కలిగిననేతగా, పార్లమెంటరీ

>>2

బుధవారం పాట్నాలో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మతో సమావేశమైన బీహార్ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి

నేడు ఓటరు తీర్పు

>>కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో 8,904 సమస్యాత్మక, 7,160 అత్యంత సమస్యాత్మక కేంద్రాలను గుర్తించారు. మొత్తం 16,064 కేంద్రాల్లో సిసిటివి నిఘా ఏర్పాటుచేశారు. మరో 6 వేల కేంద్రాల్లో ల్యాప్ టాప్‌ల ద్వారా వెబ్‌కాస్టింగ్, 6,507 కేంద్రాల్లో వీడియోగ్రఫీ నిర్వహించనున్నారు. పోలింగ్ విధుల కోసం 36,684 మంది ప్రిసైడింగ్ అధికారులను నియమించారు. శాంతిభద్రతల పరిరక్షణకు 40,679 మంది పోలీసు సిబ్బందితో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.

రవాణా, కౌంటింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు:

ఎన్నికల సిబ్బంది, సామగ్రి తరలింపు కోసం 4,442 భారీ వాహనాలు, 3,200 చిన్న వాహనాలను సిద్ధం చేశారు. పోలింగ్ కోసం 1,01,618 బ్యాలెట్ బాక్సులను అందుబాటులో ఉంచారు. ఓట్ల లెక్కింపు కోసం రాష్ట్రవ్యాప్తంగా 365 కేంద్రాలు, 9,062 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేశారు. మొత్తంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్ణయించేందుకు ఓటర్లు సిద్ధమవుతున్నారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ ప్రణాళిక: ఎన్నికల కమిషనర్ పునేఠా

ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ ప్రణాళిక అమలు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. రాష్ట్రంలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో మెజారిటీ ప్రాంతాల్లో ఎంపిటిసి, జడ్పిటిసి పోలింగ్ నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రకటించారు. మురసు తుఫాన్, వాతావరణ పరిస్థితులపై జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో ఎస్ఇసి అనిల్‌చంద్ర పునేఠా బుధవారం విజయవాడలో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై ఎస్ఇసి దిశానిర్దేశం చేశారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపేందుకు అన్ని శాఖల సమన్వయం తప్పనిసరని ఆదేశించారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఓటర్లు, ఎన్నికల సిబ్బందికి అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా మార్గనిర్దేశం చేశారు.

పోలింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి

అలాగే, పోలింగ్ సిబ్బంది నియామకం, ఏర్పాట్ల గురించి ఏపీ ఎన్నికల కార్యదర్శి డా. ఎ. మల్లికార్జున మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణకు 2.52 లక్షల మంది, కౌంటింగ్ కోసం 52 వేల మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారని వెల్లడించారు. పశ్చిమ గోదావరి, గుంటూరు, బాపట్ల జిల్లాల పోలింగ్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఆయా పరిస్థితుల ఆధారంగా పోలింగ్ కేంద్రాల లోపలా వీడియోగ్రఫీకి అనుమతి ఇచ్చామని స్పష్టం చేశారు. ప్రిసైడింగ్ అధికారులు తప్పనిసరిగా సంబంధిత యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని ఆదేశించారు. ఎపిలో 2.61 కోట్లకు ఓటర్ల సంఖ్య చేరిందని.. మైక్రో లెవెల్ ప్లానింగ్‌తో ఎన్నికలను నిర్వహిస్తామని మల్లికార్జున పేర్కొన్నారు.

పటిష్ఠ ప్రణాళిక అమలు చేస్తున్నాం

స్థానిక సంస్థల ఎన్నికల శాంతిభద్రతలు, పోలీసు బందోబస్తు గురించి డిజిపి హరీశ్ కుమార్ గుప్తా వివరించారు. ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్ఠ ప్రణాళిక అమలు చేస్తున్నామని తెలిపారు. ఒకే దశలో పోలింగ్ జరుగుతున్నందున ఆయా కేంద్రాల వద్ద ప్రజల రద్దీ నివారణకు తగినంతగా పోలీసు బలగాలను మోహరించామని చెప్పుకొచ్చారు. సెక్టార్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ క్షేత్రస్థాయిలో శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నామని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పేర్కొన్నారు.

ఎంపిటిసి ఎన్నికల బరిలో 18,843 మంది అభ్యర్థులు

ఈ ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాల గురించి పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 9,821 ఎంపిటిసి స్థానాలకుగానూ 2,051 స్థానాలు ఏకగ్రీవమయ్యాయని తెలిపారు. మిగిలిన 7,770ఎంపిటిసి స్థానాలకు 18,843 మంది అభ్యర్థులు ఎన్నికలబరిలో నిలిచారనిచెప్పారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్నిఏర్పాట్లను పూర్తి చేసినట్లు కృష్ణ తేజ వెల్లడించారు.

చక్రపాణి కన్నుమూత

>> సంప్రదాయాలను గౌరవించిన వ్యక్తిగా చక్రపాణి ప్రత్యేక గుర్తింపు పొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శాసనమండలిని పునరుద్ధరించిన అనంతరం తొలి ఛైర్మన్‌గా డాక్టర్ ఎ. చక్రపాణి బాధ్యతలు చేపట్టారు. తన పదవీకాలంలో సభా వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు శాసనసభా సంప్రదాయాల పరిరక్షణకు ఆయన విశేష కృషి చేశారు. సభలో ప్రజాస్వామ్య విలువలు, పార్లమెంటరీ విధానాలకు ప్రాధాన్యం ఇస్తూ తనదైన ముద్ర వేశారు. చక్రపాణి మృతిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో శాసనమండలి తొలి ఛైర్మన్‌గా ఆయన అందించిన సేవలను సిఎం గుర్తుచేసుకున్నారు.

పార్లమెంటరీ సంప్రదాయాల పట్ల అపారమైన గౌరవం కలిగిన చక్రపాణి ఛైర్మన్‌గా నిష్పక్షపాతంగా వ్యవహరించారని పేర్కొన్నారు. చక్రపాణి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ సిఎం తన ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు ఆయన మృతికి సంతాపం తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన మండలి మాజీ ఛైర్మన్ చక్రపాణి మృతి పట్ల రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. చక్రపాణి మరణం బాధాకరమని పేర్కొన్న మంత్రి, శాసన మండలి ఛైర్మన్‌గా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఆయన మరణం ప్రజాజీవితానికి తీరని లోటని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన మండలి మాజీ ఛైర్మన్ చక్రపాణి మృతి పట్ల టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ స్మరించుకొన్నారు.

నేడు 'అక్వాన్ష్ ముప్పు

>> కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోనూ, పొరుగున ఉన్న తమిళనాడు ఉత్తర తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రస్తుతం తుఫాను సూచనలు ఉన్నప్పటికీ, ఇది ద్రోణి రూపంలో స్థిరపడి తుపానుగా మారే ఖచ్చితమైన మార్గం, తీవ్రత, ల్యాండ్‌ఫాల్ వివరాలపై మరో మూడు, నాలుగు రోజుల్లో మరింత స్పష్టత రానుంది. నవంబరు, డిసెంబరు నెలల్లో వరుసగా వాతావరణ మార్పులు చోటుచేసుకునే ముప్పు ఉన్నందున తీర ప్రాంత ప్రజలు, మత్స్యకారులు ఎప్పటికప్పుడు ఐఎండి విడుదల చేసే తాజా వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

కరవు రైతులను ఆదుకోండి

>> లను కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించామని, రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి కేంద్ర సాయం కోరుతూ ఇప్పటికే మెమొరాండం సమర్పించామన్నారు. వారం రోజుల్లో కరువు పరిస్థితులపై కేంద్రానికి నివేదిక కూడా సమర్పిస్తామని సీఎం చెప్పారు.

200 రోజులకు విబి జి రామ్ జి పనిదినాలు పెంచాలి..

ప్రకృతి వ్యవసాయాన్ని మరింత విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అయితే ప్రకృతి వ్యవసాయంలో క్షేత్రస్థాయిలో మానవ వనరుల అవసరం ఎక్కువగా ఉంటుందని వివరించారు. ఈ నేపథ్యంలో విబి జి రామ్ జి పథకం కింద కనీస పనిదినాలను 200 రోజులకు పెంచి, వ్యవసాయ రంగానికి అవసరమైన పనులకు ఈపథకాన్ని వినియోగించుకునేలా అవకాశం కల్పించాలని కేంద్ర బృందాన్ని కోరారు. దీంతో రైతులకు మానవ వనరుల సమస్య తీరడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలుపెరుగుతాయని తెలిపారు. కరువు పరిస్థితుల వల్ల రైతుల ఆదాయం గణనీయంగా తగ్గిపోతోందని, వ్యవసాయ రుణాల చెల్లింపులపై కూడా ప్రభావం పడుతోందని ముఖ్యమంత్రివివరించారు. గతంలో రాయలసీమలో పది ఎకరాల భూమిఉన్న రైతులకుసైతం కరువు పరిస్థితుల దృష్ట్యా రేషన్‌కార్డులు అందించామని గుర్తుచేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో అర్హులైన కరువు బాధిత కుటుంబాలకు డ్రాట్ కార్డులు జారీ చేసే అంశాన్ని పరిశీలించాలనికోరారు. దీంతో కేంద్ర సహకారంతో నిత్యావసర సరుకుల ధరలు సబ్సిడీపై అందించే వీలుంటుందని చెప్పారు. అలాగే, రైతులకు రుణాల రీషెడ్యూలింగ్ వంటి ఉపశమన చర్యలు అందేలా కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

జెజెఎం విస్తరణతో జల వనరుల బలోపేతం

వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భ జల మట్టాలు గణనీయంగా పడిపోయాయని ముఖ్యమంత్రి తెలిపారు. అనేక ప్రాంతాల్లో అదనంగా బోర్లు వేసినా ఆశించిన ఫలితం ఉండటం లేదని వివరించారు. అందువల్ల తాత్కాలిక నీటి సరఫరా చర్యలతో పాటు శాశ్వత పరిష్కారాలపై దృష్టి పెట్టాలని సూచించారు. జల్ జీవన్ మిషన్ (జెజెఎం) పథకాన్ని మరింత విస్తరించి, గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులను అభివృద్ధి చేయడం, అనుసంధానించడం వంటి సమర్థ నీటి నిర్వహణ పనులకు కేంద్రం సహకరించాలని కోరారు. కరువు కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు పంటల బీమా పరిహారంతో పాటు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అందేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ముఖ్యమంత్రి తెలిపారు. అయితే, పంటల బీమా క్లెయిమ్‌ల పరిష్కారంలో జాప్యం లేకుండా త్వరితగతిన రైతుల ఖాతాల్లో పరిహారం జమయ్యేలా కేంద్రం చొరవ తీసుకోవాలని కోరారు. రైతులకు సకాలంలో పరిహారం అందితే తదుపరి పంటల సాగుకు ఆర్థికంగా కొంత వెసులుబాటు కలుగుతుందని వివరించారు. కరువుప్రభావం వ్యవసాయానికే పరిమితం కాకుండా పశుసంపద, గ్రామీణ జీవనోపాధిపై కూడా పడుతున్నందున పశుగ్రాసం, తాగునీటి సరఫరా వంటి అంశాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

15 రోజుల్లో కేంద్రానికి ఐఎంసిటి నివేదిక..

రాష్ట్రంలోని కరువు ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాలను, రైతుల సమస్యలను పరిశీలించింది. రైతులతో నేరుగా మాట్లాడి పరిస్థితులను తెలుసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం అందించిన వివరాలు, క్షేత్రస్థాయి పరిశీలనల ఆధారంగా 15 రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని బృందంతెలిపింది. ఆ నివేదిక ఆధారంగా రాష్ట్రానికి అవసరమైన కేంద్రసహాయంపై తదుపరి చర్యలు తీసుకోనున్నారు. అలాగే రాష్ట్రంలో ఒకవైపు తీవ్ర కరువు పరిస్థితులు నెలకొంటే, మరోవైపు కోస్తాంధ్ర జిల్లాల్లో తుపాను కారణంగా పంటలు, ఇతర రంగాలకు నష్టంవాటిల్లిందని ముఖ్యమంత్రి కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. ఈ విభిన్న ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో రాష్ట్రాన్ని ఆదుకునేందుకు కేంద్రం ప్రత్యేకంగా స్పందించి తగిన సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

కుండపోత

>> గ్రామాలకు రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. నల్లమడ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది.

కట్టలకు అంచుల వరకు వాగు నీరు చేరడంతో ప్రజలు భయాందోళనలు ఉన్నారు. పెదనందిపాడు నుంచి గుంటూరు, పర్చూరు వెళ్లే ప్రధాన రహదారులకు రాకపోకలు ఆగిపోయాయి. కొమ్మూరు నుంచి గార్లపాడు వెళ్లే రహదారి పై నుంచి భారీ నీరు ప్రవహిస్తోంది. రహదారులు కోతకు గురయ్యాయి. బాపట్ల జిల్లా చెరుకూరు వైపు నల్లమడ వాగు నీరు ప్రవహిస్తోంది. సంబంధిత అధికారులు సత్వర చర్యలు తీసుకుని ఈ కష్టం నుంటి గట్టెంకించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రైతులకు దెబ్బ మీద దెబ్బ.. నీట మునిగిన పంటలు:

'అర్నబ్ష్ తుఫాన్ ప్రభావం నుంచి తూర్పుగోదావరి జిల్లా ఇంకా పూర్తిగా కోలుకోకముందే మరోసారి వర్షాలు రైతులను కలవరపెడుతున్నాయి. 'మురస్ను తుఫాన్ ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం పడటంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇప్పటికే అర్నబ్ తుఫాన్ కారణంగా తీవ్రంగా నష్టపోయిన ఖరీఫ్ వరి పంటకు తాజా వర్షాలు మరింత నష్టం కలిగిస్తున్నాయి. కోతకు సిద్ధంగా ఉన్న వరి పొలాలు నీట మునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే చేతికొచ్చిన పంట పూర్తిగా దెబ్బతింటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు తుఫాన్ నష్టాల నుంచి కోలుకునేందుకు ప్రయత్నిస్తున్న అన్నదాతలకు మరోసారి వర్షాలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. మురుసు తుఫాన్ ప్రభావంతో తెల్లవారుజాము నుంచే జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తోంది. దీంతో ఇప్పటికే నీట మునిగిన వరి పొలాల్లోకి మళ్లీ వర్షపు నీరు చేరుతోంది. ఖరీఫ్ సీజన్‌లో పంట కోతలు, నూర్పిళ్లకు సిద్ధమవుతున్న సమయంలో వర్షాలు పడటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పొలాల్లో నీరు నిలిచిపోవడంతో వరి పనలు తడిసిపోయి ధాన్యం రంగు మారే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత తుఫాన్ నష్టాలే ఇంకా వెంటాడుతుండగా.. తాజా వర్షాలతో పంట పూర్తిగా చేతికి అందకుండా పోతుందేమోనని రైతులు భయపడుతున్నారు. ప్రభుత్వం వెంటనే పంట నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

ట్రంప్‌కు షాక్!

>> నెల కొన్న యుద్ధ వాతావరణం వల్ల అంతర్జాతీయంగా చమురు, గ్యాస్ ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఇది అమెరికాలోని సాధారణ కుటుంబాల బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం చూపింది. ప్రజలు తన విధానాలను సమర్థించినప్పటికీ, పెట్రోల్‌గ్యాసోలిన్ ధరల తక్షణ భారాన్ని మోసేందుకు సిద్ధంగా లేరని, అదే ఎన్నికల్లో ద్రవ్యోల్బణాన్ని ప్రధాన సమస్యగా మార్చిందని ఆయన పేర్కొన్నారు. యుద్ధ నిర్ణయం తీసుకున్నందుకు తనకు ఎలాంటి పశ్చాత్తాపం లేదని, రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్‌కు తన పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్‌పై తన పేరు లేకపోవడం ఫలితాలను భారీగా మార్చేసిందని ట్రంప్ వాదించారు. ఒకవేళ నేనే స్వయంగా ఎన్నికల బరిలో ఉండి ఉంటే పార్టీకి ఏకపక్షంగా భారీవిజయం దక్కేదని వ్యాఖ్యానించారు. తన కోసం ఓటు వేయడానికి ఓటర్లు చూపించే ఉత్సాహం స్థానిక అభ్యర్థుల విషయంలో కనిపించలేదని, అది ఓట్ల శాతాన్ని దెబ్బతీసిందని చెప్పుకొచ్చారు. పార్టీ తరఫున నిలబడిన పలువురు అభ్యర్థుల వ్యక్తిగత లోపాలే ఓటమికి మరో కారణమని ట్రంప్ కుండబద్దలు కొట్టారు. చాలా నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఓటర్ల అభిమానాన్ని సంపాదించలేకపోయారని, సొంత పార్టీ మద్దతుదారులే కొందరిని తిరస్కరించారని అన్నారు. ఈ ఓటమిని తన ప్రభుత్వ పాలనకు వ్యతిరేక తీర్పుగా భావించలేమని, రెండేళ్లలో తమ ప్రభుత్వం అద్భుతమైన పనితీరు కనబరిచిందని, అభ్యర్థుల అసమర్థతను ప్రభుత్వ విధానాలకు ఆపాదించడం సరికాదని స్పష్టం చేశారు. సంప్రదాయకంగా రిపబ్లికన్లకు అనుకూలంగా భావించే ప్రముఖ మీడియా ఛానల్ ఫాక్స్ న్యూస్ తీరుపై కూడా ట్రంప్ నిప్పులు చెరిగారు. ప్రత్యర్థి డెమోక్రటిక్ పార్టీ నేతలకు, విపక్షాలకు ఫాక్స్ న్యూస్ మితిమీరిన కవరేజీఇచ్చి తమ అవకాశాలను దెబ్బతీసిందని మండిపడ్డారు. న్యూయార్క్ మాజీ మేయర్ బిల్ డి బ్లాసియో లాంటి విపక్ష నేతలకు ఎక్కువగా చోటు కల్పించడమే తమ ఓటమికి ఒక పరోక్ష కారణమని ఆయన తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్ వేదికగా ఆరోపించారు. విపక్ష డెమోక్రాట్ల క్షేత్రస్థాయి పనితీరును ట్రంప్ స్వయంగా ప్రశంసించారు. వారు అత్యంత సమర్థవంతంగా, వ్యూహాత్మకంగా ప్రచారం చేసి ప్రజల్లోకి వెళ్లారని ఆయన అంగీకరించారు. రెండు సభల్లోనూ పట్టు కోల్పోయి నప్పటికీ, దేశ ప్రయోజనాల దృష్ట్యా డెమోక్రాట్లతో కలిసి పనిచేసేందుకు సిద్ధమని చెప్పిన ట్రంప్ ఒకవేళ వాళ్లు హద్దులు దాటి ఏదైనా అర్థంపర్థం లేని బిల్లులు తీసుకొస్తే మాత్రం తనవీటో అధికారంతో వాటిని అక్కడికక్కడే ఆపేస్తానని హెచ్చరించారు.

ఇద్దరు పిల్లల నిబంధన పునఃపరిశీలించండి

>> జనాభా పరిస్థితుల్లో గణనీయమైన మార్పులు వచ్చాయని బుధవారం విచారణ సందర్భంగా ధర్మాసనం పేర్కొంది. ప్రస్తుతం భారతదేశ మొత్తం సంతానోత్పత్తి రేటు (టిఎఫ్ఆర్) 2.1 అనే ప్రత్యామ్నాయ స్థాయి కంటే దిగువకు పడిపోయిందని గుర్తుచేసింది. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే దశాబ్దాల్లో వృద్ధుల జనాభా పెరిగే అవకాశాలున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఇద్దరికి మించి పిల్లలున్నవారు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించడం ఇప్పటికీ అవసరమా అని ప్రశ్నించింది. మహారాష్ట్రలోని కాకోడా గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మంగళ భీమ్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. మూడో సంతానం జన్మించడంతో ఆమెను ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హురాలిగా ప్రకటించారు. ఆమె అప్పీల్‌ను అనుమతించిన సుప్రీంకోర్టు, అనర్హత నిర్ణయాన్ని రద్దు చేసింది. ఇదే అంశంపై 2003లో వెలువడిన జావేద్ వర్సెస్ హర్యానా రాష్ట్రం తీర్పును కూడా సుప్రీంకోర్టు పునఃపరిశీలనకు స్వీకరించింది. ఆ తీర్పును విస్తృత ధర్మాసనానికి నివేదించింది. హర్యానా పంచాయతీరాజ్ చట్టం1994 ప్రకారం ఇద్దరికి మించి పిల్లలున్నవారు పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులని అప్పట్లో ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం సమర్థించింది. 2003లో ఆ తీర్పు వెలువడినప్పుడు దేశంలో ఒక్కో మహిళకు సగటున ముగ్గురు పిల్లలు ఉండేవారని, జనాభా నియంత్రణ ప్రధాన విధానపరమైన అంశంగా ఉండేదని ప్రస్తుత ధర్మాసనం గుర్తుచేసింది. ఇప్పుడు పరిస్థితులు మారినందున ఈ నిబంధనలు రాజ్యాంగబద్ధంగా కొనసాగాలా లేదా అన్నది విస్తృత ధర్మాసనం తేల్చనుంది. ఇద్దరు పిల్లల నిబంధనను దేశవ్యాప్తంగా రద్దు చేసినట్లు సుప్రీంకోర్టు ప్రకటించలేదు.

వారం - వర్జ్యం

05-11-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయణం,
శరదృతువు, కృష్ణపక్షం, స్వాతి కార్తె
తి.ఏకాదశి ఉ.10.37,న.ఉత్తరఫల్గుణి రా 3.56,
వ.ఉ.10.51-మ.12.28
దు.ఉ.9.56-ఉ.10.42
2.మ.2.32-మ.3.18
రాహు.మ.1.30-3.00,శుభ.స.ఉ.6.00-7.00.

వార్తాఫలం

మేషం : ఈరోజు కలలు నిజమవుతాయన్నట్లుగా భ్రాంతి కలుగుతుంది. ఇంటి నిర్మాణానికి చేసే ప్రయత్నాలు కలిసివస్తాయి.

వృషభం : మీకు సంబంధంలేని సమస్యలలో చిక్కుకుంటారు. అటువంటి ఇబ్బంది నుండి బయట పడుటకు ప్రయత్నం చేస్తారు.

మిథునం : ప్రతి విషయానికి ఆచితూచి వ్యవహరిస్తారు. ఇష్టానుసారంగా మెలగలేరు. శుభకార్య చర్చలలో పాల్గొంటారు.

కర్కాటకం : స్వల్పకాలిక వ్యాపారాలను ప్రారంభిస్తారు. స్థిరాస్తి కొనుగోలు వ్యవహారాలు సానుకూలపడతాయి.

సింహం : ఇతరులు ఇచ్చే సలహాలను మాత్రం మీరు పాటించరు. ముఖ్య వ్యవహారాలు పరిష్కరించుకొనడం కష్టము అవుతుంది.

కన్య : దైవానుగ్రహం రక్షిస్తున్నట్లుగా కొన్ని సంఘటనలు చోటు చేసుకుంటాయి. సహనాన్ని, ఓర్పును కనబరుస్తారు.

తుల : వివాదాలను పరిష్కరించుకోవడానికి గాను మధ్యవర్తులను ఆశ్రయిస్తారు. నిజమైన మిత్రులెవరో తెలుసుకుంటారు.

వృశ్చికం : శుభప్రదమైన ప్రసంగాలు, చర్చలు మానసిక ప్రశాంతతను చేకూరుస్తాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తారు.

ధనుస్సు : మొండి బాకీలు వసూలుకాక చికాకు పెడతాయి. తనఖా వస్తువులు కొంతవరకు విడిపిస్తారు.

మకరం : పెట్టుబడుల విషయంలో నిష్ణాతుల సలహాలను, సూచనలను పరిగణనలోనికి తీసుకోవాలి. సోదరుల కలయిక.

కుంభం : ప్రజ్ఞాపాటవాలను కనబరుస్తారు. ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఖచ్చితమైన ప్రణాళికలు రూపొందించుకుంటారు.

మీనం : నిష్కారణమైన ద్వేషానికి కారణాలు అన్వేషించడంలో వైఫల్యం చెందుతారు. కుటుంబ వ్యవహారాలు మధ్యస్థంగా ఉంటాయి.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

బుధవారం గుంటూరు జిల్లా కొల్లిపరలో పోలింగ్ కేంద్రం వద్ద పోలీసుల బందోబస్తు

ప్రధాని మోడీ ఫోన్

>> కేంద్ర ప్రభుత్వం తగిన సహాయం అందించాలని కోరారు. దీనిపై స్పందించిన ప్రధాని మోడీ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలను ప్రశంసించారు. నిరంతర అప్రమత్తతతో తుపాను సవాళ్లను సమర్థంగా ఎదుర్కొన్నారని చంద్ర బాబును అభినందించారు. నిరంతర అప్రమత్తతతో తుఫాన్‌వల్ల వచ్చిన ఇబ్బందులను సమర్ధవంతంగా అధిగమించారంటూసిఎం చంద్రబాబును ప్రధాని ప్రశంసించారు. 'అర్నబ్ష్ తుపానుతో రాష్ట్రానికి రూ.4,563 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక నివేదిక పంపిన ప్రభుత్వం, 781 గ్రామాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని వెల్లడించింది. 'మురస్ను తుఫాన్ కారణంగా 7 జిల్లాల్లో 465 గ్రామాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని కేంద్రానికి రాసిన మరో లేఖలో సిఎం వివరించారు. 50,473 హెక్టార్లలో వరి పంట, 1,985 హెక్టార్లలో వాణిజ్య పంటలు దెబ్బతిన్నాయని, ప్రాథమికంగా రూ.343 కోట్ల మేర ఆస్తి నష్టం జరిగిందని వెల్లడించారు.

హోంమంత్రి అమిత్ షాకు సిఎం లేఖ:

అంతకుముందు ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాయడంతో పాటు ఫోన్‌లోనూ మాట్లాడారు. మంగళవారం ఒక్కరోజే రెండుసార్లు అమిత్ షాతో మాట్లాడిన చంద్రబాబు, ఒక తుఫాను నుంచి కోలుకోకముందే మరో తుఫాను రావడంవల్ల పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారిందని వివరించారు. 'మురస్ను తుపాను వల్ల రాష్ట్రంలో ప్రాథమికంగా రూ.343.95 కోట్ల నష్టం వాటిల్లినట్లు అంచనా వేశామని తెలిపారు. ఇందులో సుమారు 94 శాతం నష్టం ఒక్క వ్యవసాయ రంగంలోనే జరిగిందని పేర్కొన్నారు. ఏడు జిల్లాల్లోని 465 గ్రామాల్లో 50,473 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయని, దీనివల్ల 69,828 మంది రైతులు నష్టపోయారని సిఎం వివరించారు. దెబ్బతిన్న పంటల్లో 45,900 హెక్టార్ల వరి పంట ఉందని, ఒక్క వ్యవసాయ రంగంలోనే ప్రాథమిక నష్టం రూ.324.22 కోట్లుగా ఉందని తెలిపారు. ముఖ్యంగా బాపట్ల, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఉద్యాన పంటలతో సహా పంటనష్టం తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. తుపాన్ల హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపిఎస్‌డిఎంఎ), రియల్‌టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్‌టిజిఎస్)లను అప్రమత్తం చేశామని చంద్రబాబు తెలిపారు. 11 ఎస్‌డిఆర్ఎఫ్, 13ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామని, ప్రభావిత జిల్లాల్లో 480 పాఠశాలలను పునరావాస కేంద్రాలుగా మార్చి, 12,230 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని కేంద్రానికి

జాతీయ పరీక్షా విధానం

>> లోకేష్ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన భేటీలో జాతీయ పరీక్షా విధానంపై టాస్క్‌ఫోర్స్‌కు సిఎం చంద్రబాబు సూచనలు చేశారు. నేటి తరం విద్యార్థులు, యువత ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా పరీక్షల విధానం ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు. కేవలం పరీక్షలు, మార్కులకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో నైపుణ్యాలు, సృజనాత్మకత, ఆలోచనా సామర్థ్యం పెంపొందించేలా విద్యా విధానాన్ని తీర్చిదిద్దాలని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో పాల్గొన్న లోకేష్ ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న విధానాలు, సాంకేతికత వినియోగాన్ని వివరించారు. అలాగే దేశవ్యాప్తంగా పరీక్షల విధానంలో తీసుకురావాల్సిన సంస్కరణలపై తన ఆలోచనలను పంచుకున్నారు. విద్యార్థులపై ఒత్తిడి తగ్గేలా పరీక్షల విధానాన్ని రూపొందించాలని లోకేష్ సూచించారు. ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి వెళ్లి చదువుకోవాలన్నా, ఉద్యోగం చేయాలన్నా భాష, విద్యా విధానం, ధృవీకరణల పరంగా ఇబ్బందులు తలెత్తకుండా జాతీయ స్థాయిలో సమన్వయం ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో డేటా లేక్ ద్వారా వివిధ రంగాలకు సంబంధించిన సమాచారాన్ని సమీకరించి, నిర్ణయాలు తీసుకునే వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. పరీక్షల నిర్వహణలో పేపర్ లీకేజీలను అరికట్టడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడం, సైబర్ సెక్యూరిటీ వ్యవస్థలను పటిష్ఠం చేయడం, డిజిటల్ ఫోరెన్సిక్స్ విభాగాలను బలోపేతం చేయడం వంటి అంశాలపై తాము ప్రత్యేక దృష్టి సారించినట్టు టాస్క్‌ఫోర్స్ ఛైర్మన్ నందన్ నీలేకని తెలిపారు. వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తున్నామని, ఆయా రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాలు, ఎదురవుతున్న సమస్యలు, సంస్కరణలపై అభిప్రాయాలను సేకరిస్తున్నట్టు చెప్పారు. ఎపి అమలు చేస్తున్న విధానాలపై నందన్ నీలేకని ఆసక్తి వ్యక్తం చేశారు.

'అగ్నివీర్ష్ లకు శుభవార్త

>> సానుకూల స్పందన లభించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. త్రివిధ దళాలు ఇచ్చిన సిఫారసుల ప్రాతిపదికన కేంద్ర కేబినెట్ ఈ పొడిగింపునకు ఆమోదముద్ర వేసిందని తెలిపారు. ఈ నూతన మార్గదర్శకాల ప్రకారం.. ఎంపిక చేసిన అగ్నివీర్లకు రక్షణ దళాల్లో తమ నైపుణ్యాలను నిరూపించుకోవడానికి మరింత సమయం లభిస్తుంది. అదనపు రెండేళ్ల కాలంలో వారి దేహ దారుఢ్యం, వివిధ సైనిక బాధ్యతలను స్వీకరించే సామర్థ్యం, సాంకేతిక పరిజ్ఞానం, సైనిక నిబంధనలకు అనుగుణంగా వారి పనితీరును అంచనా వేస్తారు. అగ్నిపథ్ పథకం శారీరక శిక్షణకే పరిమితం కాకుండా, మానసిక వికాసం, టెక్నాలజీపై అవగాహన, నైతిక విలువలను పెంపొందించేలా రూపుదిద్దుకుందని సీడీఎస్ రాజా రమణ స్పష్టం చేశారు.సానుకూల స్పందన లభించడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. త్రివిధ దళాలు ఇచ్చిన సిఫారసుల ప్రాతిపదికన కేంద్ర కేబినెట్ ఈ పొడిగింపునకు ఆమోదముద్ర వేసిందని తెలిపారు. ఈ నూతన మార్గదర్శకాల ప్రకారం.. ఎంపిక చేసిన అగ్నివీర్లకు రక్షణ దళాల్లో తమ నైపుణ్యాలను నిరూపించుకోవడానికి మరింత సమయం లభిస్తుంది. అదనపు రెండేళ్లకాలంలో వారి దేహ దారుఢ్యం, వివిధ సైనిక బాధ్యతలను స్వీకరించే సామర్థ్యం, సాంకేతిక పరిజ్ఞానం, సైనిక నిబంధనలకు అనుగుణంగా వారి పనితీరును అంచనా వేస్తారు. అగ్నిపథ్ పథకం శారీరక శిక్షణకే పరిమితం కాకుండా, మానసిక వికాసం, టెక్నాలజీపై అవగాహన, నైతిక విలువలను పెంపొందించేలా రూపుదిద్దుకుందని సిడిఎస్ రాజా రమణ స్పష్టం చేశారు.

92 గిగావాట్ అవర్స్ ఇంధన నిల్వ సామర్థ్యం అభివృద్ధికి ఆమోదం

దేశంలో విద్యుత్ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన కేంద్ర మంత్రివర్గం రూ.14,500 కోట్లతో కూడిన సాధ్యత అంతర నిధుల (వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ - జుబిని) పథకానికి ఆమోదం తెలిపింది. ఈ పథకం ద్వారా 2026-27 నుంచి 2030-31 మధ్య దేశవ్యాప్తంగా 92 గిగావాట్ అవర్స్ గ్రిడ్ స్థాయి ఇంధన నిల్వ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దేశానికి నిరంతరాయంగా, సరసమైన ధరలకు విద్యుత్ అందించడంతో పాటు, పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. ఈ పథకం కింద 60గిగావాట్ల సామర్థ్యంతో జల పంపింగ్ ఆధారిత విద్యుత్ నిల్వ ప్రాజెక్టులు, 30 గిగావాట్ల సామర్థ్యంతో బ్యాటరీ విద్యుత్ నిల్వ వ్యవస్థలు, మరో 2 గిగా వాట్ల సామర్థ్యంతో అభివృద్ధి చెందుతున్న ఇతర ఇంధన నిల్వ సాంకేతికతలకు ప్రభుత్వం సహకారం అందించనుంది. ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు రూ.97,600 కోట్ల పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ప్రతిపాదిత అదనపు నిల్వ సామర్థ్యం ప్రస్తుతం దేశంలో ఉన్న గ్రిడ్ స్థాయి నిల్వ సామర్థ్యానికి దాదాపు 170 శాతానికి సమానం. 2031-32 నాటికి దేశానికి అవసరమయ్యే 411 గిగావాట్ల నిల్వ సామర్థ్యాన్ని సాధించడంలో ఇది కీలక పాత్ర పోషించనుంది. ఇంధన నిల్వ ప్రాజెక్టుల ఆర్థిక సాధ్యాసాధ్యాలను మెరుగుపరిచి, భారీ స్థాయి నిల్వ మౌలిక సదుపాయాల ఏర్పాటును వేగవంతం చేయడమే ఈ పథకం ద్వారా అందించే ఆర్థిక సహాయం లక్ష్యం. ఇంధననిల్వ సామర్థ్యాన్ని టారిఫ్ ఆధారిత పోటీ బిడ్డింగ్ విధానం ద్వారా కేటాయించనున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలకు చెందిన విద్యుత్ పంపిణీ సంస్థలు బ్యాటరీ నిల్వ వ్యవస్థలు, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ పొందేందుకు అర్హత కలిగి ఉంటాయి. ప్రత్యామ్నాయ ఇంధన నిల్వ సాంకేతికతల ఆధారిత ప్రాజెక్టులను కూడా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు చేపట్టవచ్చు. దేశీయ తయారీ రంగాన్ని బలోపేతం చేయడంపై ఈ పథకం ప్రత్యేక దృష్టి సారించింది. బ్యాటరీ విద్యుత్ నిల్వ వ్యవస్థల ప్రాజెక్టుల్లో కనీసం 40 శాతం దేశీయ ఉత్పత్తుల వినియోగం తప్పనిసరి (డొమెస్టిక్ కంటెంట్ రిక్వైర్‌మెంట్) చేయనున్నారు. దీనివల్ల దేశీయంగా బ్యాటరీల తయారీ ప్రోత్సాహం పొందడంతో పాటు, దిగుమతులపై ఆధారపడటం తగ్గనుంది. ఈ నిబంధన భారతీయ తయారీదారులకు కొత్త అవకాశాలను కల్పించడంతో పాటు, బ్యాటరీ తయారీ రంగానికి ఇప్పటికే ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలకు మరింత తోడ్పాటునివ్వనుంది. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో ఉండే హెచ్చుతగ్గులను అధిగమించేందుకు ఈ పథకం దోహదపడుతుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. సౌర, పవన విద్యుత్ వంటి వనరుల ద్వారా ఉత్పత్తయ్యే విద్యుత్‌ను నిల్వచేసి అవసరమైన సమయంలో వినియోగించుకోవడానికి ఈ వ్యవస్థలు ఉపయోగపడతాయి. గ్రిడ్ స్థాయి ఇంధన నిల్వ వ్యవస్థలు విద్యుత్ సరఫరా, డిమాండ్ మధ్య సమతుల్యతను కాపాడటంతో పాటు, గ్రిడ్ స్థిరత్వాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి తగ్గినప్పుడు కూడా వినియోగదారులకు విద్యుత్ అందుబాటులో ఉండేలా చేస్తాయి. దీంతో నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తి వనరులపై ఆధారపడటం తగ్గుతుందని, దేశ విద్యుత్ వ్యవస్థ మరింత సమర్థవంతంగా, స్థిరంగా, పటిష్టంగా మారుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

తిరుమల సమాచారం

8న దీపావళి ఆస్థానం: ఆర్జితసేవలు రద్దు

తిరుమల,నవంబరు 4ప్రభాతవార్తప్రతినిధి: కార్తీకమాసంలో ప్రధానంగా జరుపుకునే దీపాల పండుగ దీపావళి నవంబరు 8వతేదీ శుక్రవారం తిరుమల ఆలయంలో ఆస్థానం నిర్వహించనున్నారు. ఆ రోజు ఆలయంలోపల బంగారు వాకిలిలో దీపావళి ఆస్థానం వైభవంగా చేపడతారు. మూలవిరాట్టుకు కొత్త పట్టు వస్త్రాలు ధరింపజేస్తారు. అనంతరం పెద్ద జీయంంగార్, చిన్న జీయం గార్, ఆలయ అర్చకులు, టిటిడి అధికారులు కలిసి ఆలయం లోపల ఉన్న విమాన ప్రాకారం చుట్టూ ఊరేగింపు నిర్వహిస్తారు. బంగారు వాకిలి లోపల గరుడాళ్వార్‌కు ఎదురుగా ఒక ప్రత్యేక పల్లకిలో ఆశీనులైన మలయప్ప స్వామి ఊరేగింపు విగ్రహానికి ఇరువైపులా ఆయన ఇద్దరు దేవేరులను కొలువు దీర్చుతారు. వెంకటేశ్వర స్వామి సేనాధిపతి విశ్వక్సేనులను స్వామివారికి ఎడమ వైపున ఉన్న మరొక ఆసనంపై ఆశీనులను చేస్తారు. ఆలయ అర్చకులు వేద మంత్రాలను పఠిస్తుండగా, శ్రీవారికి, ఉత్సవమూర్తులకు నూతన పట్టు వస్త్రాలను ధరింపజేసి రూపాయి నాణెం హారతి, ప్రత్యేక హారతితో సహా ప్రత్యేక పూజలు సమర్పిస్తారు. తీర్థం అనంతరం, ఉత్సవంలో పాల్గొన్న అధికారులకు శఠారి, ప్రసాదాలు అందజేస్తారు. ఈ సందర్భంగా నవంబర్ 8వతేదీ శుక్రవారం ఆలయంలో జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్ సేవ్, ఆర్జిత బ్రహ్మోత్సవం టిటిడి రద్దు చేసింది. అలాగే టిటిడి అనుబంధ ఆలయాల్లో దీపావళి ఆస్థానం నిర్వహిస్తారు.

12న నాగుల చవితి: రాత్రికి పెద్దశేష వాహనసేవ: దీపావళి ఆస్థానం ముగిసిన నాల్గవరోజు నాగుల చవితి పర్వదినం జరుపుకుంటారు. మంగళవారం సాయంత్రం మలయప్ప స్వామి తన ఇద్దరు దేవేరులతో కలిసి ఏడు పడగల బంగారు సర్ప వాహనమైన పెద్దశేష వాహనంపై నాలుగు మాడ వీధుల్లో విహరిస్తారు. 12వతేదీ మంగళవారం రాత్రి పెద్దశేషునిపై మలయప్ప భక్తులను కటాక్షించనున్నారు.

16న శ్రీవారి పుష్పయాగం

తిరుమల,నవంబరు 4ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామికి ఈనెల 16వతేదీ సోమవారం పుష్పయాగ మహోత్సవం జరగ నుంది. ఆ రోజు జరిగే పుష్పయాగంకు జారీచేసిన ఒక్క టికెట్ పొందిన భక్తులు ఒకే రోజు రెండుసార్లు దర్శించుకునే అద్భుత అవకాశాన్ని టిటిడి కల్పించింది. పుష్పయాగానికి సంబంధించిన ఆర్జితసేవా టికెట్లను టిటిడి విడుదల చేసింది. ఈ టికెట్ 700 రూపాయలు చెల్లించి ఇద్దరు గృహస్థ భక్తులు బుక్ చేసుకున్నారు. పుష్పయాగం టికెట్ పొందిన భక్తులు 16న ఉదయం ఆరు గంటలకు తిరుమలలోని సుపథం మార్గం ద్వారా ఆలయ ప్రాంగణంలో ఉన్న కల్యాణ మండపంలో నిర్వహించే స్నపనతిరుమంజనం అభిషేకసేవలో పాల్గొనవచ్చు. ఆ తర్వాత ఇష్టదైవమ్ శ్రీవారిని దర్శించుకునే అవకాశాన్ని కల్పిస్తారు.

తిరిగి అదే రోజు రెండోసారి మధ్యాహ్నం 12.30 గంటలకు ఈ టికెట్ ఉన్న భక్తులు సుపథం మార్గం క్యూలైన్లో ప్రవేశించి మలయప్ప స్వామికి నిర్వహించే పుష్పయాగ మహోత్సవంలో పాల్గొంటారు. ఆలయంలోపల మరోసారి శ్రీవారి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు.

తిరుమలలో కనిపించని భక్తులు

తిరుమల,నవంబరు 4ప్రభాతవార్తప్రతినిధి: స్థానిక సంస్థల ఎన్నికలు ఓ వైపు తుఫాన్‌తో వర్షాలు మరోవైపు వెరసి తిరుమలలో భక్తులు నామమాత్రంగా ఉన్నారు. బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తుల సందడి గణనీయంగా తగ్గింది. సాయంత్రానికి వైకుంఠమ్ 2లో 4 కంపార్ట్‌మెంట్లలోనే సర్వదర్శనం భక్తులు శ్రీవారి సర్వదర్శనానికి ఉన్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో ఎక్కువ కంపార్ట్‌మెంట్లు ఖాళీగా కనిపిస్తున్నాయి. బుధవారం ఉదయం వరకు స్వామివారిని మొత్తం 72,806 మంది భక్తులు దర్శించుకున్నారు. కానుకల ద్వారా హుండీ ఆదాయం 3.89 కోట్లు రూపాయలు లభించింది. సాయంత్రానికి తిరుమలకు చేరుకున్న భక్తులు క్యూ కాంప్లెక్స్‌లో నిరీక్షించాల్సిన అవసరం లేకుండానే నేరుగా దర్శనానికి వెళ్తున్నారు.

VACUUM OVEN

దేశానికే ఆదర్శంగా నీరు,ఆహార పరిశోధనశాల

టిటిడి అదనపు ఇఒ వెంకయ్య చౌదరి

తిరుమల,నవంబరు 4ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలలో నీరు,ఆహారం తనిఖీ చేసే అనాలసిస్ ల్యాబ్ ను దేశంలోనే ఆదర్శవంతంగా నిలిచేలా అభివృద్ధి చేస్తున్నట్లు టిటిడి అదనపు ఇఒ సి.హెచ్.వెంకయ్య చౌదరి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ఈ ఫుడ్ వాటర్ అనాలసిస్ ల్యాబొరేటరీని ఎఫ్ఎస్ఎస్ఎఐ సహకారంతో కేవలం 11 నెలల్లోనే అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశంలోని ఇతర ఆలయాలు, దేవాదాయ సంస్థల్లో లేని విధంగా అత్యున్నత ప్రమాణాలతో ఈ ల్యాబ్‌ను నిర్మించినట్లు పేర్కొన్నారు. ల్యాబ్ నిర్వహణ కోసం ప్రస్తుతం అంతర్గత సిబ్బందితో బాటు రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషన్ నుంచి డిప్యుటేషన్‌పై తీసుకున్న సిబ్బందితో కలిపి మొత్తం 34 మంది పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తిస్థాయిలో ల్యాబ్ నిర్వహణకు మరో ఎనిమిది మంది అవసరమని, త్వరలో వారిని కూడా నియమించి మొత్తం 42 మంది అర్హత కలిగిన సిబ్బందితో అన్ని విభాగాలను నిర్వహించనున్నట్లు వివరించారు. టిటిడికి అవసరమైన ఆహార పదార్థాల కొనుగోలు దశ నుండే నాణ్యత పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అదనపు ఈవో తెలిపారు. ఎఫ్ఎస్ఎస్ఎఐ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన సిబ్బందితో నమూనాలను సేకరించి పరీక్షించిన అనంతరమే నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న పదార్థాలను కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. వంట పూర్తయిన తర్వాత కూడా ఆహార పదార్థాల నమూనాలను సేకరించి పరీక్షిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల నిర్వహించిన బ్రహ్మోత్సవాల్లో సుమారు 2,500 ఆహార నమూనాలను సేకరించి పరీక్షించినట్లు తెలిపారు. ప్రతిరోజూ తాగునీటి నమూనాలను కూడా పరీక్షిస్తున్నట్లు వివరించారు. లడ్డూ నాణ్యతను పరిశీలించేందుకు సుమారు 11 రకాల పారామీటర్లను పరీక్షించే అత్యాధునిక పరికరాలు ల్యాబ్‌లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. చిన్న, పెద్ద లడ్డూలలో జీడిపప్పు పరిమాణం, తేమ శాతం, నీటి శాతం, చక్కెర, సిరప్ తదితర అంశాలను కూడా విశ్లేషించే సదుపాయం ఉందన్నారు. లడ్డూలోని పోషక విలువలను సైతం అంచనా వేయగలుగుతున్నట్లు తెలిపారు.

సాంబార్ రైస్, వండిన అన్నం, కొనుగోలు చేసే బియ్యం, డ్రై ఫ్రూట్స్ తదితర పదార్థాల నాణ్యతను ఎఫ్ఎస్ఎస్ఏఐ ప్రమాణాల ప్రకారం పరీక్షిస్తున్నట్లు తెలిపారు. డ్రై ఫ్రూట్స్‌లో ముక్కల నాణ్యత, పొడి శాతం వంటి అంశాలను పరిశీలించి ప్రమాణాలకు అనుగుణంగా లేని పదార్థాలను తిరస్కరిస్తున్నట్లు వివరించారు. నెయ్యి నమూనాలను ప్రతిరోజూ సేకరించి పరీక్షించిన తర్వాతే వినియోగానికి అనుమతిస్తున్నట్లు చెప్పారు. నాణ్యతా ప్రమాణాలను పాటించకపోతే సరఫరాదారులపై చర్యలు, బ్లాక్‌లిస్ట్ చేసే అవకాశం ఉండటంతో వారు కూడా ముందస్తుగా పరీక్షలు నిర్వహించి నాణ్యమైన పదార్థాలను సరఫరా చేస్తున్నారని తెలిపారు. ఫలితంగా సరఫరా చేసిన పదార్థాల్లో దాదాపు 99 శాతం వరకు ఎలాంటి తిరస్కరణలు ఎదురుకాలేదని పేర్కొన్నారు. తిరుమలలో నిరంతరం కొనసాగుతున్న అన్నప్రసాదం, లడ్డూ తయారీ, తాగునీటి సరఫరా వంటి కార్యకలాపాల్లో నాణ్యతా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించేందుకు ఈ ల్యాబ్ ఎంతగానో ఉపయోగపడుతుందని

జెడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికలకు కేడర్ సిద్ధం కావాలి: సిఎం చంద్రబాబు

విజయవాడ,నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి: జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకూ కూటమి క్యాడర్ సిద్ధం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. పట్టణ ఎన్నికల్లో సాధించిన 94 శాతం స్ట్రైకరేట్‌ను మించి స్థానాలు గెలవాలని దిశానిర్దేశం చేశారు. అన్ని జెడ్పీలు, ఎంపీపీ స్థానాలూ కూటమి ఖాతాలో పడేలా సమష్టిగా పనిచేయాలని స్పష్టం చేశారు. పొత్తు ధర్మం పాటించని వారికి పార్టీలో స్థానంలేదని తేల్చిచెప్పారు. కూటమి పార్టీల ముఖ్య నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వ హించారు. మంత్రి నాదెండ్ల మనోహర్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీ ఎన్ మాధవ్ పాల్గొన్నారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేసిన నేతలు, కార్యకర్తలకు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. రెండున్నరేళ్ల సంక్షేమం, అభివృద్ధి, సుపరి పాలనకు ప్రజల తీర్పు నిదర్శనమన్నారు. ప్రజలకు మంచి చేస్తే అన్ని స్థాయిల్లోనూ అండగా ఉంటారని ఎన్నికల ఫలితాలు నిరూపించాయన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ మరోవైపు అభివృద్ధి కొనసాగిస్తున్నామని చంద్రబాబు తెలిపారు.

స్థానిక ఎన్నికల్లో సీట్లు ఆశించి దక్కించుకోలేని కూటమి నేతలకు నామినేటెడ్ పదవులతో న్యాయం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. గొడ్డలి పార్టీ హింసను ప్రేరేపిస్తూ ప్రభు త్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఓటమి తప్పదనే భయంతోనే ఇలాంటి చర్యలకు దిగుతోందని, స్థానిక ఎన్నికల్లో ప్రజలు మరోసారి ఆ పార్టీకి గుణపాఠం చెప్పారని చంద్రబాబు అన్నారు.

మిర్చి కంటైనర్ల సమస్యను పరిష్కరించండి

కేంద్ర వాణిజ్యమంత్రి పీయూష్ గోయల్‌కు సిఎం చంద్రబాబు లేఖ

విజయవాడ,నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి: కొలంబో పోర్టులో మిర్చి రైతులు, ఎగుమతిదారులు ఎదుర్కొం టున్న తీవ్ర సమస్యను పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యచరణ చేపట్టారు. శ్రీలంకలోని కొలంబో పోర్టులో నిలిచిపోయిన మిర్చి కంటైనర్ల సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు బుధవారం ఆయన లేఖ రాశారు. తక్షణమే జోక్యం చేసు కుని ఈ సంక్షోభానికి ముగింపు పలకాలని విజ్ఞప్తి చేశారు. చైనా, బంగ్లాదేశ్, ఇండోనేసియా, థాయ్‌లాండ్, సింగపూర్ వంటి దేశాలకు ఎగుమతి కావాల్సిన 150కి పైగా మిర్చి కంటైనర్లు కొలంబో పోర్టులో చిక్కుకుపోయాయని ముఖ్యమంత్రి తన లేఖలో వివరించారు. ఈ కంటైనర్లలోని మిర్చిలో తేమశాతం నిర్దేశిత పరిమితి కంటే ఎక్కువగా ఉందని చెబుతూ, ఆయా దేశాలు వాటిని స్వీకరించేందుకు నిరాకరిస్తున్నాయని తెలిపారు. దీనివల్ల సుమారు రూ.60కోట్ల విలువైన సరుకు ఎక్కడికీ కదలకుండా పోర్టులోనే నిలిచిపోయిందని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ కంటైనర్ల నిలిపివేత కారణంగా మిర్చి పండించిన రైతులు, ఎగుమతిదారులు తీవ్ర ఆర్థిక నష్టాలను చవిచూస్తున్నారని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో వారిని గట్టెక్కించేందుకు కేంద్రప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. సంబంధిత దేశాల ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపి, ఈ కన్సైన్‌మెంట్లను స్వీకరించేలా ఒప్పించాలని విజ్ఞప్తిచేశారు. ఈ సమస్యను త్వరగా పరిష్కరించి, రైతులకు, ఎగుమతిదారులకు ఊరట కల్పించాలని లేఖలో కోరారు.

క్రిప్టో కరెన్సీ మోసాన్ని బట్టబయలు చేసిన ఎపి సిఐడి

రూ.15కోట్ల స్కాంలో ఏడుగురు నిందితుల అరెస్టు: డిజిపి హరీష్ గుప్తా

విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి: భారీ అంతర్జాతీయ వ్యవస్థీకృత క్రిప్టోకరెన్సీ మోసాన్ని రాష్ట్ర సీఐడీ పోలీసులు చేదించారని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పేర్కొన్నారు. క్రిప్టో పెట్టుబడులపై అధిక లాభాలు వస్తాయని ఆశ చూపించి, అమాయకులతో కోట్ల రూపాయల్లో పెట్టుబడులు పెట్టించారని తెలిపారు. మోసపూరిత పద్ధతుల్లో నిధులను అంతర్జాతీయ క్రిప్టో ప్లాట్‌ఫాంలకు మళ్లించి మోసం చేసే ముఠాలు పెరిగాయని చెప్పుకొచ్చారు. బుధవారం అమరావతి వేదికగా డీజీపీ మీడి యాతో మాట్లాడారు. ఈ అకౌంట్‌లను స్తంభింపచేసి, నిధులను వారి ఖాతాల నుంచి బాధితురాలి ఖాతాకు తరలించేలా కోర్టు ఆదేశాలు జారీ చేసిందని డీజీపీ వెల్లడించారు. ఏపీ సీఐడీ తొలిసారిగా సుమారు యుఎస్‌డి 1.5 మిలియన్లు (దాదాపు రూ.15 కోట్లు) విలువైన భారీ అంతర్జాతీయ వ్యవస్థీకృత క్రిప్టోకరెన్సీ పెట్టుబడి మోసాన్ని విజయవంతంగా ఛేదించిందని అన్నారు. 2025లో తెనాలికి చెందిన బాధితురాలిని నకిలీ క్రిప్టోకరెన్సీ పెట్టుబడి ప్లాట్‌ఫాంలో పెట్టుబడులు పెట్టేలా ప్రలోభ పెట్టారని తెలిపారు. బాధితుల నుంచి కాజేసిన నిధులను పలు అంతర్జాతీయ క్రిప్టోకరెన్సీ ఎక్స్ఛేంజి ఖాతాలకు మళ్లించినట్లు ఏపీ సీఐడీ గుర్తించిందని చెప్పారు. సీఐడీ అధికారుల సమగ్ర దర్యాప్తుతో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సహకారంతో ఖాతాలు, క్రిప్టో ఆస్తులను గుర్తించి, అంతర్జాతీయ మోసపూరిత నెట్‌వర్క్‌కు కీలకమైన ఆర్థిక సంబంధాలను వెలికితీశారని డీజీపీ తెలిపారు. ఈ కేసులోని వివిధ ప్రాంతాలకు చెందిన ఏడుగురు నిందితులను గుర్తించి అరెస్టు చేయడంతో పాటు, సంబంధిత న్యాయస్థానంలో చార్జ్‌షీట్ దాఖలు చేశారని చెప్పారు. అంతర్జాతీయ క్రిప్టోకరెన్సీ ప్లాట్‌ఫాంల ద్వారా మళ్లించిన బాధితురాలి రూ.15 కోట్లను సీఐడీ అధికారులు గుర్తించారని అన్నారు. తిరిగి రూ.15 కోట్ల క్రిప్టో ఆస్తులను ఆమె ఖాతాకు జమ చేశారని తెలిపారు. ఏపీ సీఐడీ టీంలో కీలకంగా పని చేసిన వారికి నజరానాలు ప్రకటిస్తున్నామని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పేర్కొన్నారు.

ఆమెకు ఏకష్టమొచ్చిందో..

ఇద్దరు పిల్లల సహా తల్లి రైలు కిందపడి ఆత్మహత్య

అనంతపురం జిల్లా వేములపాడులో విషాదం

ఘటనా స్థలంలో విచారిస్తున్న పోలీసులు

యాడికి(తాడిపత్రి), నవంబరు4, ప్రభాతవార్త: మనసులో ఒత్తిడిని తట్టుకోలేని ఓ తల్లి తన తలరాతను తుడిపేసుకుంటూ తన పిల్లల తలరాతను కూడా తుడిపేసిన దుర్ఘటన అనంతపురం జిల్లా యాడికిమండలం వేములపాడు సమీపంలోని రైలుపట్టాలపై బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన మేరకు యాడికి మండలం పుప్పాలకు చెందిన అనిల్‌బాబు గుత్తి మండలంలోని ఓ సచివాలయంలో సర్వేయరుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఇతనికి పుట్లూరు మండలం కోమట ికుంట్లకు చెందిన ప్రత్యూషతో 2019 జులైలో వివాహం జరిగింది. వీరికి భావన(7), పల్లవి(5) అనే ఇద్దరు చిన్నా రులు సంతానం. ఇటీవల ప్రత్యూష తన పిల్లలతో కలసి పుట్టిల్లున్న కోమటికుంట్లకు వెళ్లి వచ్చింది. ఏ కుటుంబ సమస్యలు చుట్టు ముట్టాయో కాని తమ ద్విచక్రవా హనంలో ఇద్దరు పిల్లలను వెంటపెట్టుకొని పుప్పాల నుంచి వేములపాడు (రైల్వేఅండర్ బ్రిడ్జి) ఆర్‌యూబీ వద్దకు వచ్చింది. వాహనంలో తమ ఆధార్‌కార్డులను ఉంచి రైలు పట్టాల పైకి చేరుకుంది. ఇంతలో అటుగా వస్తున్న రైలు ఢీ కొట్టడంతో ప్రత్యూష(27)తోపాటు చిన్న కూతురు పల్లవి అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న భావనను గమనించిన స్థానికులు రాయలచెరువు పీహెచ్‌సీకి తరలించారు. తలకు తీవ్ర గాయం కావడంతో భావన అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు తెలిపారు. మొదట యాడికి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసుకున్నారు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. సమీప గ్రామాల నుంచి పెద్ద ఎత్తున జనం తరలివచ్చారు. ఇంతలో ప్రత్యూష తల్లిదండ్రులు, భర్త అక్కడికి చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు. రైల్వే పోలీసులు పంచనామా పూర్తి చేసుకొని ఛిద్రమైన మృత దేహాలను తాడిపత్రి ఆసు పత్రికి తరలించారు. ఈ సంఘటనతో పుప్పాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తల్లీ బిడ్డల ఆత్మహత్యలకు గల అసలు కారణాలు పోలీసుల విచారణలో తేలనున్నాయి.

మూల్యాంకన అక్రమాలపై ఏకకాలంలో పలు చోట్ల ఇడి తనిఖీలు

విజయవాడ,అక్టోబరు 4,ప్రభాతవార్తప్రతినిధి: వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్1 మూల్యాంకన అక్రమాల కేసులో మనీలాండరింగ్ అంశంపై విచారణకు ఈడీ రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే ఈరోజు ఉదయం నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో మొత్తం ఏడుచోట్ల ఈడీ సోదాలు చేపట్టింది. రంగారెడ్డి జిల్లా కాశీమ్‌బౌలిలోని పీఎస్ఆర్ ఆంజనేయులు నివాసంతో పాటు హైదరాబాద్ పంచవటి కాలనీ, పంజాగుట్ట, నేరేడ్‌మెట్, సికింద్రాబాద్‌లోని ట్రూగ్రేడర్ సంస్థ, అల్వాల్‌లోని వెంకటాపురంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. మంగళగిరి సమీపంలోని హాయ్‌ల్యాండ్‌లోని ఆవాస రిసార్ట్‌లో సోదాలు కొనసాగుతున్నాయి. ఈ కేసులో మనీ లాండరింగ్ కోణంలో ప్రధాన నిందితుడిగా ఉన్న ఏపీపీఎస్సీ మాజీ కార్యదర్శి పీఎస్ఆర్ ఆంజనేయులతో పాటు క్యామ్‌సైన్ మీడియా, ఇతర ప్రైవేట్ సంస్థల ఆర్థిక లావాదేవీలపై ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. మూల్యాంకనానికి నిధులు, కాంట్రాక్టుల కేటాయింపులు, ఆర్థిక అక్రమాల ఆరోపణలపై విచారణ జరుపుతు న్నారు. 2018లో 169 గ్రూప్1 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారు. 2020 డిసెంబర్‌లో మెయిన్స్ నిర్వహించారు. డిజిటల్‌తో పాటు 2 దశల్లో మాన్యువల్ మూల్యాంకనం జరిగినట్లు సిట్ నివేదికలో తేలింది. మంగళగిరి వద్ద హాయ్‌ల్యాండ్ రిసార్ట్‌లో 84 రోజులపాటు మూల్యాంకనం జరిగినట్లు గుర్తించింది. అర్హత లేని 66 మందితో గ్రూప్1 జవాబు పత్రాల మూల్యాంకనం చేయించారని ఆరోపించింది. క్యామ్‌సైన్ మీడియాకు రూ.1.14 కోట్లు, డిజిటల్ మూల్యాంకన సంస్థలకు రూ.1.38 కోట్లు చెల్లించినట్లు దర్యాప్తులో వెల్లడించింది.

287 బార్‌కోడ్ అసమానతలు, 169 స్లిప్పుల్లో కరెక్షన్ ఫ్లూయిడ్ వినియోగించినట్లు సిట్ నివేదికలో పేర్కొంది. 173 మంది సాక్షులను విచారించి ఫోరెన్సిక్ ఆధారాలను పరిశీలించింది. మూల్యాంకన అక్రమాలపై 2025 ఏప్రిల్‌లో పోలీసు కేసు నమోదు చేసింది. పీఎస్ఆర్ ఆంజనేయులు, క్యామ్‌సైన్ మీడియా డైరెక్టర్ మధుసూదన రావు గతంలో అరెస్ట్ చేసింది. సిట్ దర్యాప్తు దృష్ట్యా 2026 అక్టోబర్‌లో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ కేసు నమోదు చేసింది. ఈరోజు చేపట్టిన సోదాలతో ఈ వ్యవహారంలో ఆర్థిక లావాదేవీల వెనుక ఉన్న అంశాలపై ఈడీ దర్యాప్తు మరింత కీలకంగా మారింది.

కమలనాథులకు కలిసి రాని అనంత కార్పొరేషన్ ఎన్నికలు

వైసిపి అభ్యర్థి రమేష్‌గౌడ్ చేతిలో 5981 ఓట్ల తేడాతో బిజెపి మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్ ఓటమి

ఏక పక్షంగా ఎన్నికలు నిర్వహించారని బిజెపి అభ్యర్థి ప్రకటన

డిక్లరేషన్ పత్రాన్ని అందుకుంటున్న వైసిపి మేయర్ అభ్యర్థి చిట్లూరు రమేష్ గౌడ్

అనంతపురం, నవంబరు 4 ప్రభాతవార్త బ్యూరో: అనంతపురం మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో మేయర్ స్థానానికి పోటీ చేసి కమల నాథులు కంగు తిన్నారు. వైసిపి అభ్యర్థి రమేష్ గౌడ్ చేతిలో బిజెపి అభ్యర్థి అజేష్ యాదవ్ ఓటమిపాలయ్యారు. ఎన్నికల ఫలితాలు ఉత్కంఠ బరితంగా జరిగే గురువారం తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో అధికారికంగా ప్రకటించారు. ఎన్నికల ఫలితాలపై వైసిపి అభ్యర్థి హర్షం వ్యక్తం చేయగా బిజెపి అభ్యర్థి ఓట్ల లెక్కింపు కేంద్రం వద్దనే విలేకర్లతో మాట్లాడుతూ అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారని ఆరోపణలు సంధించడం గమనార్హం. ఇదిలా ఉండగా అనంతపురం కార్పోరేషన్ ఎన్నికల్లో డివిజన్ స్థానాల్లో కూటమి అభ్యర్థులు అధిక సంఖ్యలో విజయం సాధించినా మేయర్ స్థానానికి వచ్చే సరికి బిజెపి బోల్తా పడింది. వైసిపి అభ్యర్థి రమేష్ 5981 ఓట్ల మెజా ర్టీతో కూటమి పార్టీ బలపర్చిన బిజెపి అభ్యర్థి అజేష్ గౌడ్‌పై విజయం సాధించారు. ఓట్ల లెక్కింపు సంబంధించి మేయర్ స్థానానికి అధికారులు అధికారికంగా ప్రకటించిన వివరాల ప్రకారం.. వైసిపి అభ్యర్థి చిత్తూరు రమేష్ గౌడ్‌కు 62,215 ఓట్లు రాగా, బిజెపి అభ్యర్థికి కె.అజేష్‌బాబుకు 56238 ఓట్లు లభించాయి. మేయర్ స్థానానికి మేయర్ అభ్యర్థిగా పోటీ చేసిన సాలి దాదా గాంధీకి 4,944 ఓట్లు వచ్చాయి. నవతరం పార్టీ అభ్యర్థి కిషోర్ బాబుకు 925, బిఎస్పీ అభ్యర్థి జిలానీ బాషాకు 366, ఆర్ఆద్మీపార్టీ అభ్యర్థి సి. నాగరాజుకు 159 ఓట్లు, ఇండిపెండెంట్ అభ్యర్థి కెవి.ప్రసాద్‌బాబుకు 1636 ఓట్లు, ఇండిపెండెంట్ అభ్యర్థి ఎన్.వెంకటేష్‌కు 343 ఓట్లు రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ పల్లా నాగభూషణం ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో దిగగా 735 ఓట్లు, జి.రాజేంద్ర గౌడ్ అనే ఇండిపెండెంట్‌కు 1009 ఓట్లు, ఎస్.అమేష్ అనే ఇండిపెండెంట్‌కు 243 ఓట్లు లభించాయి. మేయర్ స్థానానికి 1,33,871 ఓట్లు రాగా, అందులో నోటా కింద 1264, ఇన్‌వాలిడ్ కింద 3,776 ఓట్లు వచ్చినట్లు గుర్తించారు. మిగిలిన 1,28,831 ఓట్లలో రాజకీయ పార్టీల అభ్యర్థులకు, ఇండింపెండెంట్‌లకు వచ్చాయి. అనంతపురం కార్పోరేషన్ మేయర్‌స్థానానికి వైసిపి–బిజెపి మధ్య నువ్వా నేనా అన్న రీతిలో ఓట్ల లెక్కింపు ఫలితాలు వచ్చాయి. ఏడు రౌండ్లలో ఓట్లను లెక్కించగా 5 రౌండ్‌లో మాత్రమే వైసిపి అభ్యర్థి కంటే బిజెపి అభ్యర్థికి ఎక్కువ ఓట్లు వచ్చాయి. మిగతా అన్ని రౌండ్లలో వైసిపి అభ్యర్థికే ఓట్లు ఎక్కువ వచ్చాయి. దీనిని బట్టి ప్రతి రౌండ్‌లోనూ వైసిపి ఆధిక్యత సాధించుకుంటూ వచ్చింది. మొదటి రౌండ్‌లో వైసిపి అభ్యర్థికి 10,900 ఓట్లు రాగా, బిజెపి అభ్యర్థి 10576 ఓట్లు వచ్చాయి. ెండో రౌండ్‌లో వైసిపికి 11,805 ఓట్లు రాగా, బిజెపికి 9,705 ఓట్లు వచ్చాయి, 3వ రౌండ్‌లో వైసిపికి 11,581 ఓట్లు రాగా, బిజెపికి 9730 ఓట్లు వచ్చాయి. 4వ రౌండ్‌లో వైసిపికి 10,660 ఓట్లు రాగా, బిజెపికి 10,285 ఓట్లు వచ్చాయి. 5వ రౌండ్‌లో వైసిపి 10,023 ఓట్లు రాగా, బిజెపి అభ్యర్థికి 10,072 ఓట్లు వచ్చాయి. 6వరౌండ్‌లో వైసిపి 2,964 ఓట్లు రాగా, బిజెపి 2632 ఓట్లు వచ్చాయి. 7వ రౌండ్‌లో వైసిపికి 3,992 ఓట్లు రాగా, బిజెపికి 2674 ఓట్లు వచ్చాయి. పోస్టల్ బ్యాలెట్‌లో వైసిపి 288 ఓట్లు రాగా బిజెపి అభ్యర్థికి 508 ఓట్లు వచ్చాయి. ఇదే సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి దాదాగాంధీకి 4944 ఓట్లు రావడం వెనుక ముస్లిం మైనార్టీ ఓటర్లు ఎక్కువ సంఖ్యలో వేసి ఉంటారని అభిప్రాయం వుంది. దాదా గాంధీ బరిలో లేకపోతే తమ మెజార్టీ ఇంకా ఎక్కువ పెరిగేదని వైసిపి వర్గాలు చెబుతు న్నాయి. ఏదిఏమైనా వైసిపి అనంతపురం మేయర్ స్థానానికి ఉత్కంఠ బరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో వైసిపి విజయం సాధించడం, వైసిపి వర్గాల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. రాష్ట్రంలో ఒక్క కార్పోరేషన్‌లో కూడా వైసిపి బోణీ చేయని పరిస్థితుల్లో అనంతపురంలో గెలుచుకోవడంతో అనం తపురం వైసిపి నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

పరోక్ష ఎన్నికలకు షెడ్యూల్ ఖరారు

రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా

18లోపు ఎన్నికైన మేయర్లు, ఛైర్‌పర్సన్లు, వార్డు సభ్యులకు ఎన్నికల నోటీసు జారీ

నవంబరు 23న డిప్యూటీ మేయర్, వైస్ ఛైర్‌పర్సన్ల ఎన్నికల నిర్వహణ

అమరావతి, నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో జరుగుతున్న పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా 87 మున్సి పాలిటీలు / నగర పంచాయతీలు, 13 మున్సి పల్ కార్పొరేషన్లలో పరోక్ష ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా విడుదల చేశారు. ఈ ఎన్నికల ప్రక్రి యలో భాగంగా ఈ నెల 18వ తేదీ లోపు ఎన్ని కల నోటీసు జారీ చేయనున్నారని, అనంతరం 23వ తేదీన పరోక్ష ఎన్నికలు నిర్వహిం చనున్నారని ఆయన తెలిపారు. మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు వైస్ ఛైర్‌పర్సన్ ఎన్ని కలు, మున్సిపల్ కార్పొరేషన్లలో డిప్యూటీ మేయర్ ఎన్నికలు పరోక్ష పద్ధతిలో నిర్వహిం చనున్నారు. ఆయా స్థానిక సంస్థలకు ఎన్నికైన వార్డు సభ్యులు, ఛైర్‌పర్సన్‌లు, మేయర్ లు ఎన్నికైన ఒక వార్డు సభ్యున్ని డిప్యూటీ మేయర్ గా, వైస్ ఛైర్‌పర్సన్ గా ఎన్నుకోనున్నారని ఎన్నికల కమిషనర్ పునేఠా తెలిపారు.

ఈ ప్రక్రియలో భాగంగా నిర్ణీత తేదీ లోపు ఎన్నికల నోటీసు జారీ చేసి, ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత ఎన్నికల అధికారులకు సూచించారు. ఎన్నికల నిబంధనలు, చట్టపరమైన మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికా రులకు ఎన్నికల కమిషనర్ పునేఠా సూచించారు. ఏదైనా అనివార్య కారణాల వల్ల నవంబర్ 23వ తేదీన పరోక్ష ఎన్నికలు నిర్వహించకపోతే ఆ ఎన్నికల ప్రక్రియను నవంబరు 24 తేదీన పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సంబంధిత అధికారులకు సూచించారు.

గుండెపోటుతో ఎన్‌ఆర్‌ఐ భక్తుడు మృతి

తిరుమల, నవంబరు 4ప్రభాతవార్తప్రతినిధి: భక్తి విశ్వాసాలతో తిరుమలకు నడిచివచ్చే భక్తుల్లో కొందరు అనారోగ్యంతో, గుండెపోటుకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా బుధవారం ఉదయం శ్రీనివాసమంగాపురం మార్గంలోని శ్రీవారి మెట్లదారిలో గుండెపోటుతో ఓ భక్తుడు అలాగే కుప్పకూలాడు. అతని జేబులోని పాస్‌పోర్టు ఆధారంగా న్యూ జెర్సీకి చెందిన ఎన్‌ఆర్‌ఐగా గుర్తించారు. శ్రీవారి మెట్లమార్గంలో బుదవారం ఉదయం నడచి వస్తుండగా ఒక్కసారిగా 800వ మెట్టు వద్ద సింగిరెడ్డి సుర్జిత్ రెడ్డి(52)అకస్మాత్తుగా గుండెపోటుకు గురై కుప్పకూలాడు. భద్రతా సిబ్బంది అతడిని కిందకు తీసుకొచ్చారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. చంద్రగిరి పోలీ సులు కేసు నమోదు చేసి

అంబటి రాంబాబును విచారించిన ఇడి

విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి: మద్యం రవాణా కేసులో వైఎస్సార్సీపీ నేత, మాజీమంత్రి అంబటి రాంబాబును హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో సుమారు 2 గంటల పాటు అధికారులు విచారించారు. విచారణలో భాగంగా అంబటి రాంబాబు వాంగ్మూలాన్ని నమోదు చేశారు. అంబటి రాంబాబు అనుచరులకు సబ్‌కాంట్రాక్ట్‌లు దక్కిన అంశంపై ఈడీ ప్రశ్నించింది. ఈ సందర్భంగా తన అనుచరులకు కాంట్రాక్ట్‌లు ఇప్పించేందుకు వాసుదేవరెడ్డితో మాట్లాడినట్లు అంబటి తెలిపారు. మద్రి సుబ్బారెడ్డి, రాయపాటి పురుషోత్తంతో పాటు తన నియోజకవర్గ కార్యకర్తలకు లిక్కర్ రవాణా సబ్ కాంట్రాక్టులు ఇప్పించినట్లు చెప్పారు. మద్యం రవాణా స్కాంతో తనకు ఎలాంటి సంబంధం అంబటి రాంబాబు అధికారులకు వివరించారు. ఈడీ అధికారులకు ఆధార్, పాన్ కార్డులతో పాటు వ్యక్తిగత వివరాలు ఇచ్చానని, ఈడీ ఎప్పుడు పిలిచినా విచారణకు వస్తానని రాంబాబు అన్నారు.

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశం మరోమారు వాయిదా

విజయవాడ,నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి: కృష్ణా నదీ యాజమాన్య బోర్డు సమావేశం మరోమారు వాయిదా పడింది. రేపు హైదరాబాద్‌లో జరగాల్సిన కృష్ణా బోర్డు భేటీని ముంథా తుపాను నేపథ్యంలో వాయిదా వేయాలని ఏపీ ప్రభుత్వం కోరింది. దీంతో ఏపీ విజ్ఞప్తి మేరకు రేపటి సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు కేఆర్ఎంబీ ప్రకటించింది.

రాప్తాడు ఘటనపై దాఖలైన పిల్ విచారణ

విజయవాడ,నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి: రాప్తాడు పాఠశాలలో విద్యార్థినిపై ఎలక్ట్రిక్ రంపంతో నిందితుడు దాడిచేసి గాయపరిచాడు. ఈ నేపథ్యంలో నిందితుడిపై కాల్పుల ఘటనకు సంబంధించి పిల్ విచారణ దాఖలైంది. ఘటనపై స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేయాలని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. బాలిక ఆరోగ్య పరిస్థితిపై ధర్మాసనం ఆరా తీసింది. నిందితుడు హేమంత్ తరఫున న్యాయవాది సాల్మన్ రాజు వాదనలు వినిపించారు. పిటిషనర్‌పై, తనపై సామాజిక మాధ్యమాల్లో న్యాయవాది ట్రోల్ చేస్తున్నారన్నారు. మీడియా ట్రయల్ నిర్వహించకుండా ఆదేశాలు ఇవ్వాలని న్యాయవాది అభ్యర్థించారు.

వార్త

> బలీయమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు ఏ పార్టీలో ఉన్నా వారికి, ఆ పార్టీకి కూడా క్షేమం కలగదు.
>
> న- అండర్సన్

పోషణ కొరవడుతున్న భారతం!

ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టి కాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. స్వాతంత్ర్యనంతరం ఆనాటి పెద్దలు పౌష్టికాహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి పదేపదే వక్కాణించారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవైఐదు శాతంపైగా భారతావనిలోనే ఉన్నారనిఐక్యరాజ్య సమితి నివేదికలు ఏనాటి నుంచో చెబుతున్నాయి. ఐదు సంవత్సరాల లోపు పిల్లల్లో దాదాపు నలభైశాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలో ఆరేడు శాతం మంది పిల్లలు పుట్టిన ఐదేళ్లలోపే మరణిస్తున్నారని ఎన్నో నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ భూమ్మీద పుట్టిన వారు ఎవరికైనా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది. అందు కోసం ఇప్పుడు కొత్తగా దేశంలో నూతన పథకాలు ప్రవేశపెట్టకపోతే పోయారు. ఉన్న పథకాలు ఏమేరకు అమలు చేస్తున్నారో అర్హులైనవారిలో ఎంతమందికి అందిస్తున్నారో అధ్యయనం చేయడమేకాదు పటిష్టమైన పర్యవేక్షణ అవసరం. కేవలం ఈ పర్యవేక్షణాలోపం కారణంగా తల్లీబిడ్డలకు అందాల్సిన పౌష్టికాహారం పక్కదారి పడుతున్న విషయం ఎన్నోసార్లు వెలుగుచూసినా నిర్దిష్టమైన చర్యలు లేకపోవడంతో నిరాటంకంగా కొనసాగుతున్నది. భారత్‌లో పౌష్టికాహారం ప్రధానంగా సూక్ష్మపోషకాహార సమస్య అధికంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపంతో బాధపడుతున్న వారిలో మూడోవంతు భారత్‌లోనే ఉన్నారని గతంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. అయితే పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు భారత్‌లో ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారు. 1975లోనే ఆరేళ్లలోపు పిల్లలు, తల్లులకు పౌష్టికాహారం అందించేందుకు ఆనాటి కేంద్రప్రభుత్వం సమీకృత శిశు అభివృద్ధి పథకాన్ని (ఐసిడిఎ) ప్రవేశపెట్టింది. ప్రధానమంత్రి మాతృవందన యోజన పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం ఇప్పుడు తాజాగా పిల్లలకు ఉదయం పోషకాలతో కూడిన అల్పాహారం అందించే కార్యక్రమం ఆరంభమైంది. మరొకపక్క బీదాబిక్కి, పెద్దచిన్న అనే తేడా లేకుండా నగరాలు, పట్టణాల్లో సబ్సిడీపై మధ్యాహ్నం భోజనం అందిస్తున్నారు. పాఠశాలల్లో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు పిల్లలకు కోడిగుడ్లు కూడా సరఫరా చేస్తున్నారు. ఇలా ఎన్నో రకాలుగా ప్రభుత్వపరంగా ఈ సమస్యను అధిగమించేందుకు కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయి. అయినా భారత్‌లో పౌష్టికాహారం ఎందరినో పట్టి పీడిస్తున్నది. ప్రపంచ ఆకలి సూచీలో నూటఇరవై ఒక్క దేశాల్లో నూట ఏడో స్థానంలో భారత్ ఉన్నట్లు గతంలో ఎన్నో సర్వేలు వెల్లడించాయి. ఈ పౌష్టికాహార లోపం కారణంగా ఆరోగ్యపరంగా ముఖ్యంగా మహిళలలో, చిన్నారుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లల్లో దాదాపు ముప్పైశాతానికిపైగా వయసుకు తగిన ఎత్తుకు పెరగడంలేదు. మరోపంతొమ్మిది శాతం ఎత్తుకు తగిన బరువు ఉండడం లేదు. ఇంకొక ముప్పైరెండు శాతం పిల్లలు ఎదుగుదల లోపాలను ఎదుర్కొంటున్నారు. మహారాష్ట్ర, జార్ఖండ్, మధ్యప్రదేశ్, అసోం, తదితర రాష్ట్రాల్లో ఈపోషకాల సమస్యలు అధికంగా ఉన్నట్లు సమాచారం. ఇంకొకవైపు పదిహేనేళ్ల బాలికల నుండి యాభైఏళ్లలోపు ఉన్న మహిళల్లో దాదాపు యాభైఏడు శాతం మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. ఎనభై శాతానికిపైగా సూక్ష్మ పోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పోషకాలు కలిగిన బియ్యాన్ని అందించే కార్యక్రమం అటు ఆయా రాష్ట్రప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా కొనసాగుతున్నది. రోజురోజుకు పెరుగుతున్న పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు రకరకాల పథకాలతో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ముందుకు వెళుతున్నాయి. పథకాలు, ఉద్దేశ్యాలు అన్నిసక్రమంగా ఉన్నా సంతృప్తికలిగించే విధంగా కాగితాల్లో కన్పిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి మాటలకే పరిమితమవుతున్నాయి. దళారుల ప్రమేయం పెరిగిపోతున్నదనే వాదనలకు జరుగుతున్న సంఘటనలు బలం చేకూరుస్తున్నాయి. వాస్తవంగా ఈసారి ఖరీఫ్‌లో ఎల్‌నినో ప్రభావం తప్ప దాదాపు గత పది సంవత్సరాలుగా ఆహార ధాన్యాల ఉత్పత్తుల కొరత లేదు. రికార్డుస్థాయిలో దిగుబడులు వస్తున్నాయి. ఇలా ఆహారోత్పత్తులు భారీగా పెరుగుతున్నా లక్షలాది టన్నుల ఆహారధాన్యం నిల్వలున్నా అందరికి రెండు పూటలు ఆకలి తీర్చుకునేందుకు తిండిగింజలు అందించలేకపోతున్నారు. ఇప్పటికీ భారత్‌లో అర్ధాకలితో కాలం గడిపేవారు కోట్ల సంఖ్యలో ఉన్నారు. మరొకపక్క పాఠశాలల్లో కనీస పారి శుధ్య సౌకర్యాలు లేకపోవడం వల్ల అవి అంటువ్యాధుల కేంద్రాలుగా మారుతున్నాయి. మరుగు దొడ్లు లేకపోవడం, కనీస పరిశుభ్రత పాటించకపోవడంతో అనారోగ్యసమస్యలు పెరుగుతున్నాయి. ఇక సమగ్రశిశు అభివృద్ధి పథకం కింద మాతాశిశు సంరక్షణ కోసం పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయని ఏనాటి నుంచో 'కాగ్' హెచ్చరిస్తూనే ఉంది. కానీ వాటిని పట్టించుకునేవారే లేకుండాపోతున్నారు. ఇప్పుడు తాజాగా ఎల్‌నినో కారణంగా పంటల ఉత్పత్తులు గణనీయంగా తగ్గిపోయే అవకాశాలున్నాయి. నిత్యావసర వస్తువుల ధరలు ఇప్పటికే ఆకాశాన్ని అంటుతున్నాయి. గతంలో ఎప్పుడూ లేని విధంగా బియ్యం కిలో వందరూపాయలకు పెరిగిపోయిం ది. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త పథకాల గురించి ఆలోచిం చకపోయినా ప్రస్తుతం ఉన్న పథకాల్లోనే లోపాలను సవరించి పర్యవేక్షణ పెంచితే కొంతమేరకైనా లక్ష్యాన్ని చేరుకోగలుగుతాం.



> నీతిగా జీవించడమంటే మనం మన మనసు మీద కోర్కెల మీద అధికారం సంపాదించాలి.
>
> **మహాత్మా గాంధీ**



> ఇతరులకు సంతోషాన్ని కలిగించకుండా సంతోషాన్ని పొందే అధికారం, ధనాన్ని ఉత్పత్తి చేయకుండా ధనాన్ని వాడుకునే అధికారం మనకు లేవు.
>
> **జార్జి బెర్నార్డ్ షా**

ప్రజావాక్కు

పూడ్చలేని నష్టం

అర్నబ్ తుఫాను కోస్తా జిల్లాలను అనేక రకాలుగా నష్టాలను కలుగజేసింది. ఆ ప్రాంత వాసులు కోలుకోవడానికి ఏళ్లు పట్టవచ్చు. కొబ్బరి చెట్లు, పంటలు నాశనమై పోయాయి. మరల మరో మురసి అనే ఇంకో తుఫాను ముంచుకొచ్చి ఈసారి జీవితాలను, జీవనాధార సామాగ్రిని సర్వనాశనం చేసింది. వారి రోదనలు వర్ణనాతీతం. ఇళ్ల తలుపులుగాలికి పగిలిఇంట్లో ఉన్నటి.వి.లు కిందపడి పగిలిపోయాయి. కొబ్బరి చెట్లు వాటర్ ట్యాంకుల మీద పడి అవి కూలిపోయాయి. నీళ్ళు, పాలు రెండు రోజుల పాటు ఊళ్ళల్లో దొరకలేదు. విద్యుత్‌స్తంభాలు నేలకొరిగి కరెంటు లేక ఫోన్లుపనిచేయక కమ్యూనికేషన్ వ్యవస్థ బాగా దెబ్బతింది. రాష్ట్ర ప్రభుత్వం నడుం కట్టుకుని సహాయ కార్యక్రమాలు చేపట్టినా, జరిగిన నష్టం పూడ్చలేనిది. ప్రభుత్వ సహాయం చేసినా అది కొంతవరకే.

- ఎన్. రామలక్ష్మి, కోనసీమ జిల్లా

మన బాధ్యత

మెట్రోరైలుమన ప్రయాణాన్ని సులభంగా, వేగంగా చేస్తోంది. అయితే కొందరు తలుపుల పక్కనే నిలబడి ఉండటం వల్లరైలులోకిఎక్కేవారికి, దిగేవారికిఇబ్బంది కలుగుతోంది. రైలులోతలుపుల దగ్గరనిలబడవద్దని పదేపదే ప్రకటనలు వస్తున్నా, కొందరు వాటిని పట్టించుకోకుండా అక్కడే నిలబడుతున్నారు. దయచేసి తలుపులపక్కన నిలబడకుండా కొంచెం లోపలికి వెళ్లి నిలబడండి. ముఖ్యంగా రద్దీ సమయంలోతలుపుల దగ్గరఖాళీగా ఉంచడంచాలా అవసరం. లేకపోతే దిగాల్సిన స్టేషన్ వచ్చినప్పుడు ఇతరులు సులభంగా బయటకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు. మనం కొంచెం వెనక్కి జరిగి నిలబడితే ఎక్కేవారికి, దిగేవారికి సౌకర్యంగా ఉంటుంది. ముందుగాదిగేవారికి దారి ఇచ్చి, తరువాత ఎక్కడం అందరికీ మంచి పద్ధతి.

- ఎన్. కృష్ణ, హైదరాబాద్

అవినీతి అనకొండలు

అవినీతి అనకొండలు పట్టుబడిన కొద్దీ ఇంకా ఇంకా పట్టుబడుతూనేఉన్నాయి. అలాగేదొంగతనాలు, దోపిడీలు, సైబర్ నేరాలు, మానభంగాలు, భార్యలు, భర్తలు ఒకరి నొకరుచంపుకోడాలు విచ్చలవిడిగాజరుగుతున్నాయి. కారణం పాపభీతి కరువవుతోంది. కష్టపడకుండా డబ్బు సంపాదనకు అలవాటు పడుతున్నారు. బాధితులకు సత్వర న్యాయం జరగడం లేదు.

-పి. మూర్తి, సికింద్రాబాద్

స్వావలంబనకు కొత్త బాట

వందశాతం ఇథనాల్‌తో నడిచే ఫ్లెక్స్ ఫ్యూయల్ వాహనాలకు కేంద్ర ప్రభుత్వం అనుమతించడం భారత ఇంధన రంగంలో కీలక పరిణామం. పెట్రోలియం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు ఈ నిర్ణయం దోహదపడుతుంది. దేశ ముడిచమురు అవసరాల్లో దాదాపు 87శాతం దిగుమతుల ద్వారానే సమకూరుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఇంధనాలఅభివృద్ధి అత్యంతఅవసరం. బ్రెజిల్‌లో కొత్తగా విక్రయమయ్యే తేలికపాటి వాహనాల్లో 80 శాతానికి పైగా ఫ్లెక్స్ ఫ్యూయల్ సాంకేతికతను వినియోగిస్తున్నాయి. ఆఅనుభవాన్ని భారతదేశం సద్వినియోగం చేసుకోవచ్చు. చెరకు, మొక్కజొన్న వంటి పంటల నుంచి ఇథనాల్ ఉత్పత్తి పెరిగితే రైతులకు అదనపు ఆదాయావకాశాలు లభిస్తాయి. అయితే వినియోగదారుల ప్రయోజనాలను విస్మరించరాదు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

పెరుగుతున్న నిరుద్యోగులు

రెండువేల నలభైఏడు నాటికి భారతదేశాన్ని వికసిత దేశంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యం ఎంత గొప్పదైనా, దాని విజయాన్ని కేవలం జీడీపీ గణాంకాలు లేదా మౌలిక వసతుల ఆధారంగా కొలవలేం. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్దయువ జనాభా కలిగిన దేశం. జనాభాలో సుమారు 65శాతం మంది 35 ఏళ్లలోపువారే. ఈ యువశక్తినిసరైన దిశలో వినియోగించగలిగి తేఅదిఅభివృద్ధికి బలమైన ఇంధనంగా మారుతుంది. అయితే యువతకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించలేకపోతే ఇదే జనాభా వరంభారంగా మారేప్రమాదం ఉంది. ఇటీవలి గణాం కాల ప్రకారం యువ నిరుద్యోగిత రేటు కొంత తగ్గినప్పటికీ, ప్రతి సంవత్సరం ఉద్యోగ విపణిలోకి అడుగుపెడుతున్న లక్షలాది యువత అవసరాలకు సరిపడా అవకాశాలు ఇంకా సృష్టించబడటం లేదు.

- కె.నాగరాజు, హైదరాబాద్

నిబంధనలను రద్దు చేయాలి

కొన్ని సందర్భాలలోవికలాంగుల ఉద్యోగులఎఫ్ఆర్ఎస్ యాప్‌లో హాజరు నమోదు కావడంలేదు. అల్పుయినిజం అంధులు, దృష్టి లోపం కలిగిన అంధులు చాలాఇబ్బంది పడుతున్నారు. తోటి స్టాఫ్ సహాయం చేయడంలో విసుగు పడుతున్నారు. స్టాఫ్ రిజిస్టర్‌లో సంతకాన్ని ప్రామాణికంగా చేయాలి. వీరి హాజరు నిబంధనలు రద్దుచేయాలి. వీరికి 2016 వికలాంగుల హక్కుల చట్టంప్రకారం న్యాయం చేయాలి. ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి కూడా ఆదేశాలు జారీ చేయాలి.

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

విద్యార్థుల భవితకు 'బడి' బాటకావాలి!

విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలలోని పాఠాలను బోధించడం మాత్రమే కాదు. విద్యార్థులను మంచి పౌరులుగా, బాధ్యతాయుతమైన వ్యక్తులుగా, సమాజానికి ఉపయోగపడే మనుషులుగా తీర్చిదిద్దడం కూడా విద్యలో అంతర్భాగం. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను గమనించాలి. వారి సమస్యలను వినాలి. అవసరమైనప్పుడు కౌన్సెలింగ్ అందించాలి. విద్యార్థులు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేసే వాతావరణాన్ని పాఠశాలల్లో కల్పించాలి. అదే సమయంలో పాఠశాలల భద్రత విషయంలో ప్రభుత్వం మరింత బాధ్యత తీసుకోవాలి. పాఠశాలల్లోకి వచ్చేబయటి వ్యక్తుల వివరాలు నమోదుచేయాలి. అనుమతి లేకుండా ఎవరూ తరగతి గదుల్లోకి ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలి. అవసరమైన చోట సీసీకెమెరాలు, ప్రవేశ నియంత్రణ, భద్రతా సిబ్బంది, అత్యవసర సమాచార వ్యవస్థలు ఏర్పాటు చేయాలి. విద్యాశాఖ, పోలీసు శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేయాలి. బాలికలపై వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి బాధితులకు రక్షణ కల్పించాలి.

తరిగోపుల నారాయణస్వామి

పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాల్సిన దేవాలయాలు. విద్యార్థులు పుస్తకాల జ్ఞానంతో పాటు జీవితానికి అవసరమైన మానవీయ విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను నేర్చుకోవాల్సిన ప్రదేశాలు. అలాంటి విద్యాలయాల్లోనే విద్యార్థులకు రక్షణలేకుండాపోతే వారి భవిష్యత్తుకు భరోసా ఎక్కడ ఉంటుంది? అనంతపురం జిల్లా రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన దారుణ ఘటన యావత్ సమాజాన్ని ఆలోచింపజేస్తోంది. ఒక యువకుడు పాఠశాల తరగతి గదిలోకి ప్రవేశించి విద్యార్థినిపై దాడికి పాల్పడటం మన విద్యావ్యవస్థ, కుటుంబ వ్యవస్థ, సామాజిక బాధ్యతలపై అనేక ప్రశ్నలను సంధిస్తోంది. ఈ ఘటనను కేవలం ఒక నేరంగా మాత్రమే చూడకూడదు. ఇలాంటి పరిస్థితులు ఎందుకు ఏర్పడుతున్నాయి? పిల్లల పెంపకంలో ఎక్కడ లోపాలు జరుగుతున్నాయి? విద్య అంటే కేవలం పరీక్షల్లో మార్కులు సాధించడమేనా? పాఠశాలల్లో విద్యార్థులకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ఎవరిది? తల్లిదండ్రులు తమ పిల్లలతో ఎంత సమయం గడుపుతున్నారు? అనే అంశాలను సమాజం ఆత్మపరిశీలన చేసుకోవాలి. ముఖ్యంగా తల్లిదండ్రుల బాధ్యత గురించి ప్రత్యేకంగా చర్చించుకోవాలి. పిల్లలకు మంచి పాఠశాలలో చదువు చెప్పించడం, మంచి దుస్తులు కొనివ్వడం, అవసరమైన సౌకర్యాలు కల్పించడం మాత్రమే తల్లిదండ్రుల బాధ్యత కాదు. పిల్లలతో ప్రేమగా మాట్లాడటం, వారి మనసులోని భావాలను తెలుసుకోవడం, వారి సమస్యలను వినడం, వారికి ఆత్మీయతను అందించడం కూడా అంతే ముఖ్యమైనవి. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో చాలామంది తల్లిదండ్రులు ఉద్యోగాలు, వ్యాపారాలు, ఆర్థిక అవసరాలమధ్య పిల్లలతో గడిపే సమయాన్ని తగ్గించుకుంటున్నారు. పిల్లలకు కావలసిన వస్తువులను అందిస్తున్నారు కానీ వారికి అవసరమైన ఆప్యాయత, అనుబంధం, మార్గదర్శకత్వాన్ని అందించడంలో కొన్నిసార్లు వెనుకబడుతున్నారు. పిల్లలు ఏవయస్సులో ఉన్నా తల్లిదండ్రుల ప్రేమ, ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అవసరం. ముఖ్యంగా కౌమార దశలో వారి ఆలోచనల్లో, ప్రవర్తనలో, భావోద్వేగాల్లో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి. ఈసమయంలో పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడాలి. వారి స్నేహితులు ఎవరు? వారి ఆసక్తులు ఏమిటి? వారు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి? అనే విషయాల ను తెలుసుకోవాలి. పిల్లలపై కేవలం చదువు ఒత్తిడి పెంచకుండా, జీవితంలో ఎదురయ్యే విజయాలు, అపజయాలను సమానంగా స్వీకరించేమానసిక ధైర్యాన్ని కల్పించాలి. ప్రేమ అంటే పిల్లలు అడిగిన ప్రతిదీ ఇవ్వడం కాదు. వారి జీవితానికి అవసరమైన సరైన దిశను చూపించడం. ఇక్కడ మరోముఖ్యమైన అంశం పదోతరగతి విద్యార్థులపై పెరుగుతున్న విద్యాఒత్తిడి. పదోతరగతి అనగానే పాఠశాలలు, తల్లిదండ్రులు, విద్యార్థులు అందరూ పరీక్షలు, మార్కులు, ఫలితాల గురించే ఆలోచిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు పదోతరగతి ఫలితాలు ముఖ్యమే అయినప్పటికీ, అవేవారి జీవితాన్ని నిర్ణయించే ఏకైక ప్రమాణం కావు. మంచి మార్కులు సాధించాలనే లక్ష్యంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలలోనే ఉంచడం, ప్రత్యేక తరగ తులు, అదనపుబోధన, నిరంతర పరీక్షలతో విద్యార్థులపై ఒత్తిడి పెంచడంకంటే సమతుల్యమైన విద్యావిధానం అవసరం. ప్రభుత్వం పదోతరగతి విద్యార్థులకోసంప్రత్యేకబోధన, ప్రత్యేకభోజనం, అదనపు విద్యా సహాయం వంటి కార్యక్రమాలను అమలుచేస్తున్నప్పుడు వారిమానసిక ఆరోగ్యం, కుటుంబ అనుబంధం, విశ్రాంతి సమయాన్ని కూడా పరిగణనలోకితీసుకోవాలి. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిరంతరం పాఠశాలలోనేగడిపే పరిస్థితి కాకుండా, విద్యార్థులు తల్లిదండ్రులతో, కుటుంబ సభ్యులతో సమయం గడిపేందుకు తగినఅవకాశం కల్పించాలి. పాఠశాలలో ఉపాధ్యా యులు బోధించేవిలువలను ఇంట్లో తల్లిదండ్రులుఆచరణలో చూపాలి. పిల్లలుపెద్దలను గౌరవించడం, మహిళలను సమానంగా చూడటం, ఇతరుల అభిప్రాయాలను గౌరవించడం, ఎదుటివారి స్వేచ్ఛను అంగీకరించడం, కోపాన్ని నియంత్రించుకోవడం, సమస్యలనుచర్చలద్వారా పరిష్కరించుకోవడం వంటివిలువలను నేర్చుకోవాలి. ప్రేమ పేరుతో వేధించడం, తిరస్కరణను అవమానంగా భావించడం, ఇతరులపై ఆధిపత్యం ప్రదర్శించడం వంటి ధోరణులు తప్పని చిన్నతనంనుంచే అవగాహన కల్పించాలి. ఇక సమాజం కూడా పిల్లల వ్యక్తిత్వవికాసానికి తోడ్పడాలి. విద్యార్థులు కేవలం పాఠశాలలు, ఇళ్లు, ప్రైవేటు ట్యూషన్లమధ్య మాత్రమే జీవించకూడదు. గ్రామాల్లో జరిగే సామాజిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛత, గ్రంథాలయ కార్యక్రమాలు, క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనేలా ప్రోత్సహించాలి. వృద్ధులకు సహాయం చేయడం, పేదలకు తోడ్పడటం, మొక్కలు నాటడం, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావడంవంటి కార్యక్రమాలు వారిలో సేవాభావాన్ని, సమానత్వ భావనను, సమాజంపట్ల బాధ్యతను పెంపొంది స్తాయి. తద్వారా వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితంకాకుండా సమసమాజ హితాన్ని కోరే ఆలోచనా విధానం అలవడుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో సామాజిక మాధ్యమాలు, ఇంటర్నెట్, సినిమాలు, ఇతర డిజిటల్ వేదికలు యువత ఆలోచనలపై ప్రభావం చూపుతున్నాయి. వాటిని పూర్తిగా నిషేధించడం పరిష్కారంకాదు. వాటిని బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవడం నేర్పాలి. హింసను ప్రోత్సహించే ధోరణులకు, మహిళలనుకించపరిచే భావజాలానికి, ఇతరుల వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవించని ప్రవర్తనకుదూరంగా ఉండేలా అవగాహన కల్పించాలి. యువతలో మానవీయ విలువలు, సహనం, పరస్పర గౌరవం పెంపొందించాలి. విద్యఅనేది కేవలం పాఠ్యపుస్తకాలలోని పాఠాలను బోధించడం మాత్రమేకాదు. విద్యార్థులను మంచిపౌరులుగా, బాధ్యతాయుతమైన వ్యక్తులుగా, సమాజానికి ఉపయోగపడే మనుషులుగా తీర్చిదిద్దడంకూడా విద్యలో అంతర్భాగం. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను గమనించాలి. వారి సమస్యలను వినాలి. అవసరమైనప్పుడు కౌన్సెలింగ్ అందించాలి. విద్యార్థులు తమసమస్య లను నిర్భయంగా తెలియజేసే వాతావరణాన్ని పాఠశాలల్లో కల్పించాలి. అదేసమయంలో పాఠశాలల భద్రతవిషయంలో ప్రభుత్వం మరింత బాధ్యత తీసుకోవాలి. పాఠశాలల్లోకి వచ్చేబయటి వ్యక్తుల వివరాలు నమోదుచేయాలి. అనుమతి లేకుండా ఎవరూ తరగతి గదుల్లోకి ప్రవేశించకుండా చర్యలుతీసుకోవాలి. అవసరమైనచోట సీసీకెమెరాలు, ప్రవేశ నియంత్రణ, భద్రతా సిబ్బంది, అత్యవసర సమాచార వ్యవస్థలు ఏర్పాటుచేయాలి. విద్యాశాఖ, పోలీసుశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖలుసమ న్వయంతో పనిచేయాలి. వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులను

గ్రామాభివృద్ధి లక్ష్యంతో ఏకగ్రీవ ఎన్నికలకు ప్రోత్సాహం

అన్నవరపు బ్రహ్మయ్య

స్థానిక సంస్థల ఎన్నికలలో ఏకగ్రీవ ఎన్నికలు ప్రజాస్వామ్యం విలువలకు విఘాతం కలిగిస్తున్నాయంటూ ప్రస్తుతం జరిగిన ఏకగ్రీవ ఎన్నికలపై లేనిపోని కొంతమంది నాయకులు, విశ్లేషకులు యాగీ చేస్తున్నారు. నిజానికి స్థానికసంస్థల ఎన్నికలలో ముఖ్యంగా గ్రామ పంచాయతీలలో ఏకగ్రీవాలు జరగడం కొత్తేమి కాదు. భారత రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణా బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలది. నిజానికి స్థానిక సంస్థలకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరగడం కొత్తకాదు. 1960వ సంవత్సరం నుంచి ఏకగ్రీవాలు జరగడమే కాకుండా ఆంధ్రప్రదేశ్‌తోపాటు హర్యానా, గుజరాత్ వంటి పలు రాష్ట్ర ప్రభుత్వాలు ఏకగ్రీవాలు చేసుకొన్న స్థానికసంస్థలకు ఆర్థిక ప్రోత్సాహాలను కూడా ప్రకటించాయి. గ్రామ పంచాయతీలు లేదా పురపాలక సంఘాలు స్థానిక పరిపాలనా సంస్థలుమాత్రమే ఇక్కడ చట్టాలు రూపొందవు. గ్రామాల అభివృద్ధి విషయంలో గ్రామంలో ప్రజల మధ్య వైషమ్యాలు వుండకూడదనే లక్ష్యంలో గ్రామస్థులందరినీ ఏకతాటిపై నిలపాలనే ఉన్నత లక్ష్యంతో ఏకగ్రీవ ఎన్నికలను ప్రోత్స హించడం ప్రారంభిం చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విషయానికివస్తే 1960లో తొలిగా ఏకగ్రీవంగాపంచాయతీ సర్పంచు ఎన్నిక చేసుకొంటే ఆ గ్రామానికి జనాభాను బట్టి ప్రోత్సాహకంగా 2,500నుంచి 5,000 వేలరూపాయలకు ఇవ్వడం ప్రారంభించారు. ఆ ప్రోత్సాహ బహుమతి క్రమం గా 5నుంచి 20లక్షలకు చేరింది. అంతెందుకు గత ప్రభు త్వం కూడా ఏకగ్రీవమయ్యే పంచాయతీలకు ఆయా పంచా యతీల జనాభాను బట్టి 5నుంచి 20లక్షల రూపాయల వరకు నగదు ప్రోత్సాహాలను ప్రకటించింది. కానీ చంద్ర బాబు నాయుడు ప్రభుత్వంలోనే ఏకగ్రీవాలు జరుగుతు న్నట్టు, ప్రజాస్వామ్యానికి తుట్లుపడుతున్నట్టు మాట్లాడటం ఆశ్చర్యం కలిగిస్తోంది. 1993, జూన్ 1వ తేదీన జరిగిన 73, 74 రాజ్యాంగ సవరణలకు ముందువరకు ఆయా సంస్థలకు కేవలం పరోక్ష పద్ధతిలో ఎన్నికలు జరిగేవి. పరోక్ష పద్ధతి అంటే ఆయా పంచాయతీలలో సర్పంచ్లను ప్రజలు నేరుగాకాకుండా గ్రామంలో ఎన్నికైనవార్డుమెంబర్లు తమలో ఒకరిని సర్పంచ్‌గా ఎన్నుకొంటారు. అదే విధంగా పురపాలక సంఘాలలో అయితే మున్సిపల్ కౌన్సిలర్లు, నగరాలలో కార్పొరేటర్లు నగర మేయరు ఎన్నుకొనేవారు. అయితే రాజ్యాంగ సవరణ తర్వాత ఆయా రాష్ట్ర ప్రభుత్వాల అభీష్టం మేరకు స్థానిక సంస్థలకు చెందిన సర్పంచ్, చైర్మన్, మేయర్ పదవులకు కావాలంటే ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికల నిర్వహించే అవకాశం కలిగింది. ఈ కారణంగానే మన రాష్ట్రంలో ఒక్కొక్కసారి ఒక్కొక్క విధంగా అంటే ప్రత్యక్షంగా/ పరోక్ష పద్ధతిలో ఎన్నికలు జరుగుతున్నాయి. గత ఎన్నికలలో అంటే 2021వ సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో అప్పటి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పరోక్ష పద్ధతిలో ఎన్నికలు నిర్వహించగా ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వం ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహిస్తోంది. పరోక్ష ఎన్నికల్లో ఏకగ్రీవాలు చేయడం అంతతేలికైన విషయం కాదు. ఒక గ్రామం లేదా పురపాలక సంఘ పరిధిలో వున్న ప్రతి వార్డులో మెంబరు లేదా కౌన్సిలర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలి. అప్పుడు మాత్రమే వారందరూ కలసి తమలో ఒకరిని సర్పంచ/ లేదా చైర్మన్‌గా ఎన్నుకోగలుగుతారు. ఇంతటి క్లిష్ట విధానంలో 2021 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో నాలుగు మున్సిపాలిటీలు అంటే పులివెందుల, పుంగనూరు, పిడుగురాళ్ల, మాచర్లలో కనీసం ప్రతిపక్షం అనేది లేకుండా ఏకగ్రీవంగా కౌన్సిలర్లను, చైర్మన్లను ఎన్నుకొన్నారు. ఆనాడు ప్రతిపక్షంలో వున్న తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం ఏదో అన్యాయం జరిగిపోయిదంటూ కోర్టులలో కేసులు దాఖలు చేయలేదు. పరోక్ష ఎన్నికలతోపోల్చుకుంటే ప్రత్యక్ష ఎన్నికల్లో ఏకగ్రీవాలు జరగడం సులభం. ఈ కారణంగానే ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 17 మున్సిపాలిటీలలో జరిగిన ఏకగ్రీవాలపై ప్రజాస్వామ్యం ఏమైపోతోందిఅంటూ అల్లాడిపోతున్న కొంతమంది విశ్లేషకులు ఆనాడు ఎవరూ నోరు విప్పలేదు. అంతేకాకుండా నాలుగు దశలలో పంచాయతీ ఎన్నికలు జరిగాయి. మొదటి దశలో 525, రెండో దశలో 539, మూడో దశలో 579, నాలుగో దశలో549 పంచాయతీలలో ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి. ఏకగ్రీవం కావడం నేరం ఘోరం అనేవారు స్వేచ్ఛగా జరిగితే నామినేషన్లు వేయకుండా వుంటారా? అని సన్నాయి నొక్కులు నొక్కేవారు ఆనాడు మౌనంగా వున్నారు. ప్రజాస్వామ్యంలో ఎక్కడైనా ఎంఎల్ఎ/ ఎంపి పదవులకు ఏకగ్రీవం జరుగుతాయా? అని కొంతమంది తమ అనుభవాలను కూడా మరచిపోయి వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటివరకు చట్టసభలకు జరిగిన ఎన్నికలను పరిశీలిస్తే 1952, 1957,1967లలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఐదేసి మంది సభ్యులు లోక్‌సభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉప ఎన్నికలను కలుపుకొంటే ఇప్పటివరకు 29మంది ఎంపిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా శాసనసభ్యుల విషయానికి వస్తే ఇప్పటివరకు దేశం మొత్తంగా 298మంది శాసన సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నియ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2014సంవత్సరానికి ముందు వరకు 1955లో తెలంగాణలోని బూర్గుపూడి నుంచి ఎం. వెంకటరత్నం, 1957లో రాజమండ్రి నుంచి దాట్ల సత్యనారాయణ రాజు వంటి 15మంది శాసన సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అందువల్ల ఏకగ్రీవాల వల్ల ప్రజాస్వామ్యానికి ఏదో

సమాజాన్ని పీడిస్తున్న మత్తు సంస్కృతి

టి. శ్రీనివాస్

ఆధునిక సమాజం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నప్పటికీ, మరోవైపు మత్తు పదార్థాల మహమ్మారి మానవ జీవితాలను నిశ్శబ్దంగా కబళిస్తోంది. విజ్ఞానం పెరుగుతున్న కొద్దీ విచక్షణ పెరగాలి. విద్యావకాశాలు విస్తరిస్తున్న కొద్దీ యువతలో సామాజిక బాధ్యత పెరగాలి. కానీఅందుకు భిన్నంగా మద్యం, గంజాయి, కొకైన్, హెరాయిన్, మెథాంఫెటమైన్ వంటి మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తోంది. ఒకప్పుడు కొన్ని వర్గాలకే పరిమితమైన మత్తుఅలవాట్లు నేడు విద్యార్థులు, ఉద్యోగులు, సంపన్న కుటుంబాల యువకులు, సామాన్య ప్రజల వరకు విస్తరిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. సరదాగా ప్రారంభమయ్యే అలవాటు వ్యసనంగా మారి చివరకు జీవితాన్నే నాశనం చేస్తోంది. వ్యక్తిగత సమస్యగా కనిపించే ఈ మత్తు సంస్కృతి నేడు కుటుంబ వ్యవస్థను, ఆర్థిక పరిస్థితులను, సామాజికభద్రతను దెబ్బతీస్తున్న తీవ్రమైన ప్రజారోగ్య సమస్యగా పరిణమించింది. దేశంలో మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగం ఏస్థాయిలో విస్తరిస్తున్నాయోఅధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. కేంద్ర హోంశాఖ వెల్లడించిన ఎన్‌సీఆర్‌బీ 2024 గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా వివిధ రకాల మాదకద్రవ్యాల స్వాధీనం 9.42లక్షల కిలోగ్రాములకు పైగా నమోదైంది. ఇందులో ఓపియం ఆధారిత పదార్థాలు 3.69 లక్షల కిలోగ్రాములు, గంజాయి ఆధారిత పదార్థాలు 5.37లక్షల కిలోగ్రాములుగా ఉన్నాయి. ముఖ్యంగా కొకైన్ స్వాధీనం 2023లో 112.53 కిలోగ్రాములు ఉండగా, 2024లో 1,317.38 కిలోగ్రాములకు చేరడం గమనార్హం. సింథటిక్ మత్తు పదార్థాల స్వాధీనంలోనూ పెరుగుదల నమోదైంది. ఈ గణాంకాలు కేవలం పట్టుబడిన మాదకద్రవ్యాల పరిమాణాన్ని మాత్రమే తెలియజేస్తాయి. వాస్తవంగా అక్రమంగా సరఫరా అవుతున్న మొత్తం పరిమాణం ఎంత ఉంటుందనే ప్రశ్న కూడా ఆందోళన కలిగిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలోనూ మత్తుపదార్థాల సమస్యను తేలికగా తీసుకోవడానికి వీల్లేదు. ఎన్‌సీఆర్‌బీ 2024 గణాంకాల ప్రకారం రాష్ట్రంలో వివిధరకాల మాదకద్రవ్యాలు కలిపి సుమారు 21,959 కిలోగ్రాములు స్వాధీనం చేసుకున్నారు. వీటితోపాటు ఇతర పరిమాణాల్లోనూ మాదక పదార్థాలు పట్టుబడ్డాయి. మరోవైపు రాష్ట్రంలో ఎన్‌డీపీఎస్ చట్టంకింద నమోదైన కేసులు 2023లో 1,487 ఉండగా, 2024లో 2,183కు పెరిగినట్లు ఎన్‌సీఆర్‌బీ గణాంకాల ఆధారంగా వార్తా కథనాలు వెల్లడించాయి. అంటే ఏడాదిలో సుమారు 46 శాతం పెరుగుదల నమోదైంది. హైదరాబాద్ నగరంలోనూ 2023లో 259 కేసులు నమోదు కాగా, 2024లో 347కు పెరిగాయి. ఈ పరిణామాలు రాష్ట్రంలో మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగంపై మరింత అప్రమత్తత అవసరమని సూచిస్తున్నాయి. అయితే కేసుల పెరుగుదల ఒక్కటే వినియోగం పెరిగిందని నిర్ధారించదు. పోలీసుల నిఘా, తనిఖీలు, కేసుల నమోదు పెరగడం కూడా దీనికి కారణమై ఉండవచ్చు. అయినప్పటికీ సమస్య తీవ్రతను విస్మరించడానికి వీల్లేదు. యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముక. వారి ఆలోచనలు, శక్తిసామర్థ్యాలు, సృజనాత్మకత దేశాభివృద్ధికి కీలకం. అలాంటి యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారడం దేశ భవిష్యత్తుపైనే ప్రతికూల ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, పట్టణప్రాంతాల్లో యువతను లక్ష్యంగా చేసుకొని మత్తు పదార్థాల అక్రమ వ్యాపారం సాగుతుండటం ఆందోళనకరం. స్నేహితుల ఒత్తిడి, కొత్త అనుభవాలపై ఆసక్తి, సామాజిక మాధ్యమాల్లో మత్తు పదార్థాల వినియోగాన్ని ఆకర్షణీయం గా చూపించడం, జీవితంలో ఎదురయ్యే ఒత్తిళ్లు వంటి కారణాలు కొందరిని ఈ దురలవాట్ల వైపు నడిపిస్తున్నాయి. తాత్కాలిక ఆనందంకోసం తీసుకునే నిర్ణయం తమ జీవితాలనుఎంతటి ప్రమాదంలోకి నెడుతుందో చాలామంది గుర్తించలేకపోతున్నారు. మత్తు పదార్థాల ప్రభావం వ్యక్తి ఆరోగ్యానికే పరిమితం కాదు. మెదడు పనితీరుపై ప్రభావం చూపడం, జ్ఞాపకశక్తి తగ్గడం, ఆలోచనా సామర్థ్యం దెబ్బతినడం, మానసిక సమస్యలు తలెత్తడం వంటి పరిణామాలు సంభవించవచ్చు. ముఖ్యంగా చిన్న వయసులో మత్తు పదార్థాలకు అలవాటుపడితే మెదడు అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉంది. చదువుపై ఏకాగ్రత తగ్గడం, పరీక్షల్లో వెనుకబడటం, కళాశాలలకు గైర్హాజరు కావడం, చివరకు విద్యాభ్యాసాన్ని మధ్యలోనే నిలిపివేయడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటాయి. మత్తుకోసం డబ్బు సమకూర్చుకునే క్రమంలో కొందరు దొంగతనాలు, మోసాలు, ఇతర నేరాలకు పాల్పడుతున్నారు. ఈ విధంగా ఒక వ్యక్తివ్యసనం కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ భద్రతకు కూడా ముప్పుగా మారుతోంది. మత్తుసంస్కృతి కారణంగా కుటుంబ వ్యవస్థ కూడా తీవ్రంగా దెబ్బతింటోంది. కుటుంబంలో ఒక వ్యక్తి వ్యసనానికి బానిసైతే దాని ప్రభావం మొత్తం కుటుంబంపై పడుతుంది. సంపాదనలో అధిక భాగం మత్తు పదార్థాల కోసం ఖర్చు చేయడం, కుటుంబ సభ్యులతో గొడవలు పడటం, బాధ్యతలను విస్మరించడం, పిల్లల భవిష్యత్తును నిర్లక్ష్యం చేయడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మత్తుకు బానిసైన వ్యక్తిని సమాజం నుంచి వెలివేయడం పరిష్కారం కాదు. అతడిని వ్యసనం నుంచి బయటపడేసేందుకు కుటుంబ సభ్యులు, వైద్యులు, మానసిక నిపుణులు, సమాజం సమష్టిగా కృషి చేయాలి. వ్యసనాన్ని కేవలం వ్యక్తిగత

ట్రంప్‌కు షాక్ ఇచ్చిన యువత

వాషింగ్టన్, నవంబరు 4: అమెరికా మధ్యంతర ఎన్నికలు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రజాదరణకు ఒక పెద్ద పరీక్షగా మారాయి. ఈ ఎన్నికల్లో తన మద్దతుదారులు స్వయంగా ట్రంపే బరిలో ఉన్నట్లు భావించి ఓటు వేయాలని ఆయన పదే పదే విజ్ఞప్తి చేశారు. అమెరికా ఓటర్లు ట్రంప్ విజ్ఞప్తిని సీరియస్‌గానే తీసుకున్నప్పటికీ, వచ్చిన ఫలితాలు మాత్రం ట్రంప్‌తో పాటు రిపబ్లికన్ పార్టీ అంచనాలను తలకిందులు చేశాయి. మంగళవారం వెలువడిన ఫలితాల్లో డెమోక్రటిక్ పార్టీ పలు కీలక రాష్ట్రాల్లో భారీ విజయాన్ని సాధించింది. జార్జియా, టెక్సాస్, ఒహాయో, మిచిగాన్, నార్త్ కరోలినా, న్యూ హాంప్‌షైర్ వంటి కీలక రాష్ట్రాల్లో రిపబ్లికన్ అభ్యర్థులు ఘోర ఓటమిని మూటగట్టుకున్నారు. ఈ ఎన్నికల ఫలితాలను ట్రంప్ పాలనా విధానాలు, ఆయన నాయకత్వంపై ప్రజల్లో పెల్లుబికిన అసంతృప్తికి నిదర్శనంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఎన్నికలకు ముందే పెరిగిన ద్రవ్యోల్బణం, ఇరాన్‌తో ఉద్రిక్తతలు, ట్రంప్ పడిపోతున్న ప్రజాదరణ రిపబ్లికన్ పార్టీని తీవ్రంగా దెబ్బతీశాయి. దాదాపు 75 శాతం మంది ఓటర్లు దేశం పాలనా విధానంపై తీవ్ర నిరాశతో ఉన్నారు. సుమారు 60 శాతం మంది ట్రంప్ పనితీరును పూర్తిగా వ్యతిరేకించారు. ఈ గాలిని అనుకూలంగా మార్చుకున్న డెమోక్రాట్లు, ఇప్పుడు అమెరికన్ కాంగ్రెస్‌లోని రెండు సభల్లోనూ స్పష్టమైన మెజారిటీ సాధించే దిశగా బలమైన అడుగులు వేశారు. డెమోక్రాట్ల ఈ చారిత్రక విజయం వెనుక ప్రధానంగా యువత, హిస్పానిక్ ఓటర్ల పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది. 2024 అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్‌కు గట్టిగా నిలబడిన ఈ వర్గాలు, ఈసారి డెమోక్రాట్ల వైపు మొగ్గు చూపాయి. నివేదికల ప్రకారం 30 ఏళ్లలోపు ఉన్న యువ ఓటర్లలో దాదాపు 70 శాతం మంది డెమోక్రటిక్ అభ్యర్థులకే పట్టం కట్టారు. 2024లో ఇదే విభాగంలో ట్రంప్, కమలా హ్యారిస్ మధ్య ఓట్లు సమంగా పక్కకు మారగా, ఇప్పుడు డెమోక్రాట్లు స్పష్టమైన పైచేయి సాధించారు. హిస్పానిక్ ఓటర్లలో కూడా రిపబ్లికన్ల పట్ల ఆదరణ తగ్గింది. వారిలో 60 శాతం మంది డెమోక్రాట్లను సమర్థించడమే కాకుండా, ట్రంప్ ఆర్థిక విధానాల వల్లే అమెరికా ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని 70 శాతం మంది అభిప్రాయపడ్డారు. పెన్సిల్వేనియా గవర్నర్ జోష్ షాపిరో, మేరీల్యాండ్ గవర్నర్ వెస్ మూర్‌లు తిరిగి గెలవడం లిబరల్ వర్గానికి బలాన్నిచ్చింది. వీరిద్దరినీ 2028 అధ్యక్ష ఎన్నికల రేసులో ముందంజలో ఉన్న నాయకులుగా చూస్తున్నారు. మొత్తానికి ఈ మిడ్‌టర్మ్ ఫలితాలు ట్రంప్ వైఫల్యాలకు అద్దం పడుతూనే, రాబోయే 2028 పోరుకు స్పష్టమైన రాజకీయ దిశను నిర్దేశిస్తున్నాయి.

వివేక్ రామస్వామిపై డెమొక్రటిక్ అభ్యర్థి విజయం

అమెరికా మధ్యంతర ఎన్నికల ఫలితాలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో భారతీయ సంతతికి చెందిన పలువురు అభ్యర్థులు బరిలో నిలవగా, వారి రాజకీయ భవితవ్యంపై ఉత్కంఠ నెలకొంది. ఫ్లోరిడా నుంచి డెమోక్రటిక్ పార్టీ తరపున పోటీ చేసిన పియా దండియా ఘన విజయం సాధించి సంచలనం సృష్టించగా, ఒహియో గవర్నర్ బరిలో నిలిచిన వివేక్ రామస్వామికి మాత్రం నిరాశ ఎదురైంది. ఆయనపై డెమోక్రటిక్ అభ్యర్థి ఆమీ ఆక్టన్ విజయం సాధించారు. దశాబ్దాలుగా రిపబ్లికన్ల కంచుకోటలుగా ఉన్న రాష్ట్రాల్లో డెమోక్రాట్లు ఘన విజయం సాధించి వర్జీనియా నుంచి టెక్సాస్ వరకు వీచిన బ్లూ వేవ్‌తో తమ పాగా వేశారు. ముఖ్యంగా టెక్సాస్, కాన్సాస్, ఒహాయో వంటి కీలక రాష్ట్రాల్లో డెమోక్రాట్లు తమ హవా చాటారు.

94యేళ్ల తర్వాత కాన్సాస్‌లో డెమొక్రాట్ అభ్యర్థి గెలుపు

కాన్సాస్ యూఎస్ సెనేట్ ఎన్నికల్లో ఊహించని సంచలనం నమో దైంది. దాదాపు 94 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత కాన్సాస్ రాష్ట్రం నుంచి ఓ డెమోక్రాట్ నాయకుడు యూఎస్ సెనేట్‌కు ఎన్నికై చరిత్ర సృష్టించారు. ఎన్నికల ఫలితాల్లో డెమోక్రటిక్ అభ్యర్థి ఆడమ్ హామిల్టన్ ఘన విజయం సాధించి, డోనాల్డ్ ట్రంప్ మద్దతు తెలిపిన రిపబ్లికన్ అభ్యర్థి రాజర్ మార్షల్‌ను ఓడించారు. ఈ గెలుపు సెనేట్ ఆధి పత్యం కోసం పోరాడుతున్న డెమోక్రటిక్ పార్టీకి భారీ ఊరటనిచ్చింది. 2024 అధ్యక్ష ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్ 16 శాతానికి పైగా ఓట్ల మెజారిటీ సాధించిన కాన్సాస్‌లో రిపబ్లికన్లు సునాయాసంగా గెలుస్తారని భావించినప్పటికీ, ఆడమ్ హామిల్టన్ సాధించిన ఈవిజయం అందరినీ ఆశ్చర్యపరిచింది.

మొదటిసారి డెమొక్రటిక్ ముస్లిం సెనేటర్ గెలుపు

అమెరికా రాజకీయ చరిత్రలోనే సరికొత్త అధ్యాయం లిఖించబడింది. డెమోక్రటిక్ పార్టీ తరఫున మిచిగాన్ నుంచి పోటీ చేసిన డాక్టర్ అబ్దుల్ ఎల్‌సయ్యద్(42) అమెరికా సెనేట్ రేసులో ఘనవిజయం సాధించారు. ప్రత్యర్థి, రిపబ్లికన్ అభ్యర్థి మైక్ రోజర్స్‌ను ఓడిం చడం ద్వారా యూఎస్ సెనేట్‌కు ఎన్నికైన తొలి ముస్లిం సభ్యుడిగా ఎల్‌సయ్యద్ చారిత్రాత్మక రికా ర్డు సృష్టించారు. అత్యంత ఉత్కంఠగా సాగిన ఈ ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఎదురైన వ్యక్తిగత తీవ్ర విమర్శలను సైతం తట్టుకుని ఆయన విజయం సాధించడం గమనార్హం.

అబ్దుల్ ఎల్‌సయ్యద్ విజయంతో కర్ణాటకలోని తీర ప్రాంత పట్టణం భట్కల్, రాజధాని బెంగళూరులో పండుగ వాతావరణం నెలకొంది.

అంతరిక్షం నుంచే ఓటువేసిన వ్యోమగాములు



పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు వేయడం కాదు నాసా ఆస్ట్రోనాట్లు భూమికి సుమారు 400 కిలోమీటర్ల ఎత్తు నుంచి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అమెరికా మధ్యంతర ఎన్నికల్లో ముగ్గురు వ్యోమగాములు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి తమ ఓటు వేశారు. మైక్రో గ్రావిటీలో ఓటేసిన తీరుపై భారత సంతతి ఆస్ట్రోనాట్ అనిల్ మీనన్ తన ఎక్స్ అకౌంట్‌లో ఓ వీడియో పోస్టు చేశారు. మీనన్‌తో పాటు మరో ఇద్దరు అమెరికన్ సిబ్బంది కూడా ఓటింగ్‌లో పాల్గొన్నది. అయితే డిజిటల్ రూపంలో వ్యోమగాములు ఓటేశారు. ఎలక్ట్రానిక్ బ్యాలెట్ ద్వారఓటేసినట్లు మీనన్ తన వీడియోలో తెలిపారు. స్పేస్ స్టేషన్‌లో ఉన్న ల్యాప్ టాప్ ద్వారా ఎలక్ట్రానిక్ ఓటును వినియోగించుకున్నారు.

‘నేను బరిలో ఉంటే వేరేలా ఉండేది’: ట్రంప్

వాషింగ్టన్, నవంబరు 4: అమెరికాలో జరిగిన మధ్యంతర (మిడ్ టర్మ్) ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ ఘోరంగా వెనుకబడటంపై ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తొలిసారిగా స్పందించారు. ఒకవేళ ఈ ఎన్నికల్లో తన పేరు కూడా బ్యాలెట్‌లో ఉండి ఉంటే తమ పార్టీ అఖండ విజయం సాధించి ఉండేదని ఆయన అన్నారు. తాను ఎన్నికల బరిలో లేనందునే ఈ ఫలితాలు వచ్చాయని, తానే కనుక ఉంటే భారీ మెజార్టీతో గెలిచేవారమని ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా వేదిక ‘ట్రూత్ సోషల్’లో పోస్ట్ చేశారు.

మిడ్‌టర్మ్ ఎన్నికలు అంటే ఏమిటి?: అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరిగిన రెండేళ్ల తర్వాత ఈ మిడ్ టర్మ్ ఎన్నికలు జరుగుతుంటాయి. వీటిలో ప్రతినిధుల సభలోని మొత్తం 435 స్థానాలకు, సెనేట్‌లోని మూడింట ఒక వంతు స్థానాలకు ఎన్నికలు జరుగుతాయి. పార్లమెంట్‌లోని రెండు సభల్లో ఏ పార్టీకి మెజార్టీ వస్తుందనేది ఈ ఫలితాలే తెలుస్తాయి. ఒకవేళ డెమొక్రాట్లు ప్రతినిధుల సభలో మెజార్టీ సాధిస్తే, వారు అనేక పార్లమెంటరీ కమిటీల నియంత్రణను చేజిక్కించుకుంటారు. ఈ కమిటీల ద్వారా ట్రంప్ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను నిలదీయవచ్చు. అధికారులను విచారణకు పిలవవచ్చు, కీలక పత్రాలను కోరవచ్చు. అంతేకాకుండా అవసరమైతే సమన్లు జారీ చేసే అధికారం వారికి లభిస్తుంది.

అమెరికా ప్రజలు యుద్ధాన్ని తిరస్కరించారు

ఇరాన్ స్పీకర్ మహ్మద్ బాగేర్ గలీబాఫ్

టెహ్రాన్, నవంబరు 4: అమెరికా మధ్యంతర ఎన్నికల ఫలితాలపై ఇరాన్ స్పందించింది. ఈ ఎన్నికల ద్వారా అమెరికా ప్రజలు యుద్ధాన్ని తిరస్కరించినట్లు స్పష్టమైందని పార్లమెంట్ స్పీకర్ మహ్మద్ గలీబాఫ్ వ్యాఖ్యానించారు. ఓటర్ల తీర్పు యుద్ధానికి వ్యతిరేకంగా వెలువడిందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన, అమెరికన్లు యుద్ధానికి ‘నో’ చెప్పారని, తాము ఈ సందేశాన్ని సమర్థిస్తున్నామని తెలిపారు. అయితే అమెరికా ప్రభుత్వం తన ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా వ్యవహరిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. నవంబరు 3న జరిగిన మధ్యంతర ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతున్న సమయంలో గలీబాఫ్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. అమెరికా రాజకీయాల్లో ఈ ఎన్నికలు కీలకంగా మారాయి. ఓటర్ల ఆర్థిక ఆందోళనలు, విదేశాంగ విధానంపై అసంతృప్తి, ముఖ్యంగా ఇరాన్‌తో కొనసాగుతున్న సైనిక ఉద్రిక్తలు ఎన్నికలపై ప్రభావం చూపినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

‘నా స్పేస్ లేజర్లు పనిచేయలేదు’

రిపబ్లికన్ల ఓటమిపై ఎలాన్ మస్క్ వ్యంగాస్త్రాలు

వాషింగ్టన్, నవంబరు 4: అమెరికా మధ్యంతర ఎన్నికల ఫలితాలు రాజకీయంగా ఆసక్తికర పరిణామాలకు దారితీస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ చేసిన వ్యంగ్య వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. రిపబ్లికన్లకు మద్దతుగా భారీగా నిధులు ఖర్చు చేసిన ఆయన, ఎన్నికల ఫలితాలపై ఎక్స్ వేదికగా సెటైర్లు వేశారు. మరో వైపు, డెమోక్రాట్ల విజయాలను అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ప్రశంసించారు. ప్రజలను విభజించే రాజకీయాల కంటే ఐక్యతను కోరుకునే నాయకత్వానికే ఓటరు ప్రాధాన్యం ఇచ్చారని వ్యాఖ్యానించారు. ఎన్నికల ఫలితాలపై స్పందించిన ఎలాన్ మస్క్, అంతరిక్ష ఆధారిత డేటా సెంటర్ల ప్రస్తావన తీసుకొస్తూ వ్యంగ్యంగా పోస్ట్ చేశారు. ‘ప్రస్తుతం అంతరిక్షంలోని డేటా సెంటర్లుచాలా ఆకర్షణీ యంగా కనిపిస్తున్నాయి. కానీ ఈసారి నా స్పేస్ లేజర్లు పనిచేయలేదని నేను అనుకుంటున్నాను’ అని పేర్కొన్నారు.

చెన్నైలో సుప్రీం కోర్టు బెంచ్ ఏర్పాటు చేయండి

ప్రధాని మోడీకి సీఎం విజయ్ లేఖ

చెన్నై, నవంబరు 4: సుప్రీంకోర్టు ఢిల్లీలో ఉండటం వల్ల దక్షిణాది రాష్ట్రాల నుంచి కక్షిదారులు ప్రతీసారీ హస్తినకు వెళ్లాల్సి రావడం ఇబ్బందిగా మారిందని సీఎం విజయ్ ప్రధాని మోడీ దృష్టికి తెచ్చారు. కాబట్టి చెన్నైలో సుప్రీంకోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ విజయ్ ప్రధాని మోదీకి ఓ లేఖ రాశారు. ఇది తమిళనాడు యొక్క దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్ అని ఇందులో గుర్తు చేశారు. దీన్ని మొదటిసారిగా 1980లో లేవనెత్తారని విజయ్ తన లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్130ను ఈ సం దర్భంగా ప్రధానికి రాసిన లేఖలో విజయ్ ప్రస్తావించారు.

వలసజీవులందరూ వచ్చేయండి: బెంగాల్ సిఎం సువేందు

కోల్‌కత్తా, నవంబరు 4: పొట్టకూటి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన కార్మికులు తిరిగి రావాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి పిలుపునిచ్చారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అమలవుతున్న వీబీ జీ రామ్ జీ పథకం కింద కార్మికులందరికీ 125 రోజుల పాటు కచ్చితంగా ఉపాధి కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పుడు వీబీ జీ రామ్ జీ పథకం అమలవుతోంది. దీని కింద కార్మికులకు కచ్చితంగా ఉపాధి కల్పిస్తాం. కాబట్టి ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన కార్మికులంతా తిరిగి బెంగాల్‌కు రండి. సొంత రాష్ట్రంలో పని చేసుకుంటూ కుటుంబంతో కలిసి ఉండండి అంటూ సువేందు అధికారి పేర్కొన్నారు. బుధవారం పంచాయతీ శాఖ సమావేశానికి హాజరైన ఆయన వలస కార్మికుల కోసం ఈ పిలుపునిచ్చారు.

హోటల్ ప్రాపర్టీ ఫైరింగ్‌కేసులో నిందితుడి ఎన్‌కౌంటర్

గువాహతి, నవంబరు 4: అస్సాంలోని గౌహతిలోని ఓ హోటల్ ప్రాపర్టీ విషయంలో జరిగిన ఫైరింగ్ ఘటనలో అయిదుగురు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. అయితే ఆ కేసులో ప్రధాన నిందితుడు ఒకరు పోలీసుల చెర నుంచి పారిపోయే ప్రయత్నం చేశాడు. ఆ సమయంలో జరిగిన కాల్పుల్లో ప్రధాన నిందితుడు హతమైనట్లు పోలీసులు చెప్పారు. కస్టడీ నుంచి తప్పించుకునే ప్రయత్నం చేసిన నిందితుడిని కాల్చినట్లు పోలీసులు వెల్లడించారు. తెల్లవారుజామున 3.10 నిమిషాలకు గౌరిసాగర్ వద్ద ఎన్‌కౌంటర్ జరిగింది. మరో కేసులో శివసాగర్ జిల్లాకు అతన్ని తీసుకువెళ్తున్న క్రమంలో ఈ ఘటన జరిగినట్లు ఎస్పీ పాపోరి చేతియా తెలిపారు.

సంక్షేమ పథకాలకు ఇకపై ఓటరు కార్డు లింకు

సర్ ఓట్ల తొలగింపువేళ కేంద్రం కొత్త నిర్ణయం?



న్యూఢిల్లీ, నవంబరు 4: ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సమీక్షపై ఇప్పటికే దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్న వేళ కేంద్రంలోని మోదీ సర్కార్ చర్యలు ప్రజల్లో ఆందోళనలను రేకెత్తిస్తున్నాయి. సర్ ప్రక్రియ ద్వారా అక్రమంగా లక్షలాది ఓట్లను తొలగిస్తున్నారని ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న క్రమంలో సంక్షేమ పథకాలకు ఓటర్ ఐడీని ముడిపెట్టే దిశగా కేంద్రం అడుగులు వేస్తుండటం గుబులు రేపుతున్నది. ఇప్పటివరకు అన్ని పథకాలకు ఆధార్ కార్డునే ప్రామాణికంగా తీసుకుంటుండగా, ఇకపై ఆధార్‌కు బదులుగా ఓటరు కార్డునే ఆధారంగా తీసుకోవాలని కేంద్రం భావిస్తున్నది. కేంద్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ (లలన్ సింగ్) ఇటీవల చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. పంచాయతీరాజ్ శాఖ పథకాల ప్రయోజనాలు పొందేందుకు ఆధార్ కాదు ఓటరు కార్డే ఇక ఆధారం అంటూ ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సంఘం పనితీరు, ఓటర్ల జాబితాల సవరణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 2 నుంచి దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల గుర్తింపునకు ఓటరు కార్డును ప్రామాణికంగా తీసుకోవాలన్న కేంద్ర మంత్రి ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. పంచాయతీ రాజ్ పథకాల కింద ప్రభుత్వ ప్రయోజనాలు పొందేందుకు ఆధార్‌కార్డుకు బదులుగా ఓటరు గుర్తింపు కార్డును ప్రామాణికంగా తీసుకోనున్నట్టు కేంద్ర మంత్రి లలన్ సింగ్ ప్రకటించారు. లబ్ధిదారులు తమ ఓటరు గుర్తింపు కార్డు నంబర్‌తో పాటు బయోమెట్రిక్ వివరాలను సమర్పించాల్సిఉంటుందని తెలిపారు. జన్ యోజన అభియాన్‌పై నిర్వహించిన జాతీయ స్థాయి వర్క్‌షాప్‌లో ఆయన ఈ ప్రకటన చేశారు. అయితే ఈ విధానం ద్వారా ఏయే పథకాల ప్రయోజనాలు లేదా చెల్లింపులు అందిస్తారన్న విషయాన్ని మంత్రి స్పష్టంగా వెల్లడించలేదు. సర్ ప్రక్రియలో ఓటు కోల్పోయిన వారికి పలు బీజేపీ పాలిత రాష్ట్రాలు సంక్షేమ పథకాలను నిలిపివేస్తున్నట్టు ప్రకటించాయి. సువేందు అధికారి నేతృత్వంలో బెంగాల్ బీజేపీ సర్కార్ రేషన్ కార్డుదారుల వివరాలను సవరించిన ఓటర్ల జాబితాతో సరిపోల్చే ప్రక్రియను చేపట్టింది. అలాగే మహిళలకు నగదుసాయం పథకం లబ్ధిదారుల అర్హతను తిరిగి పరిశీలించాలని నిర్ణయించింది. మరోవైపు బీజేపీ పాలిత బీహార్‌లోనూ ఓటరు జాబితా నుంచి పేర్లు తొలగించిన వారికి రేషన్, ఇతర సంక్షేమ పథకాలు అందవని సీఎం సమ్రాట్ చౌదరి ప్రకటించారు.

సిఇసి, ఇసిలకు రక్షణ నిబంధనపై విచారణ షురూ

న్యూఢిల్లీ, నవంబరు 4: ముఖ్య ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్లకి వారి అధికారిక విధుల నిర్వహణలో తీసుకునే నిర్ణయాలు, చేసిన పనులపై సివిల్, క్రిమినల్ విచారణల నుంచి జీవితకాల రక్షణ కల్పించే చట్టపరమైన నిబంధనపై భారత సుప్రీంకోర్టు బుధవారం విచారణ ప్రారంభించింది. ముఖ్య ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల చట్టం 2023లోని సెక్షన్ 16 రాజ్యాంగ బద్ధతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను స్వీకరించిన చీఫ్ జస్టిస్ ధర్మాసనం దీనిపై స్పందించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వంతో పాటు భారత ఎన్నికల సంఘానికి కూడా నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది. అయితే, 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ కొత్త చట్టంలోని సెక్షన్ 16 ప్రకారం బాధ్యతల్లో ఉన్న, పదవీ విరమణ పొందిన సీఈసీ, ఇతర ఎన్నికల కమిషనర్లు తమ అధికారిక విధుల నిర్వహణలో చేసిన ఏ చర్యపైనా ఎలాంటి సివిల్, క్రిమినల్ న్యాయ స్థానాల్లో విచారణ జరపడానికి వీల్లేదు. ఈ క్రమంలోనే రాజ్యాంగంలోని ఆర్టికల్14 ప్రకారం చట్టం ముందు అందరూ సమానులే అనే ప్రాథమిక సూత్రానికి ఈ నిబంధన విరుద్ధంగా ఉందనేది పిటిషనర్ల ప్రధానంగా వాదిస్తున్నారు. భారతదేశంలో రాష్ట్రపతులు, గవర్నర్లు, న్యాయమూర్తులకు సైతం పరిమితంగా, పదవీకాలంలో మాత్రమే రక్షణలు ఉంటాయని, కానీ ఎన్నికల కమిషనర్లకు నిరవధికంగా జీవితకాలం విచారణ నుంచి మినహాయింపు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధమని పిటిషన్లలో పేర్కొన్నారు. వ్యవస్థాగత స్వతంత్రత పేరుతో ఈ స్థాయిలో రక్షణ కల్పించడం వల్ల జవాబుదారీతనం లోపిస్తుందని పిటిషనర్లు అత్యున్నత న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పటిషనర్ల అభ్యంతరాలను పరిశీలించిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం, భారత ఎన్నికల సంఘం తమ కౌంటర్ అఫిడవిట్లను దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

ఉత్తమ సిఎంగా యోగి ఆదిత్యనాథ్

టాప్‌టెన్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు

న్యూఢిల్లీ, నవంబరు 4: దేశవ్యాప్తంగా వేర్వేరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల పనితీరుపై నిర్వహించిన సర్వే ఫలితాలు వెల్లడయ్యాయి. వారి పాలనా సమర్థత, పారదర్శకత, నాయకత్వ ప్రతిభ, ప్రజాదరణ ఆధారంగా దీన్ని రూపొందించారు. టాప్ 15 ముఖ్యమంత్రుల ర్యాంకులను విడుదల చేశారు. ఈ బెస్ట్ సీఎం సర్వేను ఫేమ్ ఇండియా మేగజైన్, ఏషియా పోస్ట్ సంయుక్తంగా నిర్వహించాయి. ఆయా ముఖ్యమంత్రుల పనితీరు ఆధారంగా పాయింట్లు, ర్యాంకులు కేటాయించాయి. ఈ సర్వేలో మొత్తం 15 మంది ముఖ్యమంత్రులను ఎంపిక చేశారు. మొదటి 10 మందికి ది బెస్ట్ సీఎం హోదా ఇచ్చారు. చివరి అయిదు స్థానాల్లో వారికి ముఖ్యమంత్రి పంచరత్న అనే గుర్తింపు నిచ్చారు. మొత్తం 1,000 పాయింట్ల ఆధారంగా సాగిన సర్వే ఇది. తొలి మూడు స్థానాల్లో కూడా బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులే ఉండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి ఈ జాబితాలో ఉన్నారు. ఉత్తమ ర్యాంకులతో టాప్ 10లో చోటు దక్కించుకున్నారు. ది బెస్ట్ సీఎం జాబితాలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ టాప్ లో ఉన్నారు. ఆయన పనితీరుకు మొత్తం 897 మార్కులు పడ్డాయి. అత్యుత్తమ ముఖ్యమంత్రిగా ఆయన అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీ 881 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచారు. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ 874 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచారు. ఈ ముగ్గురూ బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులే. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ 856 పాయింట్లతో నాలుగో స్థానంలో కొనసాగుతున్నారు. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ 844 పాయింట్లతో అయిదో స్థానంలో నిలిచారు. ఏపీ చంద్రబాబు 842 పాయింట్లతో ఆరో ర్యాంకు సాధించారు. సిక్కిం సీఎం ప్రేమ్ సింగ్ తమాంగ్ 838 పాయింట్లతో ఏడో స్థానంలో ఉండగా, రేవంత్ రెడ్డి 827 పాయింట్లతో ఎనిమిదో ర్యాంకును దక్కించుకున్నారు. మధ్యప్రదేశ్, మేఘాలయా ముఖ్యమంత్రులు మోహన్ యాదవ్ 803, కాన్రాడ్ సంగ్మా 802 పాయింట్లతో వరుసగా తొమ్మిది, 10 స్థానాల్లో నిలిచారు. ముఖ్యమంత్రి పంచరత్న కేటగిరీ అంటే చివరి అయిదుమందిలో దేవేంద్ర ఫడ్నవీస్ (మహారాష్ట్ర) 788, రేఖా గుప్తా (ఢిల్లీ) 768, ఒమర్ అబ్దుల్లా (జమ్మూకాశ్మీర్) 766, భూపేంద్ర పటేల్ (గుజరాత్) 760, భజన్ లాల్ శర్మ (రాజస్థాన్) 746 ఉన్నారు. ఈ సర్వేను ఏషియా పోస్ట్ సంస్థతో కలిసి ఫేమ్ ఇండియా దాదాపు మూడు నుంచి నాలుగు నెలల పాటు నిర్వహించింది. మూడు దశల్లో సర్వే సాగింది. మొదటి దశలో సోషల్ మీడియా, వార్తల్లో లభించిన ప్రజా స్పందనను విశ్లేషించారు. రెండో దశలో సమాజంలోని వివిధ రకాల మేధావులు, ప్రముఖుల అభిప్రాయాలను సేకరించగా, మూడో దశలో క్షేత్రస్థాయిలో ప్రజలతో నేరుగా మాట్లాడి వారి అనుభవాలు, అభిప్రాయాలను తెలుసుకుని తుది సమాచారాన్ని క్రోడీకరించారు.

100కుపైగా కేసుల్లో లగ్జరీవాచ్‌లు సాక్ష్యాలు మాయం

ఎర్నాకుళం జిల్లాకోర్టు సీరియస్

ఎర్నాకుళం, నవంబరు 4: సుమారు వం దకుపైగా కేసులకు సంబంధించిన లగ్జరీ వాచ్‌లు, ఇతర సాక్ష్యాధారాలు కోర్టు స్ట్రాంగ్ రూమ్ నుంచి మాయ మయ్యాయి. కోర్టు కస్టడీలో ఉన్న విలువైన వస్తువులు కనిపించకపోవడంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు కేరళలోని ఎర్నాకులం జిల్లా కోర్టులో ఈ సంఘటన జరిగింది. ఒక కేసుపై విచారణ ముగిసిన తర్వాత కోర్టు కస్టడీలో ఉన్న రూ. 1.90 లక్షల విలువైన లగ్జరీ రాడో వాచ్‌ను తిరిగి తీసుకునేందుకు ఒక వ్యక్తి కోర్టును ఆశ్రయించారు. కోర్టు అధికారులు ఆ వాచ్ కోసం స్ట్రాంగ్ రూమ్‌లో వెతికారు. అయితే అది కనిపించలేదు. కోర్టు అధికారుల ఆడి ట్లో షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. మరో 123 కేసులకు సంబం ధించిన ఖరీదైన వస్తువులు, ఇతర సాక్ష్యాధారాలు కూడా మాయమయ్యాయి. కనిపించని కస్టడీలోని వస్తువుల్లో ఎక్కువగా వివిధ బ్రాండ్లకు చెందిన లగ్జరీ, ఖరీదైన వాచీలు ఉన్నాయి. ఈ విషయం బయటపడటంతో జ్యుడీషియల్ కస్టడీలో ఉంచిన సామాన్ల భద్రత, జవాబుదారీతనంపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమయ్యాయి. మరోవైపు కోర్టు జూనియర్ సూపరింటెండెంట్ దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో ఎర్నాకులం పోలీసులు కేసు నమోదు చేశారు. కోర్టు కస్టడీలోని విలువైన వాచ్‌లు, సాక్ష్యాధారాలైన ఇతర వస్తువులు ఎలా మాయమయ్యాయి అన్నది దర్యాప్తు చేస్తున్నారు. కోర్టు స్ట్రాంగ్ రూముకు బాధ్యత వహించే ఉద్యోగి, కోర్టు సిబ్బందిని ప్రశ్నించనున్నారు.

సంక్షిప్త వార్తలు

రైలుప్రమాదంపై స్పెయిన్ రైల్వే మంత్రి రాజీనామా

మాడ్రిడ్, నవంబరు 4: స్పెయిన్‌లో వరుస రైలు ప్రమాదాలు తీవ్ర కలకలం సృష్టిస్తున్నాయి. ఇటీవల జరిగిన ఘోర హైస్పీడ్ రైలు ప్రమాదంలో 69 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనకు బాధ్యత వహిస్తూ ఆ దేశ రవాణా మంత్రి ఆస్కార్ పుయెంటె తన పదవికి రాజీనామా చేశారు. ప్రమాదం జరిగిన ఆరు రోజుల తర్వాత మంగళవారం ఆయన ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. పార్లమెంట్‌లో పలువురు సభ్యుల ప్రశ్నలకు గంటల తరబడి సమాధానాలు ఇచ్చిన అనంతరం తన రాజీనామా విషయాన్ని వెల్లడించారు.

నేడు ఫ్రీడమ్ పార్క్‌లో విపక్ష కూటమి నిరసన ప్రదర్శన

బెంగళూరు, నవంబరు 4: ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి మరోసారి ఉద్యమానికి సిద్ధమవుతుంది. ఇన్నాళ్లు దేశ రాజధాని ఢిల్లీకి పరిమితమైన నిరసనల్ని ఇప్పుడు రాష్ట్రాల్లో కూడా విస్తరించేందుకు ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగా గురువారం బెంగళూర్‌లోని ఫ్రీడమ్ పార్క్‌లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రతిపక్ష కూటమి నేతలు ప్రకటించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కూడా వారు డిమాండ్ చేస్తున్నారు.

సరిహద్దుల్లో రైల్వేట్రాక్‌పై బాంబు పేలుడు

సూరత్‌గఢ్, నవంబరు 4: రాజస్థాన్‌లో ఉగ్రకుట్ర భగ్నమైనట్లు తెలుస్తోంది. శ్రీగంగానగర్ జిల్లాలో రైలును పేల్చేందుకు ప్లాన్ చేసినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అనూప్‌గఢ్-సూరత్‌గఢ్ రైల్వే మార్గంలో మంగళవారం భారీపేలుడు సంభవించింది. ఈ ఘటనలో రైల్వే పట్టాల కింద ఉన్న రెండు నుంచి మూడు సిమెంట్ స్లీపర్ పిల్లర్లు దెబ్బతిన్నాయి. అనూప్‌గఢ్ నుంచి బటిండాకు వెళ్తున్న రైలు ఆ ప్రాంతాన్ని దాటిన కొద్దిసేపటికే ఈ పేలుడు సంభవించడంతో పెను ప్రమాదం తప్పినట్లు తెలుస్తోంది.

అత్తింటి వేధింపులకు ఐటి కోడలు అనుమానాస్పద మృతి

పుణె, నవంబరు 4: మహారాష్ట్రలోని పుణెలో 34ఏళ్ల మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెం దింది. ఓ అపార్ట్మెంట్‌లో ఉరివేసుకున్న స్థితిలో ఆమె కనిపించింది. పెళ్లయినప్పటి నుంచి అత్తింటి వారి వేధింపులు కారణంగానే తమ కుమార్తె ఆత్మహత్య చేసుకుందని తల్లిదండ్రులు ఆరోపిస్తు న్నారు. ప్రతీ దీపావళికి 10 తులాల బంగారం కట్నంగా ఇవ్వాలని వేధిస్తున్నారని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనలో ఆత్మహత్యకు ప్రేరేపించారనే ఆరోపణల నేపథ్యంలో ఆమె భర్తను పోలీసులు అరెస్ట్ చేశారు. మృతురాలిని పాయల్ జాంబ్రే పాటిల్‌గా గుర్తించారు. ఆమె గతంలో ఐటీ ఉద్యోగినిగా పనిచేసేవారని, తర్వాత ఉద్యోగం మానేశారని పోలీసులు తెలిపారు. ఆమెకు అక్షయ్ జాంబ్రే పాటిల్‌తో వివాహమైంది. ఈ ఇద్దరికి ఒక కుమార్తె ఉన్నారు.

నియంతలకు కాలం చెల్లిందని చెప్పిన తీర్పులు: సిజెపి నేతలు

న్యూఢిల్లీ, నవంబరు 4: అమెరికాలో జరుగుతున్న మధ్యంతర ఎన్నికల్లో ట్రంప్ పార్టీ రిపబ్లికన్లను కాదని జనం డెమోక్రాట్లను గెలిపిస్తుండటం, అంతకు ముందు ఇజ్రాయెల్‌లో బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వ ఏర్పాటుకు తగిన మెజార్టీ సాధించడంలో విఫలం కావడం వంటి పరిణామాలు అంతర్జాతీయంగా మార్పుకు సంకేతాలుగా నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో పలువురు నాయకులకు తగులుతున్న ఎదురుదెబ్బలపై కాక్రోచ్ జనతా పార్టీ కీలక విశ్లేషణ చేసింది. ఆ పార్టీ నేతలు అభిజీత్ దిప్కే, సౌరవ్‌దాస్ ఈ మేరకు ఎక్స్‌లో వేర్వేరు ట్వీట్లు చేశారు. ఒక శక్తివంతమైన నాయకుడు తమ సమస్యలన్నింటినీ పరిష్కరించగలడని ప్రజలను నమ్మించారని సీజేపీ జాతీయ కన్వీనర్ అభిజీత్ దిప్కేతెలిపారు. మరో సీజేపీ నేత సౌరవ్ దాస్ సైతం తాజా పరిణామాలపై స్పందించారు. నిరంకుశ ధోరణి కలిగిన ట్రంప్ పార్టీ, అమెరికా ప్రతినిధుల సభ (హౌస్), సెనేట్ రెండింటిపై తన పట్టును కోల్పోయిందని, ప్రపంచవ్యాప్తంగా నియంతలుగా మారాలని ఆశించే వారికి ఇది చాలా కష్టకాలంలా కనిపిస్తోందన్నారు.

ఎపిలో మరో మూడు రోజులు భారీ వర్షాలు

- నదులకు భారీగా వరద నీరు చేరే అవకాశం

విజయవాడ,నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీలో మురసు తీరం దాటినప్పటికి మరో మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.భారీ వర్షాలతో పాటు నదులకు భారీగా వరద నీరు చేరుతుంది.లోతట్టు ప్రాంతాల ముంపు అవకాశం ఉందని హెచ్చరించింది. బుధవారం సాయంత్రం 6 గంటల నాటికి ఏలూరు జిల్లా బయ్యనగూడెంలో అత్యధికంగా 182.5 మి.మీ, జీలుగుమిల్లిలో 139.63 మి.మీ., పి.నారాయణపురంలో 128.75 మి.మీ, కాకినాడ జిల్లా ఆర్యవటంలో 126.25 మి.మీ., పెదపూడిలో 123.69 మి.మీ., ఏలూరు జిల్లా నూతిరామన్నపాలెంలో 122.0 మి.మీ, కాకినాడ జిల్లా కాజులూరులో 121.08 మి.మీ. కరపలో 120.25 మి.మీ, వేళంగిలో 114.01 మి.మీ, జి.మామిడలో 112.75 మి.మీ వర్షపాతం రికార్డయ్యాందని తెలిపారు. గురువారం విజయనగరం, మన్యం, అల్లూరి, పోలవరం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, మార్కాపురం, ప్రకాశం, నంద్యాల, కడప, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏఎండీ, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్ వెల్లడించారు. భారీ వర్షాలతో వచ్చే ఆకస్మిక వరదల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, కాలువలు, మునిగిపోయిన కాజ్‌వేలు దాటే ప్రయత్నం చేయరాదన్నారు.

దెబ్బతిన్న రహదారుల పునరుద్ధరణకు చర్యలు

- ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

విజయవాడ,నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి: మురసు తుపాను దెబ్బకు దెబ్బతిన్న రహదారుల పునరుద్ధరణను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా 163 కిలోమీటర్ల మేర ప్రధాన జిల్లా, రాష్ట్ర రహదారులు దెబ్బతిన్నాయని తెలిపారు. రెండు చోట్ల స్కౌర్స్, నాలుగు చోట్ల రోడ్డు కోతలు, 5 కల్వర్టు పనులకు నష్టం వాటిల్లినట్లు గుర్తించామని అన్నారు. 201 చెట్లు నేలకూలగా వాటిని పూర్తిగా తొలగించినట్లు వెల్లడించారు. 73 ప్రాంతాల్లో ట్రాఫిక్‌కు అంతరాయాలు ఏర్పడగా ఇప్పటికే 34 చోట్ల రాకపోకలను పునరుద్ధరించామని చెప్పారు. నెల్లూరు జిల్లాలో 66.600 కిలోమీటర్లు, పశ్చిమగోదావరిలో 38.572 కిలోమీటర్లు, ప్రకాశంలో 3.600 కిలోమీటర్లు, పల్నాడులో 1.386 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని మంత్రి వివరించారు. తాత్కాలిక మరమ్మతులకు రూ.16.66 కోట్లు, శాశ్వత మర మ్మతులకు రూ.126.70 కోట్లు మొత్తం రూ.143.36 కోట్ల నిధులు అవసం˘మని అంచనా వేసినట్లు తెలిపారు. తుపాను ప్రభావం పూర్తిగా తగ్గేవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపడుతూ ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన యంత్రాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచి ప్రజలకు రవాణా ఇబ్బందులు లేకుండా పునరుద్ధరణ పనుల్లో జాప్యం చేయవద్దని స్పష్టం చేశారు.

వరద సహాయం కోసం మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్

విజయవాడ, నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:వర్షాలు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అత్యవస సహాయం కోసం మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నంబరు 9552300009 కు సంప్రదించాలని కోరిన ఆర్టీజీఎస్ అధికారులు అత్యవసర సాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ల హెల్ప్ లైన్లు ఏర్పాటు చేసారు. ప్రజలు టోల్ ఫ్రీ నంబర్లు 112 + 1070 + 18004250101 ఉపయోగించుకోవాలని కోరిన అధికారులు తమ ప్రాంతాల్లో నీళ్ల నిలిచినా, విద్యుత్తు సరఫరా ఆగిపోయినా, చెట్లు కూలిపోయినా, రహదారులు తెగిపోయినా, మంచినీళ్లు, ఆహారం తదితర ఎలాంటి సమస్యలున్నా మనమిత్రలో షేర్ చేయాలన ఆర్టీజీఎస్ అధికారులు కోరారు.ప్రజలు షేర్ చేసిన సమస్యను తక్షణం ఆ ప్రాంతంలో సంబంధిత అధికారికి చేరవేసి వెంటనే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్టీజీఎస్ అధికారులు తెలిపారు

సిఎం సహాయ నిధికి కోటి విరాళం ఇచ్చిన విట్ సంస్థ..

అమరావతి, నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి: ముఖ్యమంత్రి సహాయ నిధికి అమరావతిలోని వెల్లూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రూ. 1 కోటి విరాళాన్ని అందజేసింది. ఆ సంస్థ ఛైర్మన్ జి.విశ్వనాథన్ సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి విరాళాన్ని అందజేశారు. అర్నబ్, మురసు తుఫాన్ల ప్రభావంతో ఏపీ తీవ్రంగా నష్ట పోయిందని... తుపాను బాధితులకు సహకారం అందించేలా వెల్లూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఈ విరాళాన్ని అందిస్తున్నట్టు వివరించారు. విరాళం ఇచ్చిన విట్ ప్రతినిధులను సీఎం చంద్రబాబు అభినందించారు.

కోస్తాంధ్ర మీదుగా వాయుగుండం

- బలహీనపడి స్పష్టమైన అల్పపీడనంగా మారే అవకాశం
- కోస్తాంధ్ర,పల్నాడు,ఉభయకృష్ణా వర్షాలు ముంచెత్తున్నాయి.భారీ వర్షాలకు వాగులు,వంకలు పొంగుతున్నాయి.
- భారీ వర్షాలకు ఎన్టీఆర్‌జిల్లాలో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.

విజయవాడ,నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి: తీరప్రాంత ఆంధ్రప్రదేశ్, తూర్పు తెలంగాణ మీదుగా వాయుగుండం గంటకు 6 కి.మీ వేగంతో ఉత్తర దిశగా కదులుతోంది. ప్రస్తుతం ఖమ్మంకు నైరుతి దిశలో 10 కి.మీ., నందిగామకు ఉత్తరవాయవ్య దిశలో 50 కి.మీ., విజయవాడకు వాయవ్య దిశలో 90 కి.మీ., పల్నాడు జిల్లా రెంటచింతలకు 90 కి.మీ., నల్గొండకు తూర్పు ఈశాన్య దిశలో 90 కి.మీ., భద్రాచలానికి పశ్చిమ నైరుతి దిశలో 100 కి.మీ. దూరంలో కేంద్రీకృతమైంది. కొన్ని గంటల్లో బలహీనపడి స్పష్టమైన అల్పపీడనంగా మారే అవకాశం ఉంది. మురసు తుఫాను ప్రభావంతో ఏపీ కోస్తాంధ్ర,పల్నాడు,ఉభయకృష్ణా వర్షాలు ముంచెత్తున్నాయి.భారీ వర్షాలకు వాగులు,వంకలు పొంగుతున్నాయి.చెరువులు అలుగు బారుతున్నాయి.భారీ వర్షాలకు ఎన్టీఆర్‌జిల్లాలో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పలు చోట్ల వరద నీరు రోడ్లపైకి వచ్చింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం దాములూరు కూడలి వద్ద వైరా నది ఉధృతంగా మారింది. కూడలి పల్లంపల్లి కాజ్‌వే మీదుగా ప్రవహించడంతో వీర్లపాడు నందిగామ మండలాల్లోని పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గంపలగూడెం మండలంలోని వినగడప - తోటమూల గ్రామాల మధ్య ఉన్న కట్టలేరు ఉధృతంగా మారింది. దీంతో 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మంగళవారం రాత్రి తహసీల్దార్ రాజకుమారి వరద ఉధృతిని పరిశీలించారు.గాలి వానలకు గంపలగూడెం మండలం అనుమల్లంకలో వరిపైరు నేలవాలింది. దీంతో రైతులు లబోదిబో మంటున్నారు. జిల్లాలోని వాగులు ఉధృతంగా మారడంతో తిరువూరు మండలం లక్ష్మీపురం మల్లెల రహదారిపై భారీగా నీరు చేరింది. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.స్తంభించిన రాకపోకలు: మరోవైపు మురసు తుపాను ప్రభావంతో గుంటూరు జిల్లా పెదనందిపాడు సమీపంలో నల్లమడ వాగు తీవ్ర రూపం దాల్చింది. నల్లమడ వాగు, నక్కవాగుకు గండ్లు పడ్డాయి. పెదనందిపాడు, నాగులపాడు గ్రామాలతో పాటు కాకుమాను మండలం కొమ్మూరు, గార్లపాడు గ్రామాలను వరద నీరు చుట్టు ముట్టింది. పెదనందిపాడు నుంచి కొమ్మూరుకు వెళ్లే బాపట్ల ప్రధాన రహదారిపై నుంచి వరద నీరు పొంగి ప్రవహిస్తోంది. దీంతో ఆయా గ్రామాలకు రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. నల్లమడ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. కట్టలకు అంచుల వరకు వాగు నీరు చేరడంతో ప్రజలు భయాందోళనలు ఉన్నారు. పెదనందిపాడు నుంచి గుంటూరు, పర్చూరు వెళ్లే ప్రధాన రహదారులకు రాకపోకలు ఆగిపోయాయి. కొమ్మూరు నుంచి గార్లపాడు వెళ్లే రహదారి పై నుంచి భారీ నీరు ప్రవహిస్తోంది. రహదారులు కోతకు గురయ్యాయి. బాపట్ల జిల్లా చెరుకూరు వైపు నల్లమడ వాగు నీరు ప్రవహిస్తోంది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో మురసు తుపాను బీభత్సం సృష్టిస్తోంది. అమలాపురం పట్టణంలో రికార్డు స్థాయిలో 20.3 సెంటీమీటర్ల భారీ వర్షపాతం నమోదైంది. ఈ కుండపోత వర్షాలకు పట్టణంలోని రహదారులు, కాలనీలు, లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ప్రజలు ఇళ్ల నుంచి అడుగు బయటపెట్టలేని వాతావరణం నెలకొంది. భారీ గాలుల ధాటికి పలుచోట్ల భారీ వృక్షాలు రోడ్లపై కుప్పకూలాయి. దీంతో అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.తుపాను వర్షాలు రైతుల పాలిట శాపంగా మారాయి. కోనసీమ జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వేలాది ఎకరాల్లో వరి పొలాలు నీట మునిగాయి. ఎంతో కష్టపడి సాగు చేసిన ఖరీఫ్ వరి పంట ప్రస్తుతం చేతికొచ్చే దశలో ఉంది. కోతలకు సిద్ధంగా ఉన్న తరుణంలో అకాల వర్షం రైతుల ఆశలపై నీళ్లు చల్లింది. పొలాల్లో మోకాల్లోతు నీరు నిలవడంతో పంట కుళ్లిపోయే ప్రమాదం ఉందని రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కనీస పెట్టుబడి కూడా తిరిగి రాదేమోనని అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

తెగిన పెద్దవాగు రింగుబండ్

పెద్దవాగు ఉధృతికి ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం బిక్కుబిక్కుమంటోంది. తెలంగాణలోని అశ్వారావుపేట వద్ద పెద్దవాగు రింగుబండ్ తెగిపోవడంతో వేలేరుపాడు మండలంలోని పలు గ్రామాలు ముప్పును ఎదుర్కొంటున్నాయి. వేలేరుపాడు, కమ్మరిగూడెం, ఒంటిబండ, కోయమాదారం, కొత్తపుచీరాల, పాతపుచీరాల, అల్లూరి నగర్, సొండిగొల్లగూడెం, వసంతవాడ, గుళ్లవాయి గ్రామాల్లోని ప్రజలను అత్యవసరంగా పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. గర్భిణీలు, వయోవృద్ధులు, పిల్లలు, దివ్యాంగులను సురక్షిత ప్రాంతాలకు చేర్చాలని సూచించారు. కాజ్‌వేలు, కల్వర్టులు, వాగుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రాణ, ఆస్థి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని మండల స్థాయి అధికారులు, సిబ్బందికి కలెక్టర్ నిర్దేశించారు. మురసు తుపాను ప్రభావంతో ఏలూరు ఏజెన్సీలో కురుస్తున్న వర్షాలకు కొండవాగులు పొంగిపొర్లుతున్నాయి. కొయ్యలగూడెం మండలం కన్నాపురం శివారులో కాజ్‌వే పైనుంచి తూర్పు, పడమర కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పట్టేన్నపాలెం వద్ద జల్లేరువాగు కాజ్‌వే పై నుంచి ప్రవహిస్తోంది. పెద్దవాగు వరద ఉధృతి కారణంగా గుల్లవాయి కూడలి, అల్లూరి నగర్‌లోని పొడిచిల వాగు, ఇప్పలగుంపు సమీపంలోని తోగువాగులు పొంగిపొర్లుతున్నాయి. రహదారులపై రాకపోకలు స్తంభించాయి. జంగారెడ్డిగూడెంలోని ప్రభుత్వ కళాశాల రోడ్లో ఉంటున్న సంచార జాతులు తుపాను కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. వరద నీరు వారి గుడారాల్లోకి చేరడంతో చిన్నపిల్లలతో అవస్థలు పడుతున్నారు. జంగారెడ్డిగూడెం మండలం కొంగువారిగూడెం ఎర్రకాల జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది.

ఏలేరు రిజర్వాయర్‌లో పెరుగుతున్న నీటిమట్టం

ఏలేరు రిజర్వాయర్‌లో నీటిమట్టం పెరుగుతోంది. ఏలేరు రిజర్వాయర్‌లో గరిష్ఠస్థాయికి చేరువలో నీటినిల్వలు ఉన్నాయి. 24.11 టీఎంసీల పూర్తి సామర్థ్యానికిగాను ప్రస్తుతం 21.10 టీఎంసీల వద్ద నీరు ఉంది. రిజర్వాయర్‌లోకి 5,500 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. రిజర్వాయర్ నిండే కొద్దీ ఇన్‌ఫ్లోకు సమానంగా ఔట్‌ఫ్లో విడుదలకు చర్యలు చేపట్టారు. వరద ప్రభావిత ప్రాంతాల మండలాల్లో హై అలర్ట్ జారీ చేశారు. కిర్లంపూడి, జగ్గంపేట, పెద్దాపురం మండలాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాకినాడ రూరల్, గొల్లప్రోలు మండలాలకు వరద హెచ్చరికలు జారీ చేశారు. పిఠాపురం, యు.కొత్తపల్లి, తొండంగి మండలాల్లోనూ హై అలర్ట్ జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచించారు.

చెరువులను తలపిస్తున్న రహదారులు

తుపాను ప్రభావంతో బుట్టాయగూడెం మండలంలో రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. అలివేరు వద్ద ఉన్న గుబ్బల మంగమ్మ జల్లేరు జలాశయంలోకి ఎగువ నుంచి భారీగా వరద వచ్చి చేరుతుంది. జలాశయం నీటిమట్టం 217.80 మీటర్ల సామర్థ్యానికి గానసూ నేడు(బుధవారం) ఉదయానికి 216.60 మీటర్లకు చేరుకున్నట్లు జలవనరుల శాఖ ఏఈఈ సురేశ్ తెలిపారు. బుట్టాయగూడెం కేఆర్ పురం మార్గంలో కన్నాపురం తూర్పు కాలువ రహదారిపై నుంచి పొంగి ప్రవహిస్తుంది. వేరుమద్దిగూడెం వద్ద కోడే కాలువ వాగు పొంగడం రాకపోకలు నిలిచిపోయాయి. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బుట్టాయగూడెం ఎంపీడీవో కార్యాలయం వద్ద సిబ్బందికి సామగ్రి పంపిణీకి తీవ్ర అవస్థలు పడ్డారు.తుపాను ప్రభావంతో బుట్టాయగూడెం మండలంలో రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. అలివేరు వద్ద ఉన్న గుబ్బల మంగమ్మ జల్లేరు జలాశయంలోకి ఎగువ నుంచి భారీగా వరద వచ్చి చేరుతుంది. జలాశయం నీటిమట్టం 217.80 మీటర్ల సామర్థ్యానికి గానసూ నేడు(బుధవారం) ఉదయానికి 216.60 మీటర్లకు చేరుకున్నట్లు జలవనరుల శాఖ ఏఈఈ సురేశ్ తెలిపారు. బుట్టాయగూడెం కేఆర్ పురం మార్గంలో కన్నాపురం తూర్పు కాలువ రహదారిపై నుంచి పొంగి ప్రవహిస్తుంది. వేరుమద్దిగూడెం వద్ద కోడే కాలువ వాగు పొంగడం రాకపోకలు నిలిచిపోయాయి. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బుట్టాయగూడెం ఎంపీడీవో కార్యాలయం వద్ద సిబ్బందికి సామగ్రి పంపిణీకి తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

తుఫాన్‌తో అహర్నిశలు శ్రమిస్తున్న విద్యుత్ యంత్రాంగం

తిరుపతి&ఉభయగోదావరి,నవంబర్4ప్రభాతవార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఇపిడిసిఎల్) పరి ధిలో ఆర్నాబ్ తుఫాను సృష్టించిన ప్రతి కూల పరిస్థితుల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు ఇతర విద్యుత్ సంస్థల అధికా రులు, సిబ్బందితో బాటు ఎస్పీడిసిఎల్ యంత్రాంగం అహర్నిశలు శ్రమిస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికు మార్ ఆదేశాలకు అనుగుణంగా పశ్చిమ గోదావరి జిల్లాలో తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను సాధ్య మై నంత త్వరగా పునరుద్ధరించేందుకు ఎస్పీ డిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి కీలక పాత్ర పోషిస్తున్నారు. జిల్లా ప్రత్యేక పర్య వేక్షకుడిగా బాధ్యతలు చేపట్టిన ఆయన, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులను సమ న్వయం చేసుకుంటూ సహాయక, పునరు ద్ధరణ చర్యలను వేగవంతం చేస్తున్నారు

క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ:

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులను నెలకొల్పేందుకు శివశంకర్ లోతేటి ప్రత్యేక దృష్టి సారించారు. రాత్రింబవళ్లు అధికారులతో సమీక్షలు జరుపుతూ, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కార చర్యలకు మార్గనిర్దేశం చేస్తున్నా రు. స్థానిక యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ విద్యుత్ సరఫరా పునరుద్ధర ణకు ప్రాధాన్యతనిస్తున్నారు. వివిధ శాఖల మధ్య సమన్వయం పెంపొందించడం ద్వారా పనుల్లో జాప్యం లేకుండా విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను వేగవం తం చేసేందుకు అవకాశం ఏర్పడుతోంది.

జోరు వానలోనూ అలుపెరగని పోరాటం: ఓవైపు ఎడతెరిపి లేని వర్షాలు మరోవైపు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ సవాలుగా మారింది. అయినప్పటికీ విద్యుత్ సిబ్బంది వెనకడుగు వేయలేదు. ప్రతికూల వాతా వరణ పరిస్థితులను ఎదుర్కొంటూ వీలైనంత త్వరగా ప్రజలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు అంకితభావంతో శ్రమిస్తున్నారు. ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తూ పునరుద్ధరణ పనుల్లో భాగస్వాముల వుతున్నారు.

ఎస్పీడిసిఎల్ నుండి 2 వేల మంది సిబ్బంది:పునరుద్ధరణ పనుల కోసం ఎస్పీడిసిఎల్ భారీ స్థాయిలో మానవ వనరులను సమీక రించింది. డైరెక్టర్, చీఫ్ జనరల్ మేనే˘జర్లు, జనరల్ మేనేజర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీ ర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో బాటు 2 వేల మందికి పైగా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది ఈ బృహత్తర కార్య(కమంలో పాలుపంచుకుంటున్నారు. సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి సైతం వారం రోజులుగా పశ్చిమగోదావరి జిల్లాలోనే ఉంటూ క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితుల్ని అంచనా వేస్తూ, అందుకు తగ్గట్టుగా అధికారులు సిబ్బందికి సూచనలు, సలహాలు ఇస్తూ పనులను వేగంగా పూర్తి చేసేందుకు తన వంతు కృషి చేస్తున్నారు.

గోపాలపురంలో వరదకు జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు వాయిదా

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, నవంబరు4,ప్రభాతవార్త:తుపాను, భారీ వర్షాలు, వరదలు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ను అతలాకుతలం చేస్తున్నాయి. బుధవారం ఒక రోజే జిల్లాలో భారీ స్థాయిలో వర్షపాతం నమోదు కాగా తూర్పుగోదావరి జిల్లాలోని పలు ప్రాంతంలో వరద నీరు ముంచెత్తింది. దీంతో గోపాలపురం మండలంలో గురువారం జరగాల్సిన జడ్పిటిసి ,18 ఎంపీటీసీల ఎన్నికలను వాయిదా వేశారు. అలాగే గురువారం జరగనున్న ఎన్నికల నిర్వహణకు వెళ్లిన అధికారయంత్రంతో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి,ఎస్పీ డి నరసింహ కిషోర్ స్వయంగా రంగంలోకి సిబ్బందిని రక్షి ంచడంలో చొరవ చూపారు.తూర్పుగోదావరి జిల్లాలో సరాసరి 127.9 సెంటిమీటర్ల వర్షపాతం నమోదు కాగా అత్యధికంగా నిడదవోలులో 197.4 సెంటిమీటర్ల వర్షపాతం నమోదయింది కాకినాడ జిల్లా కరప లో 147. 8 సెంటిమీటర్ల వర్షపాతం నమోదు న మోదయింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సరాసరి 133.8 సెంటీమీటర్లు వర్షపా తం నమోదు కాగా అమలాపురంలో అత్యధికంగా 203.2 సెంటీమీటర్లు వర్షపాతం నమోదయ్యింది దీంతో పంట పొలాలు చేపల చెరువులు కాయగూ రల తోటలు ముగ్గ బ ముంపు బారిన పడ్డాయి. మురసు తుఫాను ప్రభావంతో తూర్పుగోదావరి జిల్లాలోని గోపాలపురం మండల పరిధిలో బుధవారం ఆకస్మిక వరదలు (ఫ్లాష్ ఫ్లడ్స్) సంభవించిన నేపథ్యంలో, అక్కడ నిర్వహించాల్సి న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి బుధవారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రకృతి వైపరీత్యం కారణంగా పోలింగ్‌కు ఏర్పడిన ఇబ్బందులను, ఓటర్లు, ఎన్నికల సిబ్బంది భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. గోపాలపురం మండల పరిధిలోని ఒక జెడ్పీటీసీ స్థానంతో పాటు 18 ఎంపీటీసీ స్థానాలకు 5వ తేదీన జరగాల్సి న పోలింగ్‌ను 6వ తేదీకి వాయిదా వేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. గోపాలపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో భారీగా వర్షపు నీరు చేరడంతో ఎన్నికల విధులకు హాజరైన అధికా రులు, సిబ్బంది ముంపు నీటి లో చిక్కుకు పో యారు. సమాచారం అందుకున్న జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డి. నరసింహ కిషోర్, జాయిం ట్ కలెక్టర్ మేఘ స్వరూప్ తదితర ఉన్నతా ధికారులు వెంటనే స్పందించి మోకాళ్ల లోతు నీటిలోకి దిగి సహాయక చర్యలను పర్యవేక్షి ంచారు.లారీలు, ట్రాక్టర్లు, భారీ వాహ నాలతో పాటు ఎస్‌డీఆం˘ఎఫ్, పోలీసు బృందాలు సిబ్బందిని

పశ్చిమగోదావరిలో విద్యుత్ పునరుద్ధరణ..

- భారీ వర్షంలోనూ అధికారులు, సిబ్బంది నిర్విరామ కృషి ప్రశంసనీయం
- ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి

అమరావతి, నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి: ఆర్నబ్ తుఫాను కారణంగా ఎపిఇపిడిసిఎల్ పరిధిలోని పశ్చిమగోదావరి జిల్లాలో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని ఎపిఎస్పిడిసిఎల్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. ఆర్నబ్ తుఫాను కారణంగా ఎపిఇపిడిసిఎల్ పరిధిలోని పలు జిల్లాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పశ్చిమగోదావరి జిల్లాలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరణ పనుల పర్యవేక్షణా బాధ్యతలను ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటికి అప్పగించారు. ఈ సందర్భంగా సరఫరా పునరుద్ధరణ పనులను వేగవంతం చేసే అంశంపై విద్యుత్ శాఖ అధికారులతో సిఎండి శివశంకర్ లోతేటి బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇంధ నశాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రంలోని వివిధ విద్యుత్ సంస్థల అధికారులు, సిబ్బంది సమన్వయంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను వేగవంతం చేశా మని వివరించారు. పశ్చిమగోదావరి జిల్లాలో భారీ వర్షాలు, బలమైన గాలి కారణంగా 33కెవి సబ్ స్టేషన్లు98, 33కెవి ఫీడర్లు 67, విద్యుత్ స్తంభా లు8,859 11కెవి ఫీడర్లు475, 516 ట్రాన్స్ ఫార్మర్లు, 755 కి.మీ. మేరకు విద్యుత్ లైన్లు దెబ్బతినడంతో జిల్లాలోని 6 పట్టణాలు, 20 మం డలాల్లోని 409 గ్రామాలకు సరఫరాలో అంత రాయం ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితుల నేప థ్యంలో వినియోగదారులకు వీలైనంత తక్కువ సమయంలో విద్యుత్ సరఫరాను అందించాలనే ధ్యేయంతో భారీ వర్షాన్ని, బలమైన గాలిని సైతం లెక్కచేయకుండా అధికారులు, సిబ్బంది విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను చేపట్టడంతో త్వరితగతిన పనులను పూర్తి చేసేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. బుధవారం సాయంత్రానికి 6 పట్టణాలు, 409 గ్రామాలకూ విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్లు తెలిపారు. ఇక జిల్లాలో 17 వేల అక్వా సర్వీసులకు సరఫరాలో అంతరాయం ఏర్పడగా 14వేల సర్వీసులకు సరఫరాను పునరుద్ధరించడం జరిగిందన్నారు. మిగిలిన అక్వా సర్వీసులతోపాటు వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు కూడా ఒకట్రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో సరఫరాను పునరుద్ధరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. సరఫరాను పునరుద్ధరించేందుకు గత వారం రోజులుగా భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిర్విరామంగా కృషి చేస్తున్న అధికారులు, సిబ్బందికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఎక్కడైడా గృహ విద్యుత్ సర్వీసులకు విద్యుత్ సరఫరా లేనట్లయితే సరఫరా పునరుద్ధరణ కోసం వినియోగదారులు కంట్రోల్ రూమ్ మొబైల్ నంబరు: 9490610152కు కాల్ చేయవచ్చని తెలియజేశారు. వెంటనే సరఫరా పునరుద్ధరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు.

ప్రకాశం బ్యారేజ్‌కు భారీ వరద

విజయవాడ, నవంబర్ 4,ప్రభాతవార్తప్రతినిధి: మురసు తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలతో విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్‌కు వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో పాటు స్థానిక వాగులు, వంకలు పొంగిపొర్లుతుండటంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది.బుధవారం ఉదయం 8 గంటలకు బ్యారేజ్‌కు 71 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరింది. వచ్చిన నీటిని వచ్చినట్లుగానే దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం బ్యారేజ్‌లో నీటి మట్టం 12 అడుగుల వద్ద కొనసాగుతోంది. బ్యారేజ్ పూర్తి నిల్వ సామర్థం 3.071 టీఎంసీలు కాగా, ప్రస్తుతం పూర్తి స్థాయిలో నీరు నిల్వ ఉంది. వరద ఉధృతి పెరుగుతుండటంతో నీటిపారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యగా బ్యారేజ్‌కు ఉన్న మొత్తం 70 గేట్లను ఎత్తివేశారు. 30 గేట్లను రెండు అడుగులు, మిగిలిన 40 గేట్లను ఒక అడుగు మేర ఎత్తి వరద నీటిని దిగువకు, సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. మంగళవారం రాత్రి 9.30 గంటల నుంచే నీటి విడుదల ప్రారంభమైంది.కాలువలకు నీటి విడుదలను పూర్తిగా నిలిపివేశారు. కృష్ణా తూర్పు, కృష్ణా పశ్చిమ, గుంటూరు కాలువలను మూసివేశారు. ఎగువ నుంచి వస్తున్న వరదతో పాటు కీసర, మున్నేరు, బుడమేరు వాగుల నుంచి భారీగా నీరు బ్యారేజ్‌కు చేరుతోంది. బుడమేరు నుంచి వచ్చిన నీటిని బుడమేరు డైవర్షన్ కెనాల్ ద్వారా కృష్ణాలోకి మళ్లిస్తున్నారు. విజయవాడలో నిలిచిన వరద నీటిని ఏనికేపాడు అండర్ టన్నెల్ ద్వారా 3 వేల క్యూసెక్కుల చొప్పున సముద్రంలోకి తరలిస్తున్నారు. మరోవైపు భారీ వర్షాలు కొనసాగుతుండటంతో ఇన్‌ఫ్లో మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను అప్రమత్తం చేశారు. బుడమేరు, ఏర్రకాలువ, గోనేరువాగు, తమ్మిలేరు, ఏలేరు వాగులపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతాలు, లోతట్టు లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరించింది.

రిటైర్డ్ సీనియర్ ఐఎఎస్ డి.సి. రోశయ్య కన్నుమూత

హైదరాబాద్,నవంబరు4,ప్రభాతవార్త: రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్ అధికారి డి.సి. రోశయ్య (79) బుధవారం హైదరాబాద్ సోమాజిగూడలోని స్వగృహంలో వృద్ధాప్య సంబంధిత సమస్యలతో కన్నుమూశారు. రోశయ్య గుంటూ రు జిల్లా మేడికొండూరు మండలం సిరిపురంలో 4 అక్టోబర్ 1946న జన్మించారు. పబ్లిక్ ఎడ్మి నిస్ట్రేషన్ లో డిగ్రీ, హిస్టరీలో పోస్ట్ గ్రాడ్యు యేషన్ చేసిన రోశయ్య 1984లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యూ సర్వీస్‌లో ప్రవేశించారు. సర్వీస్‌లో రోశయ్య ఏప్రిల్ 1994 నుంచి డిసెం బర్ 1996 వరకు సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు. ఇంకా డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్, స్టేట్ ఆర్కేవ్ కమీషనర్, ఇంకా పలు శాఖల హెచ్.వో.డీ. గా పనిచేశారు. రిటైర్మెంట్ ముం దు మే 2005 నుంచి జులై 2006 వరకు రెవె న్యూ కార్యదర్శిగా ఆయన పనిచేసారు. రోశ య్య పెద్ద కుమారుడు కళ్యాణ చక్రవర్తి ఐ.పి. ఎస్. మధ్యప్రదేశ్ లో డీఐజీ హోదాలో పనిచే స్తున్నారు. రెండవ కుమారుడు కిరణ్ కుమార్ సాఫ్ట్వేర్ రంగంలో సీనియర్ మేనేజర్ హోదాలో పనిచేస్తున్నారు. గురువారం ఉదయం 11 గంటలకు స్వగ్రామంలో వీరి అత్యక్రియలు జరుగుతాయి అని రోశయ్య సతీమణి రేవతి తెలియజేశారు.

రష్యా సైన్యంలో ఉద్యోగాల పేరుతో మోసాలు

- అక్రమ ఏజెంట్లతో అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం హెచ్చరిక

అమరావతి, నవంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి: రష్యా సైన్యంలో ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేస్తున్న ఏజెంట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రజలను ప్రభుత్వం హెచ్చరిస్తున్నది. రష్యా సైన్యంలో ఉద్యోగాల పేరుతో భారతీయ యువతను మోసం చేసి, ప్రమాదకర పరిస్థితుల్లోకి నెట్టివేస్తున్న ఘటనలు ఆందోళనకరంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ హెచ్చరికను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయడమైనది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన యువతను కొన్ని ప్రైవేట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు, అక్రమ ఏజెంట్లు ఇతర ఉద్యోగాలు, అధిక వేతనాలు, మెరుగైన ఉపాధి అవకాశాల పేరుతో విదేశాలకు పంపిస్తున్నట్లు సమాచారం అందుతోంది. విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి, యువతను రష్యాకు పంపిన అనంతరం వారిపై ఒత్తిడి తెచ్చి సైన్యంలో చేరేలా చేస్తున్నట్లు, అధిక వేతనాల ఆశ చూపుతున్నట్లు లేదా తప్పుడు కేసుల్లో ఇరికించి బలవంతంగా సైనిక కార్యకలాపాల్లో పాల్గొనేలా చేస్తున్నట్లు పలు ఆందోళనకర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పరిణామాల వల్ల యువత ప్రాణాలకు ముప్పు ఏర్పడటమే కాకుండా, వారి కుటుంబాలు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నాయి.ఈ నేపథ్యంలో, రాష్ట్రంలోని విద్యార్థులు, నిరుద్యోగ యువత, విదేశీ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించడమైనది. విదేశీ ఉద్యోగాల పేరుతో ప్రచారం చేసే ఆకర్షణీయమైన ప్రకటనలు, అధిక వేతనాల హామీలు, సులభమైన నియామక ప్రక్రియలు, తక్కువ వ్యవధిలో విదేశాలకు పంపిస్తామనే వాగ్దానాల పట్ల విద్యార్థులు, నిరుద్యోగ యువత మరియు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. గుర్తింపు, అనుమతులు లేని ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు, అనధికారిక ఏజెంట్ల ద్వారా విదేశీ ఉద్యోగాలకు వెళ్లడం సురక్షితం కాదు. విదేశాలకు వెళ్లే ముందు సంబంధిత ఉద్యోగ ఒప్పందాలు, వీసా వివరాలు, ఉద్యోగ స్వరూపం, నియామక సంస్థల చట్టబద్ధత మరియు విశ్వసనీయతను సంబంధిత అధికారిక సంస్థల ద్వారా తప్పనిసరిగా ధృవీకరించుకోవాలి. ముఖ్యంగా ఉద్యోగాల పేరుతో రష్యా లేదా ఇతర దేశాలకు పంపించి, సైనిక శిక్షణ లేదా సైన్యంలో చేరేలా ఒత్తిడి చేసే మోసపూరిత ప్రయత్నాల పట్ల ప్రత్యేక అప్రమత్తత అవసరం. ఇటువంటి అనుమానాస్పద ఆఫర్లు, ఏజెంట్లు లేదా సంస్థల వివరాలను సంబంధిత ప్రభుత్వ అధికారులకు, పోలీసు శాఖకు తెలియజేయాలి. విదేశీ ఉద్యోగాల కోసం తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా, పూర్తి స్థాయి విచారణ మరియు ధృవీకరణ అనంతరమే ముందడుగు వేయాలని యువతకు సూచించారు.

కూటమికే 'పుర'అభిషేకం

- మేయర్, చైర్మన్ స్థానాల్లో విజయదుందుభి
- వార్డు, డివిజన్లలో టీడీపీ ప్రభంజనం
- ఒంగోలు మేయర్‌గా నల్లమల్లి శ్రీశిల్ప



ఒంగోలు, ప్రభాతవార్త: ఒంగోలు కార్పొరేషన్ మేయర్‌గా తెలుగుదేశం అభ్యర్థి నల్లమల్లి శ్రీశిల్ప విజయం సాధించారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు చేతుల మీదుగా శ్రీశిల్ప ఒంగోలు మేయర్ అభ్యర్థిగా గెలుపొందినట్లు డిక్లరేషన్ పత్రం అందుకున్నారు. వైకాపా అభ్యర్థి కుప్పం ప్రసాద్‌పై 37,172 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఒంగోలు నగరపాలక సంస్థలో 62డివిజన్లు ఉండగా తెలుగుదేశం పార్టీకే 39డివిజన్లు, వైఎస్సార్‌సీపీకి 11, జనసేనకు 8, బీజేపీకి 1, ఇండిపెండెంట్‌లు 3 స్థానాల్లో విజయం సాధించారు. ప్రకాశం జిల్లాలో చీమకుర్తి, అద్దంకి స్థానాలను టీడీపీ కైవసం చేసుకుంది. అభివృద్ధి మంత్రం ఫలించింది. సంక్షేమం కలిసొచ్చింది. ప్రజాకాంక్ష అండగా నిలిచింది. పట్టణ పోరులో కూటమి ఓట్ల సునామి సృష్టించింది. లెక్కింపు ప్రారంభమైనప్పట్నించే ప్రత్యర్థుల కోటలు ఒక్కొక్కటిగా కుప్పకూలగా ఫలితాలు వెలువడే సరికి పురతీర్పు ఏకపక్షమై నిలిచింది. జిల్లాలోని రెండు పట్టణాల్లోనూ వైకాపా తుడిచిపెట్టుకుపోగా, తెలుగుదేశం, జనసేన, బీజేపీ అభ్యర్థులు గెలుపు బాట పట్టారు. ఒంగోలు మేయర్‌తో పాటు అద్దంకి, చీమకుర్తి చైర్మన్ స్థానాల్లో విజయదుందుభి మోగించారు. డివిజన్ వార్డుల్లోనూ ఎదురులేదు. ప్రజల పురాభిషేకంతో తిరుగులేని విజయాన్ని సాధించారు. ఒంగోలు కార్పొరేషన్‌లో తెలుగుదేశం అభ్యర్థిని నల్లమల్లి శ్రీశిల్ప ఘన విజయం సాధించారు. వైకాపా అభ్యర్థి కుప్పం ప్రసాద్‌పై 37వేల పైచిలుకు భారీ మెజార్టీతో గెలుపొందారు. ఎన్నికల ముందు వరకు ఈమె పెద్దగా నగర వాసులకు పరిచయం లేదు. అధిష్ఠానం అనూహ్యంగా పేరును ప్రకటించడంతో తెరపైకి వచ్చారు. భర్త నల్లమల్లి బాలు 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావుకు దృష్టిలో పట్టాడు. దీంతో విజయం సులువుగా దక్కింది. శ్రీశిల్ప అభ్యర్థిత్వాన్ని మొదట్నించి కొందరు వ్యతిరేకించారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాత్రం నమ్మకం ఉంచారు. అన్ని తానై వ్యవహరించారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ప్రచారంలో ముమ్మరంగా పాల్గొన్నారు. దీంతో ఎన్నికల్లో విజయం సాధించిన వైకాపా ఈసారి ఓటర్ల దెబ్బకు 11డివిజన్లకే పరిమితమైంది. నల్లమల్లి బాలు కుటుంబం నగర వాసులకు సుపరిచితమే. గతంలో వీరు వైకాపాలో ఉండేవారు. 2024కు ముందు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు విజయానికి కృషి చేశారు. అనంతరం విజయవాడలో నగల వ్యాపారం చేసుకుంటుండేవారు. అనూహ్యంగా ఒంగోలు మేయర్ అభ్యర్థి అభ్యర్థిగా శ్రీశిల్పను అధిష్ఠానం ప్రకటించడంతో వారు పోటీకి సిద్ధమైనట్లు తెలిసింది. ఓసీ జనరల్‌కు రిజర్వు చేయడంతో నల్లమల్లి శ్రీశిల్పకు అవకాశం దక్కింది. ఈ సందర్భంగా నల్లమల్లి శ్రీశిల్ప విలేకర్లతో మాట్లాడుతూ నగరాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సహకారంతో తాగునీటి సరఫరా, పారిశుధ్యం మెరుగుకు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ ఆశయాలు, ఆదేశాలకు అనుగుణంగా ముందుకెళ్తామని ఆమె పేర్కొన్నారు.

గరివిడి పశువైద్య కళాశాలలో ప్రవేశాలకు భారత ప్రభుత్వ అనుమతి

గరివిడి (విజయనగరం), నవంబర్ 4, ప్రభాతవార్త: విజయనగరం జిల్లా గరివిడిలో గల పశువైద్య కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థుల ప్రవేశాలకు భారత ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఇంత కాలం వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతులు లభించని గరివిడి పశువైద్య కళాశాలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశాలకు అనుమతి మంజూరుతో విద్యార్థులకు ఊరట లభించింది. ఇటీవల గరివిడి పశువైద్య కళాశాలకు పరిశీలనకు వచ్చిన విసిఐ బృందం కళాశాలలో లోపాలు, సౌకర్యాలు లేమి అధ్యాపకులు కొరత ఇతర అంశాల నేపథ్యంలో కొత్త ప్రవేశాలకు అనుమతులు మంజూరు చేయొద్దని కేంద్ర ప్రభుత్వంకి ప్రతికూల నివేదిక ఇచ్చింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం, తిరుపతి పశువైద్య విశ్వవిద్యాలయం విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా కేంద్ర ప్రభుత్వానికి ప్రవేశాలకు అనుమతులు కోసం అభ్యర్థించింది. యూనివర్సిటీ, ఎపి ప్రభుత్వం అభ్యర్ధన మేరకు కేంద్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ అధికారులు గరివిడి పశువైద్య కళాశాలలో ప్రథమ సంవత్సర ప్రవేశాలకు అనుమతులు మంజూరు చేసింది. ఈ మేరకు కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ నుండి ఉత్తర్వులు మంజూరైనట్లు తిరుపతి పశువైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ వెల్లడించారు. ఈ మేరకు వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కార్యదర్శికి, తిరుపతి పశువైద్య విశ్వవిద్యాలయం ఉప కులపతికి, ఎపి పశుసంవర్ధక శాఖ కార్యదర్శికి ఉత్తర్వులు ప్రతులను పంపించారు.

ఒంగోలులో భారీ దోపిడి.. 2కేజీల బంగారంతో ఉడాయింపు

ఒంగోలు, ప్రభాతవార్త:ఒంగోలులో బుధవారం ఉదయం భారీ దోపిడి జరిగింది. తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి ఒంగోలులోని నగర దుకాణాలకు బంగారం తీసుకెళ్తున్న వ్యాపారులను కొందరు వ్యక్తులు మార్గమధ్యంలో అపహరించి దోపిడికి పాల్పడ్డారు. ఒంగోలు రైల్వే స్టేషన్‌లో దిగి ఆటోలో వెళ్తున్న వ్యాపారులను స్థానిక ఉపాస్ ఆసుపత్రి సమీపంలో కారును అడ్డం పెట్టి అటకాయించారు. వ్యాపారులను బలవంతంగా ఆటో నుంచి బయటకు లాగి తమ కారులో ఎక్కించుకుని దక్షిణ బైపాస్ సమీపంలోని డీ6ఎక్సోటికా ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ వారిపై దాడి చేసి సుమారు 2 కేజీల బంగారు ఆభరణాలను దోచుకొని ఉడాయించారు. ప్రాణాలతో భయటపడిన వ్యాపారులు గాంధీ రోడ్డుకు చేరుకుని దోపిడి జరిగిన విషయాన్ని స్థానిక బంగారు వ్యాపారులకు తెలియజేశారు. వారి సహకారంతో రెండో పట్టణ పోలీసు స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేశారు. ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, సీఐ వీరనాయక్ ఆధ్వర్యంలో పోలీసులు రంగంలోకి దిగారు. సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బలగాలతో నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. కోయంబత్తూరుకు చెందిన బంగారు వ్యాపారులైన ఆర్డీ బాలాజీ, ఆయన కుమారుడు రత్నచరణ్, కోయంబత్తూరులో శబరి ట్రైన్‌లో ఒంగోలు రైల్వే స్టేషన్‌కు బుధవారం ఉదయం చేరుకున్నారు. ఆటోలో గాంధీ రోడ్డుకు వెళ్తుండగా వారిని అనుసరించి ఉపాస్ హాస్పిటల్ వద్ద ఒన్నోవా కారులో వచ్చిన ఏడు మంది దుండగులు వారిని కారులో ఎక్కించుకుని డీసిక్స్ఎక్సోటికాకు తీసుకెళ్లి కొట్టి బంగారు ఆభరణాల బ్యాగ్‌ను తీసుకెళ్లినట్లు సమాచారం. బంగారు ఆభరణాలు రెండు కేజీల వరకు ఉండవచ్చని అంచనా. వీరిరువురు రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.

తిరుమలలో జోరువాన పూర్తిగా మారిన వాతావరణం

తిరుమల, నవంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి: బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాను అతి తీవ్ర తుపానుగా మారడంతో బుధవారం సాయంత్రం నుండి తిరుపతి జిల్లాలో అనేక ప్రాంతాల తోబాటు తిరుమలకొండపై జోరుగా ఎడతెరపిలేకుండా వాన కురుస్తోంది. బుధవారం ఉదయం నుండి కొండపై పూర్తిగా కారుమబ్బులు కమ్ముకున్నా సాయంత్రానికి బలమైన వర్షం కురుస్తోంది. రాత్రి 9గంటల వరకు ఈ వాన కురవడం విశేషం.వరుణదేవుడు చల్లనిచూపుతో తిరుమలలో జోరువాన కురవడంతో స్థానికులు, భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భారీగా వాన కురుస్తుండటంతో ఆలయం పరిసరాలు, కొండపై చాలాప్రాంతాలు వర్షపునీటితో సందడిగా మారింది. జోరువానతో ఆలయంలోపలకు వెళ్ళే భక్తుల తోబాటు దర్శనానంతరం ఆలయం వెలుపల వచ్చిన భక్తులు తడిసి ముద్దయ్యారు. తిరుమల కొండపై పూర్తిగా వాతావరణం మారిపోయింది. చలిగాలులు వీస్తున్నాయి. ఇప్పటికే ఐదు ప్రధానజలాశయాలు వరదనీరు మోస్తరుగా చేరుతోంది. వాతావరణంలో మార్పుతో చల్లటిగాలులు వీచి జోరువాన అతలాకుతలం చేసింది. కొండను పూర్తిగా పొగమంచు కప్పేసింది. మంచుతో తిరుమలను,ఘాట్‌రోడ్లను కప్పేయడంతో వాహనాలు,భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించేపరిస్థితి లేదు. చిన్నపిల్లలు, వృద్ధులు గదుల నుండి బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు.

ఫ్యాక్షన్ రాజకీయాలు లేని సమాజం నిర్మించడమే తన లక్ష్యం

- తమ వారి వల్ల నష్టపోయిన వారికి క్షమాపణలు చెబుతున్నా
- మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 4 ప్రభాతవార్త :ఫ్యాక్షన్ రాజకీయాలు లేని సమాజాన్ని సృష్టించడమే తన లక్ష్యమని రాబోయే సర్పంచ ఎన్నికల్లో విద్యావంతులకు అవకాశాలు ఇస్తామని తమ వారి వల్ల నష్టపోయిన వారికి క్షమాపణలు చెబుతున్నానని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు జిల్లాలో హాట్‌టాపిక్‌గా మారాయి. అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యల్లనూరు, పుట్లూరు, యాడికి మండలాల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా చోటు చేసుకున్న గొడవలు, వాహనాల దహనం వంటి ఘటనలపై స్పందిస్తూ ఫ్యాక్షన్ రాజకీయాలకు స్వస్తి పలికి గ్రామాల్లో మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతోనే తాము ముందుకు వెళుతున్నామన్నారు. 1982లో తన అన్న జె.సి దివాకర్‌రెడ్డి రాజకీయాల్లోకి వచ్చినప్పుడు యల్లనూరు, పుట్లూరు ప్రాంతాలు తమకు పట్టు ఉన్న ప్రాంతాలని జె.సి ప్రభాకర్‌రెడ్డి గుర్తుచేశారు. ఆ తర్వాత చాలా కాలం ఆ ప్రాంతాల్లో ఎన్నికలు జరగలేదని, ప్రస్తుతం ఆ పాత రాజకీయ ధోరణికి స్వస్తి పలకాలనే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కేతిరెడ్డి కుటుంబ సభ్యులు మల్లాగుండ్ల కొండారెడ్డిని అవమానించారని, ఆ సమయంలో ఆయన తన వద్దకు వచ్చారని, అనంతరం భోగతి నారాయణరెడ్డిని కూడా కలిశారని పేర్కొన్నారు. ఈ పరిణామాల్లో వారు బాగా నష్టపోయారని, తాము మాత్రం బాగానే ఉన్నామన్నారు. మంగళవారం పుట్లూరుకు వచ్చి శైలజానాథ్ మళ్లీ వివాదానికి ఆజ్యం పోశారని విమర్శించారు. యల్లనూరు మండలంలోని మల్లాగుండ్ల, గడ్డం వారిపల్లికి చెందిన కొండారెడ్డి, కృష్ణారెడ్డిలను స్వయంగా కలిసి, తనకు తోచిన సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఫ్యాక్షన్ రాజకీయాలు లేని సమాజాన్ని నిర్మించడమే తన లక్ష్యమని, తన తప్పు లేకపోయినా ప్రజలు ఎదుర్కొన్న కష్టాల్లో భాగస్వామి అవుతానన్నారు. తనను క్షమించాలని కోరుతూ, రాబోయే సర్పంచు ఎన్నికల్లో విద్యావంతులను అభ్యర్థులుగా తీసుకొస్తానని ప్రకటించారు. తనకు వ్యతిరేకంగా ఉన్నవారికి సైతం సహాయం చేస్తానని, గ్రామాల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఫ్యాక్షన్ రాజకీయాలకు ముగింపు పలికి అభివృద్ధి, మార్పు దిశగా అడుగులు వేయాలన్న జె.సి ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలు ఇప్పుడు స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

కల చెదిరింది ... కథ మారింది ..!

చైర్‌పర్సన్ కోసం పెళ్లి.. చివరికి ఓటమి

సాలూరు(పార్వతీపురం మన్యం జిల్లా), నవంబర్ 4 ప్రభాతవార్త :పార్వతీపురం మన్యం జిల్లాలో సాలూరు పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ కావాలనే కలగన్న మంత్రి సంధ్యారాణి ముఖ్యఅనుంగుడు హర్షవర్ధన్ భార్య ఓటమి పాలై ఆఖరుకు నిరాశ మిగిలింది. ఇంకా వివరాల్లోకి వెళ్తే మొదట మంత్రి ఇలాకాలో చైర్ పర్సన్ స్థానం తమదే అన్న ధీమాతో ఉన్న ఆశావాహుల్లో ఒకరైన హర్షవర్ధన్ కు మహిళా రిజర్వేషన్‌తో చుక్కెదురైయింది.ఇంకా చేసిది తన ప్రియురాలైన గుళ్ల మంజీరాను గుడిలో పెళ్లి చేసుకుని ఎన్నికల బరిలో చైర్మెన్ పోటీలో ఉంచాలని భావించాడు. ఇప్పుడు అసలు ఫిస్ట్ తెరపైకి వచ్చింది మిత్రపక్షమైన జనసేనకు చైర్ పర్సన్ సీటు కేటాయించడంతో కొత్త పెళ్ళికొడుకు కంగారు పుట్టింది. దీంతో బాగా ఆలోచించి టీడీపీకి ఝలక్ ఇచ్చి తన భార్య మంజీరాను ఇండిపెండెంట్ అభ్యర్థిగా మున్సిపల్ చైర్ పర్సన్ పోటీ బరిలో ఉంచినా ఫలితం లేకపోయింది. ఆఖరకు జనసేన పార్టీ అభ్యర్థి గొర్లె విజయకుమారి భారీ మెజార్టీతో గెలవడంతో హర్షవర్ధన్‌కు నిరాశ మిగిలింది. ఇదిలా ఉంటే మరోవైపు 21వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన వైకుంఠపు హర్షవర్ధన్ గెలిచినా భార్య చైర్‌పర్సన్ కాలేకపోవడంతో చివరకు అతనికి నిరాశే మిగిలింది.

సిఎం ఇప్పటికైనా ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవాలి

- వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి

అనంతపురం, నవంబర్ 4, (ప్రభాతవార్త బ్యూరో): ప్రజాస్వామ్యం పద్ధతిలో ఎన్నికలు జరిగి ఉంటే రాష్ట్రవ్యాప్తంగా అనంతపురం కార్పొరేషన్ మేయర్ ఎన్నికల ఫలితాలే వచ్చేటివిని అని, ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవాలని వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో మేయర్‌గా గెలుపొందిన రమేష్‌గౌడ్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల నుంచి ప్రచారం, పోలింగ్ వరకు జరిగిన ప్రతి ఘటననూ ప్రజలు నిశితంగా గమనించారని తెలిపారు. ఈ రోజు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగి ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా అనంతపురం ఫలితాలే వచ్చేవని అన్నారు. తాడిపత్రి వంటి ప్రాంతంలో కౌన్సిలర్ అభ్యర్థులతో విత్ డ్రాలు చేయించినా.. ఏజెంట్లను కట్టడి చేసినా వైసీపీ సానుకూల ఓట్లను సాధించినట్టు చెప్పారు. మొత్తం 59 వేల ఓట్లు పోల్ అయితే తాము ప్రచారం చేయకపోయినా 16400 ఓట్లు పడిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక్కడ సజావుగా ఎన్నిక జరిగి ఉంటే ఫలితం వేరే విధంగా ఉండేదని తెలిపారు. కూటమి పార్టీలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయని తెలిపారు. అనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ నిష్పక్షపాతంగా వ్యవహరించారని, గురువారం జరిగే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల పోలింగ్ లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, జిల్లా అధికార యంత్రాంగం అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతపురం నగర కార్పొరేషన్ మేయర్ విజయం కోసం వైసిపి నాయకులు, కార్యకర్తలు , అభిమానులు గట్టిగా శ్రమించారని , ఈ విజయం వెనుక ప్రజాస్వామ్యవాదులు, నగర అభివృద్ధిని, ప్రశాంతతను కోరుకునేవారు ఎందరో ఉన్నారని ఆయన వెల్లడించారు. దౌర్జన్యాలు చేయకుంటే పోలింగ్ శాతం పెరిగేదిమేయర్ రమేష్ గౌడ్ అనంతపురం ప్రజల అభిప్రాయాన్ని గౌరవిస్తూ నగర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని మేయర్‌గా గెలిచిన రమేష్‌గౌడ్ కోరారు. నామినేషన్ల నుంచి పోలింగ్ వరకు భయభ్రాంతులకు గురి చేశారు. అందుకే పోలింగ్ శాతం తగ్గింది. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎన్నికలు జరిగి ఉంటే 80 శాతం కూలింగ్ పెరిగేదని, తద్వారా వైసిపి మెజారిటీలు ఇంకా ఎక్కువ వచ్చేటివి అన్నారు. పోలింగ్ రోజు వైసీపీ కార్యకర్తలు ప్రాణాలకు తెలగించి అడ్డుకుని నిలిచారు. అందరూ ధన్యవాదాల్కు అని రమేష్‌గౌడ్ తెలిపారు.

కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టిన వినీత

- జగ్గయ్యపేటలో కూటమి విజయభేరి
- ఆల్‌టైమ్ రికార్డు.. 15,210 ఓట్ల ఆధిఖ్యతతో వైఎస్ఆర్సీపిపై గెలుపు
- 36 వార్డులో 3 వార్డులకే పరిమితమైన వైఎస్ఆర్సీపి

జగ్గయ్యపేట, నవంబర్ 4, ప్రభాతవార్త :ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ చరిత్రలో ఏనాడూ లేనివిధంగా ఒక కొత్త రికార్డు నమోదైంది. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి విజయభేరి మోగిస్తే తెలుగుదేశం పార్టీ ప్రత్యక్ష ఎన్నికల ద్వారా మున్సిపాల్టీలో తొలిసారి విజయబావుటా ఎగుర వేసింది. సరిగ్గా 31 సంవత్సరాల క్రితం టిడిపి అభ్యర్థిగా చైర్మన్ స్థానానికి పోటీచేసి కొద్దిపాటి ఓట్ల తేడాతో పరాజయం పొందిన మాజీమున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు సతీమణి శ్రీరాం సూర్యాకాంతం (సునీత) కల నేడు నెరవేరింది. మూడు దశాబ్దాల తర్వాత మహిళ జనరల్ రిజర్వేషన్ కారణంగా తమ కుమార్తె నరేంద్రుల వినీతను అదేపార్టీ నుండి పోటీకి నిలిపి అపూర్వ గెలుపుతో విజయదరహాసం చిందించింది. ప్రత్యర్థి వైఎస్ఆర్సీపి నుండి పోటీచేసిన షేక్ హాఫీజున్నీసాపై 15,210 ఓట్ల భారీ మెజార్టీతో వినీత రికార్డు సృష్టించింది. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య), మాజీమంత్రి కెడిసిసి చైర్మన్ నెట్టెం రఘురామ్, జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, యువనేత శ్రీరాం ధనుంజయ, మాజీమున్సిపల్ చైర్మన్లు శ్రీరాం సుబ్బారావు, రంగాపురం రాఘవేంద్ర, సామినేని వెంకటకృష్ణప్రసాద్, నెట్టెం శివరామ్ టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అవిశ్రాంతంగా కృషిచేసి సత్ఫలితాలు రాబట్టారు. విజేతలను ఈనేతలతోపాటు పార్టీ నియోజకవర్గ పరిశీలకురాలు ఉండవల్లి శ్రీదేవి అభినందించారు. తన విజయం తన తలిదండ్రులకు అంకితం చేస్తున్నానని, తనపై విశ్వాసంతో గొప్ప విజయం అందించిన అందరి రుణం తీర్చుకుంటానని చైర్‌పర్సన్ విజేత వినీత ఈ సందర్భంగా అన్నారు. బిజెపి తొలిసారి మున్సిపల్ కౌన్సిల్‌లో అడుగుబెట్టనుంది. 25వ వార్డు నుండి ఆ పార్టీ అభ్యర్థి అన్నవరపు వెంకటేష్ 203 ఓట్ల తేడాతో గెలుపొందారు. అయితే 36వ వార్డులో తెలుగుదేశం పార్టీ ఘోరంగా ఓడి ఖంగుతింది. టిడిపి సీనియర్ నేత కళ్యాణపు సూర్యప్రకాష్ తన భార్య దుర్గాభవానికి పార్టీ టిక్కెట్టు ఆశించారు. పార్టీ అధిష్ఠానం నిరాకరించటంతో ఇండిపెండెంట్‌గా భార్యతో నామినేషన్ వేయించిన సూర్యప్రకాష్‌ను టిడిపి సస్పెండ్ చేసింది. అయినా మొక్కవోని ధైర్యంతో పోటీలో నిలిచి 434 ఓట్ల ఆధిఖ్యతతో గెలిచి తఢాకా చూపించారు. అలాగే విలియంపేటలో 22వ వార్డు ప్రాంతంపై అపార నమ్మకంతోవున్న టిడిపి నేతలను వైఎస్ఆర్సిపి అభ్యర్థి సిహెచ్ రాంబాబు అవలీలగా గెలిచి ప్రత్యర్థులు ముక్కున వేలువేసుకునేలా ఫలితం సాధించారు. 14వ వార్డుపై ప్రత్యేక దృష్టి నిలిపిన వైఎస్ఆర్సీపి రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ తమ అభ్యర్థి పేరం శ్రీనివాసరావును నిలిపి 245 ఓట్ల మెజార్టీతో ఘన విజయం అందించారు. జనసేన 33వ వార్డుపై ఓవర్ కాన్ఫిడెన్స్‌కు పోవటం, అక్కడ వైఎస్ఆర్సీపి బలమైన అభ్యర్థి ఆర్ భువనను నిలపటంతో ఆమె 192 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. 31వ వార్డు నుండి మాజీ మహిళా కమిషనర్ చైర్‌పర్సన్ వాసిరెడ్డిపద్మ-వెస్లీ దంపతుల కుమార్తె మేఘన జనసేన నుండి పోటీచేసి 540 ఓట్ల ఆధిక్యతతో గెలుపొందారు. 10వ వార్డు నుండి మాజీమున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్ 4వ దఫా కౌన్సిలర్‌గా పోటీ చేసి 185 ఓట్ల మెజార్టీ సాధించారు. ఫలితాల ప్రకటన పూర్తయిన అనంతరం చైర్‌పర్సన్ విజేత వినీత జోరువాన కురుస్తున్నా ప్రజలకు అభివాదం చేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. పోలింగ్ సిబ్బంది, పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వర్తించి ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

చైర్ పర్సన్ విజేత వినీత బుధవారం జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను నివాసానికి వెళ్ళి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్ఆర్సీపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ కెడిసిసి బ్యాంక్ అధ్యక్షులు తన్నీరు నాగేశ్వరరావు, చైర్‌పర్సన్ అభ్యర్థి షేక్ హాఫీజున్నీసా, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి చిన్నా మాట్లాడుతూ రెడ్‌బుక్ రాజ్యాంగం అమలుచేస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేసిందని ఆరోపించారు.

బాధితులకు బాలల హక్కుల కమిషన్ భరోసా!

- బెంగళూరులో చికిత్స పొందుతున్న బాలికకు పరామర్శ.. ఆరోగ్య పరిస్థితిపై ఆరా..
- రాప్తాడు పాఠశాలలో సమావేశం.
- బాధిత విద్యార్థిని స్వగ్రామంలోనూ పరామర్శ.

అనంతపురం న్యూటౌన్ నవంబర్ 4 ప్రభాతవార్త: రాప్తాడు ప్రభుత్వ పాఠశాలలో చోటుచేసుకున్న దాడి ఘటనలో గాయపడిన విద్యార్థినులకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ అండగా నిలిచింది. బాధిత బాలికలకు అందుతున్న వైద్య సేవలు, వారి ఆరోగ్య పరిస్థితి, భద్రత, సంరక్షణపై కమిషన్ చైర్‌పర్సన్ వేటుకూరి ఏవీఎస్. సూర్యనారాయణ రాజు, సభ్యులు బుధవారం ప్రత్యేకంగా పర్యవేక్షించారు. బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రధాన బాధిత బాలికను కమిషన్ చైర్‌పర్సన్, సభ్యుడు చల్లా మధుసూదనరావు పరామర్శించారు. వైద్యులను అడిగి బాలిక ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అందుతున్న చికిత్సను సమీక్షించి, బాలికకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆమె పూర్తిగా కోలుకునే వరకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని చైర్‌పర్సన్ భరోసా ఇచ్చారు. బాధితురాలి తల్లిదండ్రులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఇదిలా ఉండగా, బాధిత బాలిక ఆరోగ్య పరిస్థితి క్రమంగా మెరుగుపడుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. బాలిక నోటి ద్వారా ద్రవాహారం తీసుకుంటోందని, స్వల్ప ఆక్సిజన్ సహాయంతో శ్వాస స్థిరంగా ఉందని తెలిపారు. రక్త ప్రసరణ, మూత్ర విసర్జన సాధారణంగా ఉన్నాయని, మంచంపై కదలికలకు కూడా స్పందిస్తోందని వివరించారు. బుధవారం భుజానికి శస్త్రచికిత్స నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అనంతరం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి (జీజీహెచ్)లో చికిత్స పొందుతున్న మరో గాయపడిన విద్యార్థినిని, ఆమె కుటుంబ సభ్యులను కమిషన్ చైర్‌పర్సన్, సభ్యులు పరామర్శించారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ కరుణ, సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ సుధారాణి, ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ గౌస్ తదితరులు వైద్య సేవల వివరాలను తెలియజేశారు. అనంతరం కమిషన్ బృందం రాప్తాడులోని ఘటన జరిగిన పాఠశాలను సందర్శించి సమావేశం నిర్వహించింది. పాఠశాలలో విద్యార్థుల భద్రత, రక్షణ చర్యలు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించినట్లు తెలిసింది. అలాగే బాధిత విద్యార్థిని స్వగ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి భరోసా కల్పించారు. ఈ పర్యటనల్లో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు చల్లా మధుసూదనరావు, జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవల కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, డీసీపీఓ మంజునాథ్, జీజీహెచ్ వైద్యాధికారులు, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ప్రతినిధి కృష్ణమాచారి, డీసీపీయూ యూనిట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబుతో మేజర్ జనరల్ జి.శ్రీనివాస్ భేటి..

అమరావతి, నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి: తెలంగాణా ఆంధ్రా సబ్ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ శ్రీనివాస్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. సచివాలయంలో ముఖ్యమంత్రితో ఆయన మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఏపీ తెలంగాణా రాష్ట్రాలకు సంబంధించి స్థానిక మిలటరీ లోకల్ అథారిటీగా వివిధ అంశాలను ఆయన ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సైనిక దళాలకు పూర్తిస్థాయిలో సహకారం ఉంటుందని సీఎం స్పష్టం చేశారు.

కొరియా ఓపెన్‌లో రౌండ్ ఆఫ్‌కు తన్వి

యెయోసు (దక్షిణ కొరియా): కొరియా ఓపెన్ 2026 టోర్నమెంట్‌లో, భారత షట్లర్ తన్వి శర్మ జపాన్‌కు చెందిన మనామి సుయిజును 21-16, 12-21, 21-17 తేడాతో ఓడించి రౌండ్ ఆఫ్ 16కు చేరుకుంది. బుధవారం జరిగిన తొలి గేమ్‌లో తన్వి ఆధిపత్యం చెలాయించి, స్కోరుబోర్డులో ఎప్పుడూ వెనుకబడలేదు. సుయిజు 14-14తో స్కోరును సమం చేసినప్పటికీ, తన్వి తిరిగి పట్టు సాధించి, కేవలం మరో రెండు పాయింట్లు మాత్రమే కోల్పోయి గేమ్‌ను కైవసం చేసుకుంది.

రెండో గేమ్‌ను సుయిజు బలంగా ప్రారంభించి, 6-1 ఆధిక్యాన్ని సాధించింది. తన్వి వరుసగా ఐదు పాయింట్లు సాధించి స్కోరును సమం చేసింది, కానీ 23 ఏళ్ల ఈ జపనీస్ షట్లర్ సంయమనం కోల్పోకుండా 12-12తో స్కోరును సమం చేసింది. ఆ తర్వాత వరుసగా తొమ్మిది పాయింట్లు సాధించి నిర్ణయాత్మక గేమ్‌కు దారితీసింది. మూడవ గేమ్ హోరాహోరీగా సాగింది. ఇద్దరు క్రీడాకారులు ఆధిక్యాన్ని మార్చుకున్నారు. చివరకు తన్వి 13-9 ఆధిక్యాన్ని సంపాదించి, చివరి నిమిషాల్లో సుయిజు చేసిన పోరాటాన్ని నిలువరించి మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. రౌండ్ ఆఫ్ 16లో, తన్వి జపాన్‌కు చెందిన హినా అకెచితో నాలుగవసారి తలపడనుంది. ఆమె డిసెంబర్ 2025లో గౌహతి మాస్టర్స్ సెమీఫైనల్‌లో అకెచిని ఓడించింది, కానీ మే 2026లో థాయ్‌లాండ్ ఓపెన్‌లో ఆమె చేతిలో ఓడిపోయింది.

యూత్ ఒలింపిక్స్‌లో రాజకుమారికి

తొలి వుషు పతకం

సెనెగల్: యూత్ ఒలింపిక్ గేమ్స్‌లో, మహిళల చాంగ్‌క్వాన్ కంబైన్డ్ ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించి, రాజకుమారి లంచెన్బి చాను వుషులో పతకం గెలిచిన తొలి భారతీయురాలిగా చరిత్ర సృష్టించింది. భారత్‌కు చెందిన చాను 18.039 పాయింట్లు సాధించి, ఈజిప్ట్‌కు చెందిన సోండోస్ సోన్‌బోల్ (18.660), వెనిజులాకు చెందిన వలేరియా ఫ్రాన్నెరిస్ డుడామెల్ (18.199)ల తర్వాత మూడవ స్థానంలో నిలిచారు. గున్షులో 8.723 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచిన భారత క్రీడాకారిణి, చాంగ్‌క్వాన్‌లో 9.316 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచి పతకాన్ని ఖాయం చేసుకుంది. కాగా భారత యువ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి సింద్రెలా దాస్, సింగపూర్‌కు చెందిన మింగ్ యింగ్ లాయ్ చేతిలో 7-11, 6-11, 4-11, 6-11 తేడాతో వరుస గేమ్‌లలో ఓడిపోయి రౌండ్ ఆఫ్ 16లోనే పోటీల నుండి నిష్క్రమించింది. ఆమె అంతకుముందు ఆడిన మూడు మ్యాచ్‌లలోనూ గెలిచి తన గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచింది, కానీ ఆ జోరును కొనసాగించలేక ఒక ప్రధాన పతకాన్ని కోల్పోయింది. డాకర్ యూత్ ఒలింపిక్స్‌లో భారతదేశం ఇప్పటివరకు ఒక రజతం, రెండు కాంస్యాలు గెలుచుకుంది. టీనేజర్ ఖుష్బూ రాజక్‌భాయ్ పోడియంను చేరిన రెండవ భారతీయ జూడో క్రీడాకారిణిగా నిలిచి రజత పతకంతో తన ప్రస్థానాన్ని ముగించగా, స్విమ్మింగ్ సంచలనం ధినిధి దేశింఘు మహిళల 100 మీటర్ల ఫ్రీస్టైల్ ఈవెంట్‌లో కాంస్య పతకంతో తన అద్భుతమైన ప్రస్థానాన్ని కొనసాగించింది.

చెన్నై ఓపెన్‌లో మాయు, వైష్ణవి గెలుపు

చెన్నై: భారత టీనేజ్ టెన్నిస్ స్టార్ మాయా రాజేశ్వరన్ రేవతి, వైష్ణవి అడ్కర్ సంచలనాత్మక విజయాలు సాధించి, తమ తొలి డబ్ల్యూటిఎ టూర్ స్థాయి విజయాలను కైవసం చేసుకున్నారు. చెన్నై ఓపెన్‌లో ఈ చిరస్మరణీయ డబుల్ విజయంతో టోర్నమెంట్‌కు కొత్త వెలుగులు అలుముకుంది. మాయా తన కెరీర్‌లోనేఅతిపెద్ద విజయం కోసం, ప్రపంచ 115వ ర్యాంకర్, ఎనిమిదో సీడ్ అయిన కటార్జినా కావాను ఉత్కంఠభరితమైన మూడు సెట్ల పోరులో ఓడించగా, వైష్ణవి నిర్ణయాత్మక సెట్‌లో 3-5తో వెనుకబడినప్పటికీ కఠినమైన పోరులో బ్రిటన్‌కు చెందిన జోడీ బురేజ్‌ను 3-6 6-3 7-5 తేడాతో అధిగమించింది. నిర్ణయాత్మక సెట్‌లో మాయా 2-5తో వెనుకబడినప్పటికీ, ఓటమిని అంగీకరించని స్ఫూర్తితో పోరాడి, రెండు గంటల 27 నిమిషాల పోరులో పోలిష్ క్రీడాకారిణిని 6-4 2-6 7-6(5) తేడాతో ఓడించింది. 669వ ర్యాంకులో ఉన్న ఈ పోరాటపటిమ గల భారత క్రీడాకారిణి, తనకు ఇచ్చిన వైల్డ్ కార్డ్‌ను సార్థకం చేసుకుంది. తన కంటే దాదాపు రెట్టింపు వయసున్న 33 ఏళ్ల క్రీడాకారిణి రెండవ, మూడవ సెట్లలో పలుమార్లు తీవ్ర ఒత్తిడికి గురిచేసినప్పటికీ, ఆమె మ్యాచ్‌లో ఏ దశలోనూ ఓటమిని అంగీకరించకుండా దూసుకెళ్లింది.

తొలి వన్డేలో భారత్ ఘన విజయం

5 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ చిత్తు

ఆక్లాండ్: న్యూజిలాండ్‌తో మూడు వన్డేల సిరీస్‌ను టీమిండియా విజయంతో ప్రారంభించింది. ఆక్లాండ్‌లో బుధవారం జరిగిన తొలి వన్డేలో ఆతిథ్య జట్టును 5 వికెట్ల తేడాతో ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 40.2 ఓవర్లలో 185 పరుగులకు ఆలౌటైంది. అనంతరం డీఎల్ఎస్ పద్ధతిలో భారత్ ముందు 32 ఓవర్లలో 143 పరుగుల లక్ష్యాన్ని ఉంచారు. టీమిండియా 22.4 ఓవర్లలోనే ఐదు వికెట్లు కోల్పోయి 144 పరుగులు చేసి గెలిచింది. మరో 56 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందుకుంది. టాస్ గెలిచిన భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. అర్ష్‌దీప్ సింగ్ ఆరంభంలోనే విల్ యంగ్, హెన్రీ నికోల్స్‌ను పెవిలియన్‌కు పంపి కివీస్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. ఆ తర్వాత గుర్నూర్ బ్రార్ తన స్పీడు, బౌన్స్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. టిమ్ సీఫర్ట్ 38 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలువగా, డారిల్ మిచెల్ 28, గ్లెన్ ఫిలిప్స్ 30 పరుగులు చేశారు. అర్ష్‌దీప్ 10 ఓవర్లలో 70 పరుగులిచ్చి 4 వికెట్లు, గుర్నూర్ 3 వికెట్లు, అన్షుల్ కాంబోజ్ 2 వికెట్లు తీసుకున్నారు. దీంతో న్యూజిలాండ్ 185 పరుగులకే పరిమితమైంది. 186 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు తొలి ఓవర్‌లోనే షాక్ తగిలింది. కైల్ జేమీసన్ బౌలింగ్‌లో రోహిత్ శర్మ డకౌట్‌గా వెనుదిరిగాడు. అయితే వన్‌డౌన్‌లో వచ్చిన విరాట్ కోహ్లీ, గిల్ కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. గిల్ 37 పరుగులు చేసి రెండో వికెట్‌గా వెనుదిరగ్గా, కోహ్లీ మాత్రం బౌండరీలతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. కేవలం 35 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసినా చివరకు 51 బంతుల్లో 74 పరుగులు చేసి జాకబ్ డఫీ బౌలింగ్‌లో ఔటయ్యాడు. వెంటనే అక్షర్ పటేల్ కూడా పరుగులేమీ చేయకుండానే పెవిలియన్ చేరాడు.

ఆ తర్వాత శ్రేయస్ అయ్యర్ 15 పరుగులు చేసి ఔటయ్యాడు. కేఎల్ రాహుల్, మిగతా బ్యాటర్లు లక్ష్యాన్ని పూర్తి చేసే బాధ్యత తీసుకుని విజయాన్ని అందించారు. దీంతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది.

ఐసిసి ర్యాంకింగ్స్:

బౌలింగ్‌లో టాప్ మిచెల్ స్టార్క్

బ్యాటింగ్‌లో నం1: అభిషేక్

దుబాయ్: ఐసీసీ విడుదల చేసిన ర్యాంకింగ్స్ జాబితాలో క్రికెట్ ప్రపంచాన్ని కుదిపేసేలా అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. బుధవారం విడుదల చేసిన ఈ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా సీనియర్ ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ మళ్లీ టెస్ట్ బౌలింగ్ విభాగంలో అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. కేవలం ఒక్క వారం వ్యవధిలోనే దక్షిణాఫ్రికా పేసర్ మార్కో యాన్సెన్ నుంచి నంబర్ వన్ కిరీటాన్ని ఆయన తిరిగి సొంతం చేసుకున్నారు. సౌతాఫ్రికా గడ్డపై జరిగిన మూడో టెస్ట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఓటమి పాలైనప్పటికీ, మిచెల్ మాత్రం ఏకంగా 11 వికెట్లు పడగొట్టి అదరగొట్టాడు. దీంతో ఆయన ఖాతాలో 881 రేటింగ్ పాయింట్లు చేరాయి. అంతకుముందు అగ్రస్థానంలో ఉన్న మార్కో యాన్సెన్ 875 పాయింట్లతో రెండో స్థానానికి పడిపోయాడు. ఇదే సిరీస్‌లో అద్భుతంగా రాణించిన మరో ప్రొటీస్ స్పిన్నర్ సైమన్ హార్మర్ తొమ్మిదవ స్థానానికి ఎగబాకారు. బ్యాటర్ల విభాగంలో ఇటీవల అద్భుతమైన ఫామ్‌లో ఉన్న టీమిండియా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ రెండు స్థానాలు మెరుగుపరుచుకుని ఏడో స్థానానికి చేరుకున్నారు. ఈ జాబితాలో మరో ఓపెనర్ అభిషేక్ శర్మ తొలి స్థానంలో కొనసాగుతుండగా, ఇషాన్ కిషన్ మూడో స్థానంలో ఉన్నారు. మరోవైపు న్యూజిలాండ్ ప్లేయర్ గ్లెన్ ఫిలిప్స్ భారత్‌తో జరిగిన సిరీస్‌లో అద్భుతంగా రాణించి ఏకంగా 13 స్థానాలు ఎగబాకి 24వ స్థానాన్ని సొంతం చేసుకున్నారు. పాకిస్థాన్ ఫాస్ట్ బౌలర్ షాహీన్ అఫ్రిది ఒక స్థానం ఎగబాకి ఐదో స్థానానికి చేరుకున్నారు. హారీస్ రౌఫ్ ఐదు స్థానాలు మెరుగుపరుచుకుని 24వ స్థానానికి వెళ్లారు. శ్రీలంకతో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో అద్భుతమైన సెంచరీ బాదిన ఓపెనర్ ఫఖర్ జమాన్ తొమ్మిది స్థానాలు ఎగబాకి 37వ స్థానానికి చేరుకున్నారు.

అరబిందో రాబడి రూ.10,623కోట్లు

హైదరాబాద్, నవంబరు 4: ఔషధ తయారీ సంస్థ అరబిందో ఫార్మా తన ఆర్థిక పనితీరులో రికార్డు నమోదుచేసింది. సెప్టెంబరు త్రైమాసికంలో కంపెనీ రూ.10,263 కోట్ల అత్యధిక ఆదాయాన్ని సాధించింది. గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే ఆదాయంలో 23.9 శాతం వృద్ధి నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లలో బలమైన వ్యాపార విస్తరణ, సమర్థవంతమైన నిర్వహణ ఈ వృద్ధికి దోహదపడ్డాయి. కంపెనీ నిర్వహణ లాభదాయకతలోనూ గణనీయమైన పురోగతి సాధించింది. ఎబిడిటా 28.5 శాతం పెరిగి రూ.2,156 కోట్లకు చేరింది. ఎబిడిటా మార్జిన్ 75 బేసిస్ పాయింట్లు మెరుగుపడి 21 శాతానికి చేరుకుంది. పన్నులకు ముందు లాభం 32.7 శాతం వృద్ధితో రూ.1,691 కోట్లకు, నికర లాభం 32.5 శాతం పెరుగుదలతో రూ.1,124 కోట్లకు చేరింది. అరబిందో ఫార్మా అన్ని ప్రధాన అంతర్జాతీయ మార్కెట్లలో మంచి వృద్ధిని నమోదు చేసింది. అమెరికా వ్యాపారం 25 శాతంవృద్ధితో రూ.4,555కోట్లకు చేరింది. యూరప్ వ్యాపారం 27 శాతం వృద్ధితో రూ.3,161 కోట్లకు పెరిగింది. గ్రోత్ మార్కెట్స్ విభాగం 16 శాతం వృద్ధితో రూ.1,026 కోట్ల ఆదాయాన్ని సాధించింది. కంపెనీ మొత్తం ఆదాయంలో అంతర్జాతీయ వ్యాపారం సుమారు 92 శాతం వాటాను కలిగి ఉంది. ఇది ప్రపంచ మార్కెట్లలో అరబిందో ఫార్మా విస్తృత కార్యకలాపాలకు నిదర్శనంగా నిలుస్తోంది. లానెట్ కంపెనీ కొనుగోలు చేయడం ద్వారా అమెరికా మార్కెట్లో అరబిందో ఫార్మా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది. ఈ త్రైమాసికంలో వ్యూహాత్మక మూలధన వ్యయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత కూడా అరబిందో ఫార్మా 146 మిలియన్ అమెరికన్ డాలర్ల ఉచిత నగదు సాధిం చింది. సెప్టెంబరు చివరి నాటికి పెట్టుబడులతో కలిపి కంపెనీ నికర నగదు నిల్వలు రూ.1,812 కోట్లుగా నమోదయ్యాయి దీర్ఘకాలిక ఉత్పత్తుల అభివృద్ధి, వినూత్న ఔషధాల తయారీ కోసం కంపెనీ పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలపై పెట్టుబడులను కొనసాగిస్తోంది. ఈ త్రైమాసికంలో ఆర్అండ్‌డి కోసం రూ.376 కోట్లు ఖర్చు చేసింది. వాటాదారులకు ఒక్కో షేరుకు రూ.7 మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది.

వచ్చే ఆదివారమే ముహూరత్ ట్రేడింగ్

ముంబయి, నవంబరు 4: భారతీయ స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లకు దీపావళి పండుగ కేవలం వెలుగుల పండుగ మాత్రమే కాదు. కొత్త ఆర్థిక సంవత్సరమైన సంవత్ 2083కి శ్రీకారం చుట్టే శుభ సమయం. ప్రతీ యేటా దీపావళి లక్ష్మీ పూజ రోజున బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రత్యేకంగా నిర్వహించే ముహూరత్ ట్రేడింగ్ షెడ్యూల్ ఖరారైంది.

ఈ రోజున ట్రేడింగ్ చేయడం వల్ల సంవత్ పొడవునా ఐశ్వర్యం, సంపద వృద్ధి చెందుతాయని ఇన్వెస్టర్లు విశ్వసిస్తారు. ఈసారి నవంబరు 8 ఆదివారం రోజున లక్ష్మీ పూజ పర్వదినాన ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో ఈ ప్రత్యేక ప్రత్యక్ష ట్రేడింగ్ సెషన్‌ను నిర్వహించనున్నారు. బ్లాక్ డీల్ విండో మధ్యాహ్నం 1:50 నుంచి 2:05 వరకు ఉంటుంది. ప్రీఓపెన్ సెషన్ మధ్యాహ్నం 2:05 నుంచి 2:20 వరకు సాధారణ ఈక్విటీ మార్కెట్ మధ్యాహ్నం 2:20 నుంచి 3:30 వరకు. ఎఫ్అండ్ డెరివేటివ్స్ మార్కెట్: మధ్యాహ్నం 2:20 పీఎం నుంచి 3:40 వరకు సాగుతుంది. క్లోజింగ్ సెషన్ మధ్యాహ్నం 3:50 నుంచి 4 పిఎం వరకు ఉంటుంది.

ముహూరత్ ట్రేడింగ్ అనేది కేవలం సాంకేతిక లేదా ప్రతీకాత్మకమైనది కాదు. ఈ సెషన్‌లో మీరు కొనుగోలు లేదా విక్రయం చేసే ప్రతి షేరు సాధారణ ట్రేడింగ్ రోజు లాగే అసలైన సెటిల్మెంట్ బాధ్యతను కలిగి ఉంటుంది. చాలా మంది ఇన్వెస్టర్లు తమ పోర్ట్ ఫోలియోకు మంచి క్వాలిటీ ఉన్న బ్లూచిప్ షేర్లను టోకెన్ ప్రాతిపదికన కొనుగోలు చేసి సంవత్ ప్రారంభాన్ని జరుపుకుంటారు. సాధారణంగా 1 గంట లేదా 1 గంట 10 నిమిషాలు మాత్రమే మార్కెట్ నడవడం వల్ల స్వల్పకాలికంగా మార్కెట్లో హెచ్చుతగ్గులు కనిపించే అవకాశం ఉంది. మీ బ్రోకరేజ్ ప్లాట్ ఫారమ్ అనుమతించే టైమింగ్స్, ఆఫ్ మార్కెట్ ఆర్డర్ రూల్స్ ముందే తనిఖీ చేసుకోవడం శ్రేయస్కరం.

ఐపిఒకు వస్తున్న

రేజర్ పే

రూ.6వేల కోట్ల సమీకరణ టార్గెట్

ముంబయి, నవంబరు 4: దేశీయ స్టాక్ మార్కెట్లోకి ప్రవేశించేందుకు మరో ప్రముఖ ఫిన్‌టెక్ దిగ్గజం రేజర్ పే సిద్ధమైంది. ఐపిఒ ద్వారా రూ. 6000 కోట్ల మేర నిధులు సమీకరణ లక్ష్యంగా కంపెనీ దాఖలు చేసిన దరఖాస్తుకు భారతీయ మూలధన మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. రహస్యవిభాగానికి చెందిన కాన్ఫిడెన్షియల్ రూట్‌లో పత్రాలు దాఖలు చేసింది. ప్రాథమిక మార్కెట్ ద్వారా దాదాపు 5 బిలియన్ డాలర్లు అంటే భారత దేశ కరెన్సీలో దాదాపు రూ. 47 వేల కోట్లు మార్కెట్ విలువను సాధించే దిశగా ప్రణాళికలు రచిస్తోంది. రేజర్ పే జూన్ నెలలోనే కాన్ఫిడెన్షియల్ రూట్ ద్వారా సెబీవద్ద ముసాయిదా పత్రాలు దాఖలు చేసింది. సెబీ తుది అనుమతులు ఇచ్చే వరకు ఈ కాన్ఫిడెన్షియల్ ఐపిఒ ముసాయిదా పత్రాల వివరాలు సాధారణ ప్రజలకు అందుబాటులోకి రావు. 2014లో శశాంక్ కుమార్, హర్షిల్ మాథుర్ కలిసి ఫిన్‌టెక్ సంస్థ రేజర్ పేను స్థాపించారు. తన వ్యాపారాన్ని వేగంగా విస్తరించిన ఈ ఫిన్‌టెక్ సంస్థ 1 బిలియన్ డాలర్ల విలువైన కంపెనీగా 2020లో యూనికార్న్ జాబితాలోకి ప్రవేశించింది. ఫోన్ పే వంటి ఇతర పోటీ ఫిన్‌టెక్ కంపెనీలు అంతర్జాతీయ మార్కెట్ హెచ్చుతగ్గుల కారణంగా తమ ఐపీఓ ప్రణాళికలను తాత్కాలికంగా వాయిదా వేసుకోగా, రేజర్ పే సెబీ అనుమతి సాధించడం గమనార్హం.

ఐదోరోజూ లాభాల్లోనే

సెన్సెక్స్, నిఫ్టీ

ముంబయి, నవంబరు 4: దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాలతో ముగిశాయి. రోజంతా తీవ్ర ఒడుదొడుకులకు లోనైన సూచీలు చివర్లో కొనుగోళ్ల మద్దతుతో పుంజుకున్నాయి. దీంతో వరుసగా ఐదో సెషన్‌లోనూ లాభాలు నమోదయ్యాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 383.55 పాయింటు పెరిగి 77,301.40 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 149.75 పాయింట్లు లాభపడి 23,960.60 వద్ద ముగిసింది. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు కొద్దిసేపటికే ఒత్తిడికి లోనై నష్టాల్లోకి జారుకున్నాయి. సెన్సెక్స్ ఓ దశలో 76,604.85 కనిష్ఠ స్థాయిని తాకింది. అక్కడి నుంచి కోలుకుని 77,396.04 గరిష్ఠ స్థాయికి చేరింది. నిఫ్టీ కూడా 23,696.15 కనిష్ఠ స్థాయి నుంచి పుంజుకుని 23,960.60 వద్ద ట్రేడింగ్ ముగించింది. బ్యాంకింగ్, ఆటో, మెటల్, మీడియా రంగాల షేర్లలో కొనుగోళ్లు సూచీలకు అండగా నిలిచాయి. సెన్సెక్స్ షేర్లలో భారత్ ఎలక్ట్రానిక్స్ (బిఇఎల్) 4.56 శాతం లాభంతో అగ్రస్థానంలో నిలిచింది. టైటాన్ 4.28 శాతం, ఇండిగో 2.39 శాతం, బజాజ్ ఫైనాన్స్ 2.38 శాతం, ఐటిసి 2.32 శాతం చొప్పున పెరిగాయి. అదానీ పోర్ట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ షేర్లలోనూ కొనుగోళ్లు కనిపించాయి. ఐటీ షేర్లు మార్కెట్ లాభాలకు కొంతమేర అడ్డుకట్ట వేశాయి. టిసిఎస్ 2.70 శాతం నష్టంతో సెన్సెక్స్‌లో అత్యధికంగా పడిపోయింది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ 2.23 శాతం, ఇన్ఫోసిస్ 1.65 శాతం చొప్పున నష్టపోయాయి. ఎటర్నల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఏషియన్ పెయింట్స్ షేర్లు కూడా నష్టాల్లో ముగిశాయి రంగాల వారీగా చూస్తే నిఫ్టీ మీడియా సూచీ 5.15 శాతం లాభంతో అగ్రస్థానంలో నిలిచింది. మెటల్ 2.80 శాతం, రియల్టీ 2.85 శాతం, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 2.04 శాతం, ఎఫ్ఎంసిజి 1.50 శాతం చొప్పున పెరిగాయి. ఆటో, ఫైనాన్షియల్ సర్వీసెస్, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఫార్మా సూచీలు కూడా లాభపడ్డాయి. నిఫ్టీ ఐటీ 1.50 శాతం క్షీణించింది. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2 శాతం, మిడ్‌క్యాప్ 100 సూచీ 1.55 శాతం పెరిగాయి. మార్కెట్ ఒడుదొడుకులను సూచించే ఇండియా విక్స్ 2.83 శాతం తగ్గి 15.28కి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు స్వల్పంగా తగ్గాయి. డబ్ల్యూటీఐ క్రూడ్ బ్యారెల్ 95.95 డాలర్ల వద్ద, బ్రెంట్ క్రూడ్ 102.84 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.

INTERNATIONAL DISTRIBUTION BY
SONY PICTURES
MONSTER MIND
NAMIT MALHOTRA'S
రామాయణం
OUR TRUTH. OUR HISTORY.
DIRECTED BY NITESH TIWARI
YEH RAM KE YUG KA AARAMBH HAI
IN CINEMAS IN HINDI, KANNADA, TELUGU, TAMIL AND MALAYALAM
IN CINEMAS TODAY
EXPERIENCE IT IN 3D
IN ALL PREMIUM FORMATS WORLDWIDE
Prime Focus
VFX BY DNEG
FILMED FOR IMAX
SVC RELEASE

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సోషల్ మీడియాతో కుంగుబాటు !

టీనేజ్ పిల్లలకు చాలా కీలకం ఎందుకంటే ఈ దశలో శారీరకంగా, మానసికంగా వాళ్లు ఎదుర్కొనే సవాళ్లెన్నో. దీనికి తోడు చుట్టూ ఉండే పరిస్థితులూ వాళ్లని ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. అలాంటివాటిలో సోషల్ మీడియా ఒకటి. ఇది వాళ్ల మానసిక ఆరోగ్యంపై చూపే ప్రభావం అయితే, టీనేజ్ అబ్బాయిలతో తాజా, అమ్మాయిలు ఎక్కువగా మానసిక సమస్యల బారిన పడుతున్నట్లు యూరోపియన్ చైల్డ్ అండ్ అడాలసెంట్ సైకియాట్రీ తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. దీని కోసం శాస్త్రవేత్తలు సుమారు రెండు దశాబ్దాలపాటు కౌమార దశలో ఉన్న వ్యాధిని పరిశీలించారు. మానసిక సమస్యలను ఎదుర్కొనే బాలికల నిష్పత్తి... వో 10 శాతంగా ఉంటే, 2024-25 నాటికి అది 30శాతానికి చేరింది. సామాజిక లు ఎక్కువగా ఉపయోగించడమే దీనికి కారణమట. ప్రతిదీ పరిపూర్ణంగా ఉండాలనుకోవడం, అందరూ మెచ్చుకోవటం, రూపానికి అధిక ప్రాధాన్యతనివ్వడం, సైబర్ బుల్లీయింగ్... వంటివన్నీ టీనేజ్ అమ్మాయిల్లో బాడీ ఇమేజ్‌లను తీసుకొస్తున్నాయట. ఈ మానసిక వేదన వల్ల వారిలో ఆందోళన, కుంగుబాటు, డిజార్డర్ ఏర్పడుతున్నాయట. అదే అబ్బాయిల్లో అయితే ప్రవర్తనాలోపాలు, నలుగురితో కలవలేకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. కోవిడ్19 తరవాత టీనేజ్ మానసిక ఆరోగ్యం కాస్త మెరుగు పడ్డప్పటికీ అమ్మాయిలు, అబ్బాయిల్లో ఈ వ్యత్యాసం ఇంకా ఉంది. కాబట్టి, సోషల్ మీడియా వాడకంపై పిల్లలపై నియంత్రణ అవసరమే. □

ముఖాన్ని మిల మిల ..

అరటిపండు, టీస్పూను నిమ్మరసం, టీస్పూను తేనె తీసుకుని అన్నీ మిక్సీలో వేసి మెత్తగా చేయాలి. ముఖాన్ని శుభ్రంగా కడిగి పొడి టవల్‌తో తుడిచి ఆ మిశ్రమాన్ని పట్టించి పావుగంట తరవాత గోరువెచ్చని నీళ్లతో కడగాలి. అరటిపండులోనిఎ, బి, ఇ విటమిన్లూ పొటాషియం అన్నీ కలిసి ముఖంమీద ఉన్న మచ్చల్ని పోగొట్టి చర్మాన్ని మృదువుగా చేస్తాయి. లేదా రెండు టేబుల్‌స్పూన్ల సెనగపిండిలో నాలుగు టేబుల్‌స్పూన్ల రోజ్‌వాటర్ పోసి పేస్టులా చేసి ముఖానికి పట్టించి 20 నిమిషాల తరవాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఇది చర్మం మీదున్న టాక్సిన్లనీ మృతకణాలనీ తొలగించి మెరిసేలా చేస్తుంది. టేబుల్‌స్పూను బేకింగ్‌సోడాలో ఒకటిన్నర టీస్పూన్ల నీళ్లు పోసి పేస్టులా కలిపి ముఖంమీద మర్దన చేసినట్లుగా రుద్ది ఐదు నిమిషాల తరవాత గోరువెచ్చని నీళ్లతో కడిగేసినా మచ్చలన్నీ పోయి తేటగా అవుతుంది. బొప్పాయిపండు ముక్కని తీసుకుని దానికి టీస్పూను నిమ్మరసం, టీస్పూను పాలుజోడించి మిక్సీలో మెత్తగా రుబ్బాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి 20 నిమిషాల తరవాత కడిగేసినా ఫలితం ఉంటుంది. ఇందులోని నిమ్మరసం, బొప్పాయి కలిసి చర్మాన్ని బ్లీచ్ చేస్తే, పాలు మృదువుగా మెరిసేలా చేస్తాయి. □

నాణ్యమైన నిద్రే బెస్ట్!

‘

తొందరగా నిద్రపోయి తొందరగా మేల్కోవాలి... చాలామంది చెప్పే విజయ సూత్రాల్లో ఇది ఓ ఇల్లు, ఆఫీసు పనులతో రకరకాల సమయాల్లో నిద్రించే అమ్మాయిల శాతమూ ఎక్కువే కదా! అలాంటి వారికి విజయం దక్కనట్లేనా? అంటే కాదని అంటున్నాయి తాజా అధ్యయనాలు. లండన్‌లోని ఇంపీరియల్ కాలేజీలో నిద్రవేళలు, మెదడు పనితీరుపై వాటి అధ్యయనాలు జరిగాయి. పరిశోధన కోసం 26వేలమందిని ఎంపిక చేస్తారు. అందులో వాళ్ల రీజనింగ్, ప్రతి స్పందించడం, జ్ఞాపకశక్తి, తెలివితేటలను పరీక్షించారట. నిద్రనుంచి మేల్కొనే అలవాటు వారికంటే ఆలస్యంగా నిద్రించే వారే చురుగ్గా ఉన్నారనీ, వాళ్ల ఐక్యూ కూడా ఎక్కువగా ప్రస్తావించారు. మామూలుగా వేకువ జామున లేచిన వారు పని చేయగల సామర్థం ఎక్కువని అనుకుంటాం. కానీ, ఈ పరిశోధనలను బట్టి చురుకుదనం అనేది మనం నిద్రలేచే సమయాన్ని బట్టి ఉంటుంది, ఆ నిద్ర ఎంత నాణ్యంగా ఉందనే దానిపై ఆధారపడి ఉంటుం దన్నది నిపుణుల అభిప్రాయం. గాఢ నిద్ర వల్ల జ్ఞాపకశక్తి, సమస్య పరిష్కార నైపుణ్యాలు, సృజనాత్మకత, ఉత్పాదకతలు పెరుగుతాయి. తొందంగా నిద్రలేవాలనే ఉద్దేశంతో చాలామంది

చాలా నిద్ర పోతున్నారట. దీనివల్ల.... నిద్రలేమి సమస్యలు వచ్చి, అవి మెదడుపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయట. ప్రతిఒక్కరికీ జీవగడియారాలు వేరుగా ఉంటాయి. వాటిని బట్టి, కొంతమంది తొందరగా నిద్రలేస్తే, మరికొందరు ఆలస్యంగా నిద్రలేవొచ్చు. కాబట్టి, ఫలానా వేళలే సరైనవి అన్న నియమం పెట్టుకునే కంటే నాణ్యమైన నిద్ర ఉందా లేదా అన్నదే కీలకమని అభిప్రాయం. కాబట్టి, వీటిని దృష్టిలో ఉంచుకుని జీవన విధానాలను పాటిస్తే విజయం తథ్యం! □

విమర్శలకు కలత వలదు!

ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

వ్యథ

ప్రశ్న: నా తప్పు లేకుండా ఎవరైనా విమర్శిస్తే తట్టుకోలేకపోతున్నాను. కొంతమంది అనవసరంగా విమర్శిస్తూ, నాకు అప్రతిష్ఠ కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. నేను ఒక వైద్యురాలిని. ఒక్కోసారి రోగులతో ఎక్కువ సమయం గడపడం వల్ల అలసిపోతుంటాను. మరికొన్ని సందర్భాల్లో ఫోన్‌ను సైలెంట్ మోడ్‌లో పెట్టి పనిలో నిమగ్నమై ఉండటం వల్ల కొందరికి ఇబ్బంది కలుగుతుంది. అయితే, నా పరిస్థితిని అర్థం చేసుకోకుండా నాకు గర్వం, అహంకారం ఆపాదిస్తూమాట్లాడుతుంటారు. కొందరు గొడవ పడటానికే వచ్చినట్లుగా వ్యవహరిస్తుంటారు. అలాంటి పరిస్థితుల్లో మనస్తాపానికి గురవుతున్నాను. ఒత్తిడి పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితులను తట్టుకుని ప్రశాంతంగా ఉండేందుకు తగిన మార్గాలు సూచించండి.

– డాక్టర్ భారతి (పేరు మార్చాను), వైజాగ్.

జవాబు: అమ్మా! కొన్ని సందర్భాల్లో విమర్శకులు కూడా మనకు మార్గదర్శకులవుతారు. అయితే, ప్రతి విమర్శా మన మంచిని కోరుతూ చేసేది కాదు. కొందరు ఈర్ష్య, ద్వేషం, పోటీతత్వం లేదా అపార్థాల వల్ల విమర్శిస్తుంటారు. మరికొందరు మన పరిస్థితులను అర్థం చేసుకోలేక అపోహలకు లోనవుతారు. అందువల్ల ప్రతి విమర్శకూ బాధపడటం, ప్రతి విమర్శకుడితో వాదనకు దిగడం వల్ల అనవసరమైన ఒత్తిడికి గురవుతాం. విన్న వెంటనే కోపంతోనో, ఆత్మరక్షణ ధోరణితోనో సమాధానం ఇవ్వకండి. కొద్దిసేపు మౌనంగా ఉండి, భావోద్వేగాలు తగ్గిన తర్వాత స్పందించండి. ఎదుటివారు ఉద్దేశం గమనించి ఆలోచించండి. విమర్శలో నిజం ఉంటే స్వీకరించండి. అవసరమైతే వివరణ ఇవ్వండి. వైద్యురాలిగా మీరు రోగులకు ఎక్కువ సమయం కేటాయించడం మీ వృత్తిపరమైన బాధ్యత. ఫోన్ సైలెంట్ మోడ్‌లో ఉండటం కూడా పనిలో భాగమే కావచ్చు. అయితే, ఫోన్ అందుబాటులో లేనప్పుడు వీలైతే ముందుగానే సమాచారం ఇవ్వండి. దీనివల్ల అపార్థాలకు అవకాశం తగ్గుతుంది. మీ పరిస్థితిని ప్రశాంతంగా వివరించండి. ప్రతి ఒక్కరికీ పదేపదే సంజాయిషీ ఇచ్చుకోవాల్సిన అవసరం లేదు. విమర్శకుల మాటల్లో స్పష్టత లేనప్పుడు వివరణ కోరండి.మీ తప్పు ఉంటే అంగీకరించండి. అనవసరమైన వాదన లకు దూరంగా ఉంటూ, మీ మనశ్శాంతికి ప్రాధాన్యమివ్వండి. ప్రతి ఒక్కరినీ సంతృప్తిపరచడం ఎవరికీ సాధ్యం కాదు. మనం ఎంత మంచిగా ఉన్నా, మనల్ని తప్పుగా అర్థం చేసుకునేవారు ఉంటారు. అలాంటి వారి మాటల గురించి పదేపదే ఆలో చిస్తూ విలువైన సమయాన్ని, శక్తిని వృథా చేసుకోవద్దు. రోజూ కొంతసేపు నడక, ధ్యానం, యోగా లేదా మీకు ఇష్టమైన పనులకు కేటాయించండి. ఒత్తిడి ఎక్కువగా ఉంటే తగినంత విశ్రాంతి తీసుకోండి. నిర్మాణాత్మకమైన విమర్శ నుంచి పాఠం నేర్చుకోండి. నిరాధారమైన విమర్శను పట్టించు కోకుండా వదిలేయండి. అపార్థాలను సహనంతో తొలగించండి. ఇతరుల అభిప్రాయాల కంటే మీ నిజాయితీ, ప్రవర్తన, పనితీరుకే ప్రాధాన్య మివ్వండి. విమర్శలకు కలత చెందకుండా, వాటిలోని మంచిని స్వీకరించి ముందుకు సాగగలిగితే విమర్శకులు కూడా మీకు మార్గదర్శకులవుతారు. □

తెర తీయగ రాదా !



కాకా మహాజన్ మిత్రుడికి సాకారోపాసన నచ్చదు. కానీ బాబా గురించి తెలుసుకోవాలని.. ఒకరోజు మహాజన్తో కలిసి షిర్డీకి బయల్దేరాడు. దారిలో ‘నేను సాయికి నమస్కరించడం, కాళ్లకు మొక్కడం వంటి పనులు చేస్తాను’ అని కాకతో ముందుగానే చెప్పాడు. అలాగేనన్నాడు మహాజన్. అయితే సాయిబాబా ఉన్న మసీదు మెట్లు ఎక్కుతుండగా ‘ఆవోజీ’ అంటూ ఆహ్వానించాడు సాయి. ఆ స్వాగత వచనం మహాజనికి సాయి స్వరంలోనే వినిపించినా.. అతడి మిత్రుడికి మాత్రం చనిపోయిన తండ్రి స్వరంలా తోచింది. దాంతో అతడు పరమానందభరితుడై సాయికి సాష్టాంగ నమస్కారం చేశాడు. బాబాకి దక్షిణ ఇవ్వాలనుకుంటున్నట్లు కాకతో నసిగాడు. అన్నీ తెలిసిన బాబా ‘నీ మిత్రుడికి మనస్ఫూర్తిగా దక్షిణ ఇవ్వడం తెలియదు’ అన్నాడు. తన మనసులో ఉన్న భావాలన్నీ సాయి గ్రహించటం చూసి ఆశ్చర్యపోయిన మిత్రుడుక్షమించమంటూ 17 రూపాయలు సాయికి దక్షిణగా ఇచ్చాడు. దానికి సాయి నవ్వుతూ ముందు ఆ నూనె తెరను తీసేయ్.. అప్పుడు నేను స్పష్టంగా కనిపిస్తాను అన్నాడు. అయితే

ఆ మిత్రుడికి సాయిబాబా మాటల్లోని మర్మమేమిటో అర్థమవక.. అయోమయంగా చూశాడు. అది గమనించిన సాయి నూనె తెర నుంచి చూస్తే సరిగా కనిపించదు. అహంకారపు తెరకు సంకేతం నూనె. అందుకే దాన్ని తీసేయమన్నాను అన్నాడు.ఆ మాటలు విని అతడు

ధనియా పంజిరి

ధనియాల పొడి: 1/3 కప్పు , తామర గింజలు: 1/2 కప్పు , సార పలుకులు: 1 టేబుల్ స్పూను , యాలకులు: 1 టేబుల్ స్పూను , చక్కెర పొడి: రెండున్నర టేబుల్ స్పూన్లు , జీడిపప్పు: రెండున్నర టేబుల్ స్పూన్లు, కొబ్బరిపొడి: అరకప్పు, నెయ్యి: 3/4 కప్పు

తయారీ: ఒక గిన్నెలో నెయ్యి వేసి తామరగింజలు గోధుమ రంగులోకి మారేదాకా వేయించి పక్కనుంచాలి. తర్వాత మరో గిన్నెలో కాస్త నెయ్యి తీసుకొని, కొబ్బరిపొడి వేసి దోరగా వేయించుకోవాలి. తర్వాత జీడిపప్పులు, బాదం పప్పులు, సార పలుకులు వేసి బాగా వేయించాలి. పైనుంచి కొద్దిగా నెయ్యి వేయాలి. ధనియాల పొడి కూడా వేసి బాగా కలిపి మరో గిన్నెలోకి మార్చుకోవాలి. ఇందులో తామర గింజలు వేసి బాగా కలపాలి. పైనుంచి యాలకుల పొడి వేస్తే ధనియా పంజిరి సిద్ధమవుతుంది. □

‘దొంగ నా కొడుకు’లో క్యూట్ అండ్ బబ్లీ క్యారెక్టర్ చేశా:

– సుష్మితాశెట్టి

‘దొంగ నా కొడుకు’. మౌళి తనూజ్ ప్రశాంత్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాతో శ్రీను కంబాల దర్శకుడిగా పరిచయమవుతున్నారు.

మీ నేపథ్యం.. సినిమాల్లోకి రావాలనే ఆసక్తి ఎలా కలిగింది?

నేను హైదరాబాద్‌లోనే పుట్టి పెరిగాను. కాకపోతే మా గ్రాండ్ పేరెంట్స్ కన్నడ నుంచి 40 ఏళ్ల క్రితం ఇక్కడికి వచ్చారు. లీడ్ హీరోయిన్‌గా దొంగ నా కొడుకు నా మొదటి సినిమా. ఇంతకుముందు జగమే సంగీతం అనే వెబ్ సిరీస్ చేశాను.

ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?

ఇందులో చాలా క్యూట్ అండ్ బబ్లీ క్యారెక్టర్ చేశాను. కొంచెం తింగరి (నవ్వుతూ) క్యారెక్టర్. ఇందులో ఈశ్వర్ (మౌళి)ని చాలా ప్రేమిస్తుంది. తన ప్రేమ కోసం ఏదైనా చేస్తుంది.

మైత్రీ మూవీ మేకర్స్‌లో పని చేయడం ఎలా అనిపించింది?

మైత్రీ మూవీ మేకర్స్‌లో వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. వెరీ బిగ్ ప్రొడక్షన్ హౌస్. పెద్ద స్టార్ సినిమాలతో పాటు మంచి కంటెంట్ ఉన్న కథలకు కూడా వాళ్లు సపోర్ట్ చేయడం చాలా ఆనందంగా ఉంది.

మౌళితో వర్క్ చేయడం గురించి?

మౌళి చాలా టాలెంటెడ్. చాలా హంబుల్‌గా ఉంటారు. తనతో వర్క్ చేయడం చాలా మంచి ఎక్స్‌పీరియన్స్. తనకి మరిన్ని మంచి అవకాశాలు రావాలని కోరుకుంటున్నాను.

కథ విన్న తర్వాత ఎలా అనిపించింది?

ఈ టైటిల్ వినగానే చాలా నచ్చింది. చాలా క్యాచీగా ఉంది. అందరూ రిలేట్ చేసుకునే ఫన్ టైటిల్. అలాగే కథ వినగానే చాలా నచ్చింది.

ఈ సినిమాలో డ్యాన్స్‌కు ఎంత ప్రాధాన్యత ఉంది?

ఇందులో ఒక డ్యాన్స్ నంబర్ ఉంది. అది కచ్చితంగా అందరినీ ఎంటర్‌టైన్ చేస్తుంది. అలాగే మౌళికి మరో సోలో సాంగ్ ఉంది. భవిష్యత్తులో మంచి డ్యాన్స్ సాంగ్స్‌తో నన్ను నేను ప్రూవ్ చేసుకోవాలని ఉంది.

టాలీవుడ్‌లో మీకు ఇష్టమైన డ్యాన్సింగ్ హీరోలు ఎవరు? రామ్ చరణ్, ఎన్టీఆర్ , అల్లు అర్జున్.

మ్యూజిక్ గురించి?

సింజిత్ చాలా టాలెంటెడ్ మ్యూజిషియన్. ఇది క్రైమ్ కామెడీ ఎంటర్‌టైనర్. దీనికి తగ్గట్టుగా చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు.

మీ డ్రీమ్ రోల్ ఏమిటి?

నాకు మహానటి సినిమా చాలా ఫేవరెట్. అందులో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. నాకు కూడా అలాంటి అన్ని ఎమోషన్స్ ఉన్న ఒక సినిమా చేయాలని ఉంది.

డైరెక్టర్ గురించి?

డైరెక్టర్ చాలా రిలాక్స్‌డ్‌గా ఉంటారు. ఇది ఆయన తొలి సినిమా. అయినా ఆయన ముఖంలో ఎప్పుడూ టెన్షన్ కనిపించదు. చాలా కూల్‌గా ఉంటారు.

‘ఈఎన్ఈ రిపీట్’తో ఎంజాయ్ చేస్తారు: తరుణ్ భాస్కర్

ఈఎన్‌ఈ రిపీట్లో తరుణ్ ప్రాణం పెట్టి చేశారు. మీరందరూ నవ్వుతారు, ఆనందంతో కన్నీళ్లు పెడతారు, సినిమా లో చాలా జరుగుతాయి: హీరో విశ్వక్ సేన్‌విశ్వక్ సేన్, అభినవ్ గోమఠం, వెంకటేష్ కాకుమాను, శ్రీనాథ్ మాగంటి, తరుణ్ భాస్కర్ ధాస్యం, సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి కల్ట్ సీక్వెల్ ఈఎన్‌ఈ రిపీట్ ట్రైలర్ లాంచ్ ఈ నగరానికి ఏమైంది సినిమా లోని క్రేజీ గ్యాంగ్ మళ్లీ కలుసుకోబో తున్న సమయం ఆసన్నమైయింది. ఈ కల్ట్ సినిమాకు సీక్వెల్‌గా రూపొందుతున్న ఈఎన్‌ఈ రిపీట్ నవంబర్ 19న విడుదల కానుంది. డైరెక్టర్ తరుణ్ భాస్కర్ మాట్లా డుతూ.. పెళ్లి చూపులు విజయం తఒరిజినల్ క్యారెక్టర్స్ అన్నీ మళ్లీ ఒక్కచోట చేరి తమ మధ్య ఉన్న స్నేహాన్ని, కామెడీని తెరపై పంచుకోవడం ప్రేక్షకులకు మంచి అనుభూతిని ఇస్తుంది. హీరో విశ్వక్‌సేన్ మాట్లా డుతూ.. టైమ్ ఎంత బాగుందంటే, స్క్రీన్ నంబర్ 2లో నా సినిమా నడుస్తోంది. స్క్రీన్ నంబర్ 4లో నా నెక్స్ట్ సినిమా ట్రైలర్ లాంచ్ అవుతోంది. ఈ ట్రైలర్ చూసినప్పుడు నిజంగా ఒక అద్భుతంలా అనిపించింది. నవంబర్ 19న నా సినిమా రిలీజ్ అవుతుంది. చాలా గర్వంగా వరల్డ్ వైడ్ రిలీజ్ అని చెప్పుకునే సినిమా ఇది. శ్రీనాథ్ మాగంటి మాట్లాడుతూ.. ఈ ట్రైలర్ చూసిన తర్వాత నాన్‌స్టాప్‌గా గూస్‌బంప్స్ వస్తూనే ఉన్నాయి. ఈ నగరానికి ఏమైంది సినిమా చూసినప్పుడు ఒక నటుడిగా కచ్చితంగా ఇలాంటి సినిమాల్లో భాగం కావాలనిపించింది. ఇందులో భాగం కావడానికి ఎనిమిది సంవత్సరాలు పట్టింది. అభినవ్ గోమఠం మాట్లాడుతూ.. ఈ సినిమాను మీ అందరి ప్రేమ కోసం చేశాం. ఈ నగరానికి ఏమైంది సినిమా రిలీజ్ అయినప్పుడు నేను పెద్దగా ఎవరికీ తెలియదు. కానీ ఆ సినిమా తర్వాత ఎంతగానో అభిమానించారు. మీ అందరి ప్రేమకు హృదయపూర్వక కృతజ్ఞతలు

‘పాకెట్ రాకెట్’ క్యూరియాసిటీ పెంచుతోన్న టీజర్

శ్రీలంక లో అందమైన రిసార్ట్ నుంచి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తోన్న ఓ యువకుడు ఈ ఫీలింగ్ ఏంట్రా ఇలా ఉంది.. కల కంటే రియాలిటీనే ఫస్ట్ టైమ్ బావుంద్ది అని అంటాడు. దానికి మరొకడు డోంట్ టాక్ టు మీ తెలుగు లైక్ లోకల్ బస్తీ గయ్స్.. ఐయామ్ ది ఓనర్ ఆఫ్.. అంటూ డైలాగ్ చెబుతాడు. అక్కడ నుంచి గ్యాంబ్లింగ్ జరిగే ప్రదేశాన్ని చూపిస్తారు.బస్తీలో ఉండే ఇద్దరు కుర్రాళ్లు చదువుకుంటూ బతకు వెళ్లదీయటానికి చాలా కష్టాలు పడుతుంటారు. ఇక జీవితం ఎప్పుడు బాగుపడుతుందా! అని ఫీల్ అవుతుంటారు. అలాంటి వాళ్ల జీవితంలో ఓ అందమైన అమ్మాయి ఎంట్రీ ఇస్తుంది. అప్పుడు వాళ్ల లైఫ్స్ ఎలాంటి మలుపులు తీసుకున్నాయి.ఆ అమ్మాయి.. ఇద్దరి ఫ్రెండ్స్‌ని శ్రీలంకకి ఎందుకు పంపిస్తుంది. అక్కడ నుంచి వాళ్ల జీవితాలు ఎలాంటి మలుపు తీసుకుంటుంది అనేది తెలుసు కోవాలంటే పాకెట్ రాకెట్స్ చూడాల్సిందేనం టున్నారు మేకర్స్. నిహారిక కొణిదెల పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, మాక్సిమం సిటీ స్టూడియోస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తోన్న చిత్రం పాకెట్ రాకెట్స్. రుద్ర అత్రి దర్శకత్వం వహిస్తున్నారు. పద్మజ కొణిదెల, రాహుల్ రాఘవేంద్ర, రాహుల్ నిమ్మకూరి నిర్మాతలు. యూత్ ఫుల్ ఎంటర్టైనర్‌గా రానున్న ఈ మూవీలో త్రినాథ్ వర్మ (కమిటీ కుర్రోళ్ళు ఫేమ్) , నిర్మల్ (డెబ్యూ) హీరోలుగా.. శ్రియా కొంతం (శుభం ఫేమ్) హీరోయిన్‌గా .. జేడీ చక్రవర్తి ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. విదేశాల్లో చదువుకోవాలని అనుకునే ఓ కుర్రాడు, ఆ కలను సాకారం చేసుకునేందుకు గ్యాబ్లింగ్‌లోకి దిగడం..అక్కడ వాళ్లకు జేడీ చక్రవర్తి క్యారెక్టర్ పరిచయం.. అక్కడి నుంచి కథలో కీలక మలుపులు.. వీటన్నింటిని కలగలిపిన ఫస్ట్ హ్యాండ్ టీజర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.

‘మాయలేడి’ ట్రైలర్ లాంచ్

యంగ్ టాలెంటెడ్ హీరో, ప్యాషనేట్ ప్రొడ్యూసర్ రాకేష్ వర్రే చేస్తున్న కొత్త సినిమా ‘మాయలేడి’. ఈ సినిమాలో రాకేష్ వర్రే హీరోగా నటిస్తూ క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు. రాకేష్ వర్రే గతంలో క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఎవరికీ చెప్పొద్దు, పేకమేడలు వంటి కంటెంట్ ఓరియెంటెడ్ మూవీస్ నిర్మించి . ‘మాయలేడి’ సినిమా ఈ నెల 13న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఆర్ట్ డైరెక్టర్ భార్గవ నౌండ్ల మాట్లాడుతూ రాకేష్ గారితో గతంలో జితేందర్ రెడ్డి సినిమాకు వర్క్ చేశాను. నటి మధురిమ మాట్లాడుతూ మాయలేడి సినిమా ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని నమ్ముతున్నాం. సాంగ్స్ చాలా బాగా వచ్చాయి. అన్ని పాటలూ మెలొడియస్ గా ఉన్నాయి.హీరోయిన్ మధుమిత సర్కార్ మాట్లాడుతూ ఇది తెలుగులో నాకు మొదటి సినిమా. మా మూవీ ట్రైలర్ మీకు నచ్చిందని నమ్ముతున్నాం. నా పర్ ఫార్మెన్స్ ను మీరు ఖచ్చితంగా ఇష్టపడతారు. అన్నారు.డైరెక్టర్ ప్రశంకర్ మాట్లాడుతూ రిలేషన్ షిప్ లో ఎన్నో ఎమోషన్స్ చూస్తాం. తన గర్ల్ ఫ్రెండ్ లోని డిఫరెంట్ ఎమోషన్స్ ను క్రిష్ అనే అబ్బాయి ఎలా ఫేస్ చేశాడు అనేది మా మూవీలో ఆద్యంతం ఆసక్తికరంగా తెరకెక్కించాం.

కంప్లీట్ ఎంటర్‌టైనర్ చిత్రం ప్రారంభం

దర్శకులు రవికుమార్ చౌదరి, ఘటికాచలం వద్ద రచయితగా అసోసియేట్‌గా పనిచేసిన దివాకర్ యడ్ల ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.ఈ ప్రారంభోత్సవం సందర్భంగా దర్శకుడు దివాకర్ యడ్ల మాట్లాడుతూ.. ప్రేమ అంటే రెండు మనసుల మధ్య పుట్టే ఒక అందమైన అనుభూతి. ఆ అనుభూతిని నిజాయతీగా, హృదయానికి హత్తుకునేలా తెరపై చూపించాలన్నదే మా ప్రయత్నం. నిర్మాత ఎస్.ఎన్. కిషోర్ మాట్లాడుతూ..సినిమా అంటే మాకు ప్రాణం. ఆ ప్రేమతోనే కిషోర్ మూవీ మేకర్స్ బ్యానర్‌ను ప్రారంభించాం. మా తొలి చిత్రం ఇంతమంది సినీ పెద్దల ఆశీస్సుల మధ్య ప్రారంభం కావడం ఎంతో ఆనందంగా ఉంది. హీరో విజయ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. ఇదొక కంప్లీట్ ఎంటర్‌టైనర్. దర్శకుడు దివాకర్ మంచి కథను సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం చాలా సంతోషంగా ఉంది. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం. హీరోయిన్ అర్చనా జోయస్ మాట్లాడుతూ..కన్నడలో ఇప్పటికే పలు సినిమాల్లో నటించాను. ‘కేజీయఫ్’ చిత్రంలో యశ్ తల్లిగా నటించడం ద్వారా నాకు మంచి గుర్తింపు వచ్చింది. తెలుగు ప్రేక్షకులు కూడా నన్ను ఎంతో ఆదరించారు. అతిథి మైకల్ మాట్లాడుతూ.. మంచి కథతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఓ కీలక పాత్ర పోషించే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉంది. హీరో విజయ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. ఇదొక కంప్లీట్ ఎంటర్‌టైనర్. దర్శకుడు దివాకర్ మంచి కథను సిద్ధం చేశారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం చాలా సంతోషంగా ఉంది.

‘సమ్మర్ హాలిడేస్’ ప్రి రిలీజ్ ఈవెంట్

ఆర్ట్ డైరెక్టర్ క్రాంతి ప్రియం మాట్లాడుతూ హిందీలో తారే జమీన్ పర్ సినిమాలా తెలుగులో సమ్మర్ హాలీడేస్ సినిమా ప్రేక్షకులకు గుర్తుండిపోతుంది. రైటర్ కొండల్ రావు మాట్లాడుతూ ఈ సినిమాలో కథతో పాటు ప్రతి పాత్రను మీరు గుర్తుపెట్టుకుంటారు. ప్రతి లీడ్ యాక్టర్ చేసిన క్యారెక్టర్ మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. నటి హార్షిణి మాట్లాడుతూ ఈ సినిమాలో సీనియర్ యాక్టర్స్ తో పనిచేసే అవకాశం నాకు కలిగింది. ఈ సినిమాలో నేనొక సర్ ప్రైజింగ్ రోల్ చేశాను. కొరియోగ్రాఫర్ సందీప్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ రిలేటబుల్ స్టోరీ ఇది. ఈ సినిమా గురించి డైరెక్టర్ చెబుతున్నప్పుడు ఒక తండ్రిగా మా అబ్బాయితో నేను ఎలా ఉండాలో తెలుసుకున్నాను. మాస్టర్ ప్రజ్వల్ మాట్లాడుతూ 35 ఇది చిన్న కథ కాదు సినిమాలో అరుణ్‌తో కలిసి నటించాను. అతనికి నేషనల్ అవార్డ్ రావడం మా అందరికీ సంతోషాన్నిచ్చింది. మాస్టర్ అరుణ్ మాట్లాడుతూ నేను ఎన్ని మూవీస్ చేసినా సమ్మర్ హాలీడేస్ నా మనసులో ప్రత్యేకంగా ఉండిపోతుంది. హీరో బాలకృష్ణ ఆదిత్య 369లో ట్రావెల్ చేసినట్లు నాకు ఈ సినిమాతో 90ఎస్ కు వెళ్లిన ఫీల్ కలిగింది. మాస్టర్ రోహన్ రాయ్ మాట్లాడుతూ మా మూవీలో ఎంతోమంది పేరున్న నటీనటులు ఉన్నారు. ఇంత మంచి కాస్టింగ్ చేసిన సినిమా చిన్న సినిమా కాదు. మా మూవీ రిలీజ్ అయ్యాక ప్రతి ఒక్కరూ ఓన్ చేసుకుంటారు. జయసుధతో నటించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నా. సహజనటి జయసుధ మాట్లాడుతూ ఈ పిల్లలు మాట్లాడే అందమైన మాటలు చూస్తుంటే మళ్లీ స్కూల్ కు వెళ్లాలనిపిస్తోంది. ఈ సినిమాలో అమ్మమ్మ పాత్రలో నటించాను.ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ మాట్లాడుతూ ధీరజ్ నాతో పాటు సినిమాలు చేశాడు. ఈ సినిమా బాగా వచ్చిందని విన్నాను. సరిగ్గా లేని సీన్స్ మళ్లీ తీసుకోవడం గీతా ఆర్ట్స్ లో అలవాటు. అదే ధీరజ్ ఫాలో అయ్యాడు. డైరెక్టర్ శ్రీకర్ ఈ సినిమాను ఆకట్టుకునేలా తెరకెక్కించాడని విన్నాను.

బహుభార్యాత్వం ఉంటే ఉద్యోగంనుంచి తొలగింపు..!

- **అస్సాంలో హిమంత్‌శర్మ సర్కారు కొత్త నిబంధనలు**

గువాహతి, నవంబరు 4: అస్సాం ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి ముఖ్యమైన పరిణామం చోటుచేసుకుంది. ఒకటి కంటే ఎక్కువ వివాహాలు చేసుకునే ప్రభుత్వ ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని అస్సాం మంత్రివర్గం నిర్ణయించింది. బహుభార్యత్వానికి పాల్పడినట్లు తేలితే సంబంధిత ఉద్యోగిని విధుల నుంచి తొలగించడంతో పాటు, భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా అనర్హుడిగా ప్రకటించనున్నారు. ఈ విషయాన్ని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ వెల్లడించారు. అస్సాం ప్రభుత్వ ఉద్యోగుల్లో ఎవరైనా బహుభార్యత్వానికి పాల్పడినట్లు నిర్ధారణ అయితే వారిని ఉద్యోగం నుంచి తొలగిస్తామని సీఎం హిమంత బిశ్వ శర్మ తెలిపారు. ఈ నిర్ణయం ఏ ఒక్క మతానికో పరిమితం కాదని, అన్ని మతాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు బహుభార్యత్వానికి పాల్పడితే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు ఉద్యోగం నుంచి తొలగిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ నిర్ణయంలో భాగంగా అస్సాం సర్వీస్ అండ్ డిసిప్లిన్ నిబంధనల్లో సవరణలు చేసినట్లు సీఎం తెలిపారు. నిబంధన 7లోని సెక్షన్ 6ను చేర్చినట్లు వివరించారు. అస్సాంలో ఉమ్మడి పౌర స్మృతి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో హిందూ, ముస్లిం, క్రైస్తవులు సహా అన్ని మతాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులకు ఈ నిబంధన సమానంగా వర్తిస్తుందని సీఎం హిమంత వెల్లడించారు. ఈ ఏడాది ప్రారంభంలో అస్సాంలోని శివసాగర్, చరాయ్‌దేవ్ జిల్లాల్లో సంభవించిన తీవ్ర వరదలకు అసలు కారణాలను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనపై సీబీఐతో విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని నిర్ణయించింది.మంగళవారం జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరో పది రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి లేఖ పంపనున్నట్లు సీఎం హిమంత తెలిపారు. అయితే, ఈ కేసును సీబీఐకి అప్పగించాలా వద్దా అనే తుది నిర్ణయం కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుందని స్పష్టం చేశారు. వరదల వెనుక ఉన్న అసలు కారణాలు వెలుగులోకి రావాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమని సీఎం హిమంత పేర్కొన్నారు. ఈ ఏడాది అస్సాంలో భారీ వర్షాలు తీవ్ర నష్టాన్ని కలిగించాయి. కొన్ని ప్రాంతాల్లో వంతెనలు సైతం దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో వరదలపై సమగ్ర విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

ఐదునిమిషాల్లోనే ప్రధానిమోడీ దేశద్రోహి అని నిరూపిస్తా..!

- **పంజాబ్ ఎన్నికల ర్యాలీల్లో రాహుల్‌గాంధీ**

అమృత్‌సర్, నవంబరు 4: కేంద్రంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు సంధించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశద్రోహి అని, ఆయన్ను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నియంత్రిస్తున్నారని, తనతో చర్చకు వస్తే ఆ విషయాన్ని 5 నిమిషాల్లో నిరూపిస్తానని అన్నారు. ఈ అంశంపై చర్చకు రావాలని ప్రధానికి సవాల్ విసిరితే పార్లమెంటులో చర్చిద్దామని ఎన్డీయే నేతలు అంటున్నారని చెప్పారు. కానీ లోక్‌సభలో తాను మాట్లాడకుండా మైక్ కట్ చేస్తారని రాహుల్ తెలిపారు. దేశంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు షా మూడు సంవత్సరాల గడువు పెట్టారని, అయితే అప్పటికి ఆయన ఆ పదవిలో ఉంటారో లేదో అని రాహుల్ సెటైర్ వేశారు. తన అంచనా ప్రకారం ఏడాదిలోపే ప్రభుత్వం కూలిపోతుందని కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో గుజరాత్‌లోని అదానీ ఓడరేవులో పట్టుబడిన మాదకద్రవ్యాల సంగతేంటని ప్రశ్నించారు. పంజాబ్‌లోని సంగ్రూర్‌లో జరిగిన ఇన్సాఫ్ ర్యాలీలో రాహుల్ గాంధీ ఈ మేరకు ప్రభుత్వం తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తనతో చర్చకు రావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి విసిరిన సవాల్ గురించి రాహుల్ ప్రస్తావించారు. "నాతో ముఖాముఖి చర్చకు రావాలని నరేంద్ర మోడీకి సవాలు విసిరాను. ఆ చర్చకు మధ్యవర్తిగా ఎవరినైనా (న్యాయనిర్ణేతగా) ఎంచుకోవచ్చునని చెప్పాను. ఒకవేళ మోడీ నాతో చర్చకు కూర్చుంటే, ఐదు నిమిషాల్లోనే, ఆయన ఒక దేశద్రోహి అని, ఆయన్ను డోనాల్డ్ ట్రంప్ నియంత్రిస్తున్నారని నేను నిరూపించగలనని రాహుల్ గాంధీ ఆరోపించారు. పంజాబ్‌లో అధికారంలో ఉన్న ఆమ్‌ఆద్మీ పార్టీపై కూడా రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ఆమ్‌ఆద్మీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, డ్రగ్స్ సమస్యను పూర్తిగా నిర్మూలిస్తామని భగవంత్ మాన్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. వారు ఎక్కడ నిర్మూలించారు? పంజాబ్‌లో ఏ ఒక్క ప్రాంతం నుంచైనా వారు డ్రగ్స్‌ను తొలగించగలిగారా? ఈ సమస్యను అంతం చేసే సామర్థ్యం వారికి అస్సలు లేదు. చాలా ఏళ్ల క్రితం, నేను మొదటిసారి పంజాబ్‌ను సందర్శించినప్పుడు, మాదకద్రవ్యాల సమస్య విస్తరిస్తోందని చెప్పాను. అప్పుడు ప్రతిపక్షాలైన బీజేపీ, అకాలీ దళ్, ఇతర పార్టీలు, రాహుల్ గాంధీకి పంజాబ్ గురించి ఏమీ తెలియదు, రాష్ట్రంలో డ్రగ్స్ సమస్య ఏమీ లేదు అని వాదించాయని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. పంజాబ్‌లో పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రముఖ పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలాను పగటి పూట అందరూ చూస్తుండగానే హత్యం చేయడం తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. పంజాబ్, దేశం కోసం పనిచేయాలని ఆశించే ఎవరినైనా బెదిరించడం, భయభ్రాంతులకు గురిచేయడం, చివరకు పగటిపూట అందరి కళ్లముందే కాల్చి చంపడం జరుగుతోందని ఆరోపించారు. పంజాబ్ ప్రజలకు తమకోసం పనిచేసే ప్రభుత్వం కావాలని, ఢిల్లీ నుంచి నడిపించే ఆప్ లాంటి సర్కార్ కాదంటూ కేజ్రీవాల్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. యువతకు ఉద్యోగాలు, డ్రగ్స్ రహిత పంజాబ్ కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రాహుల్ పిలుపునిచ్చారు.

3800 ఏళ్లనాటి రహస్య లేఖను చదివిన ఆర్కియాలజీ నిపుణులు



అంకారా, నవంబరు 4: పురావస్తు శాస్త్రంలో పరిశోధకులు ఓ అద్భుత విజయాన్ని సాధించారు. దాదాపు 3,800 ఏళ్ల క్రితం మట్టితో చేసిన కవర్‌లో పెట్టి సీల్ చేసిన ఓ లేఖను, ఆ కవర్‌ను ఏమాత్రం పగలగొట్టకుండానే విజయవంతంగా చదివారు. అత్యాధునిక ఎక్స్‌రే స్కానింగ్ టెక్నాలజీ సహాయంతో ఈ ఘనతను సాధించారు. ఈ లేఖలో అప్పుగా తీసుకున్న డబ్బును తిరిగి చెల్లించని ఓ వ్యక్తిపై ఓ మహిళ తన భర్తకు ఫిర్యాదు చేసిన ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఆవిష్కరణ చరిత్ర అధ్యయనంలో కొత్త అవకాశాలకు తలుపులు తెరిచింది. ప్రస్తుత తుర్కియేలోని పురాతన అనటోలియా ప్రాంతంలో ఉన్న కుల్తెపె వద్ద జరిపిన తవ్వకాల్లో ఈ మట్టి ఫలకం లభించింది. ప్రస్తుతం దీనిని అంకారాలోని అనటోలియన్ నాగరికతల మ్యూజియంలో భద్రపరిచారు. క్యూనిఫామ్ లిపిలో ఉన్న ఈ లేఖను అన్నాఅన్నా అనే మహిళ, వ్యాపార నిమిత్తం దూర ప్రాంతంలో ఉన్న తన భర్త ఎన్నమ్‌అషూర్‌కు రాసింది. తన భర్త ఆదేశాల మేరకు, లఖేపమ్ అనే వ్యక్తి నుంచి రావలసిన వెండిని అడిగేందుకు అన్నాఅన్నా వెళ్లింది. ఆ అప్పును ఆమెకు చెల్లించడానికి లఖేపమ్ నిరాకరించాడు. నేను నీ భర్త తిరిగి వచ్చాక, నేరుగా అతనికే చెల్లిస్తానని స్పష్టం చేశాడు. తాను ఆ డబ్బును ఇప్పటికే వేరొకరికి ఇచ్చేశానని కూడా వాదించాడు. ఈ మోసాన్ని, అవమానాన్ని వివరిస్తూ అన్నాఅన్నా తన భర్తకు ఆ లేఖ ద్వారా ఫిర్యాదు చేసింది. వేల ఏళ్లుగా మూసి ఉన్న ఈ మట్టి కవర్‌ను పాడుచేయకుండా లోపలి సమాచారాన్ని తెలుసుకునేందుకు, హాంబర్గ్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు అభివృద్ధి చేసిన ఈఎన్‌సిఐ అనే ప్రత్యేకమైన పోర్టబుల్ ఎక్స్‌రే కంప్యూటెడ్ టోమోగ్రఫీ స్కానర్‌ను ఉపయోగించారు. ఈ పరికరంతో కవర్‌ను స్కాన్ చేసి, లోపల ఉన్న అక్షరాలను డిజిటల్‌గా పునర్నిర్మించారు. ఈ సాంకేతికత వల్ల పురావస్తు కళాఖండాలను భవిష్యత్ తరాలకు సురక్షితంగా అందిస్తూనే, వాటిలోని రహస్యాలను ఛేదించడం సాధ్యమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ విజయం, ప్రాచీన కాలం నాటి ప్రజల సాధారణ జీవితాలు, వారి ఆర్థిక లావాదేవీలు, సామాజిక సంబంధాలను అర్థం చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

ఇది నిరసనల జమానా...సుప్రీంకు ఎందుకు వచ్చారు?

- **ఎస్సీఎస్టీ సెగ్మెంట్ల రొటేషన్‌పిటిషన్‌పై విచారణలో చీఫ్‌జస్టిస్ సరదా వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ, నవంబరు 4: ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల రొటేషన్‌పై దాఖలైన ఓ పిటిషన్ విషయంలో సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ సరదా వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంలో నిరసనలు చేపట్టకుండా సుప్రీం కోర్టును ఎందుకు ఆశ్రయించారని సరదాగా ప్రశ్నించారు. ఇటీవల కాలంలో నిరసనలతో దేశరాజధాని మార్మోగిపోతున్న నేపథ్యంలో చీఫ్ జస్టిస్ ఈ కామెంట్స్ చేశారు. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలను కూడా రొటేషన్ చేయాలంటూ పిటిషనర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ మీరు రాంగ్ నంబర్‌కు ఫోన్ చేసినట్టు ఉన్నారు. ఇది నిరసనలు, ప్రదర్శనల జమానా మీరు కూడా అదే మార్గంలో వెళితే బాగుంటుందేమో అని అన్నారు. దీనిపై పిటిషనర్ తరఫు న్యాయవాది కూడా అంతేసరదాగా స్పందించారు. తమకు అసలు అలాంటి ఉద్దేశమే లేదని చెప్పారు. తమకు గొంతు గరగర కూడా ఉందని చెప్పారు. యూపీ సుల్తాన్‌పూర్‌కు చెందిన జగదీశ్ సింగ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఎస్టీ, ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గాల కారణంగా కొన్ని కుటుంబాలే లబ్ధి పొందాయని ఆరోపించారు. పంజాయతీ, పురపాలక సంస్థల ఎన్నికల్లో అనుసరిస్తున్నట్టు ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలను రొటేట్ చేసేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. రొటేషన్ విధానం లేకపోవడం ఆర్టికల్ 14, 15, 19లను ఉల్లంఘించడమేనని చెప్పారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాలా బాగ్చీ, వీ మోహన మాట్లాడుతూ ఓటింగ్ కులం ఆధారంగానే ఉంటుందని భావించడం తప్పని చెప్పారు. ఎవరికి ఓటేయాలనేది ప్రజల నిర్ణయమేనని చెప్పారు. ఓ నియోజకవర్గం రిజర్వ్ అయినంత మాత్రాన ప్రజల ఓటు హక్కుపై ప్రభావం పడదని అన్నారు. ఎవరికైనా ఓటు వేసే హక్కు ప్రజలకు ఉంటుందని చెప్పారు. ఈ విషయంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేశారు.

భూమిపై కూలనున్న నాసా భారీ టెలిస్కోపు..!

- **భారత్‌లోనే కూలిపోయే అవకాశాలు**

న్యూయార్కు, నవంబరు 4: అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసాకు చెందిన నీల్ గెహ్రెల్స్ స్విఫ్ట్ అబ్జర్వేటర్ స్పేస్ టెలిస్కోప్ భూమివైపు దూసుకొస్తోంది. సుమారు 1500 కిలోల బరువున్న ఈ అంతరిక్ష టెలిస్కోప్ భూ వాతావరణంలోకి ప్రవేశించి కూలిపోనుంది. ఇలా కూలేటప్పుడు చాలా భాగాలు భూ వాతవరణంలోని ఘర్షణ కారణంగా కాలిబూడిద అవుతాయి. అయితే, కొన్ని భారమైన శకలాలు మాత్రం భూమిపై పడే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే, ఈ శాటిలైట్ టెలిస్కోప్ కూలిపోయే క్రాష్ జోన్ పరిధిలో భారత్ కూడా ఉంది. ముంబై, హైదరాబాద్, బెంగళూర్, చెన్నై వంటి నగాలు ఈ పరిధిలో ఉన్నట్లు నివేదికలు వెల్లడించాయి. నాసా అంచనాల ప్రకారం, అమెరికా తూర్పు కాలమాన ప్రకారం తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో(భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు) ఈ టెలిస్కోప్ భూ వాతావరణంలోకి ప్రవేశించే అవకాశం ఉంది. నాసా మిషన్ చీఫ్ సైంటిస్ట్ బ్రాడ్ సెంకో మాట్లాడుతూ.. ఆఫ్రికా, ఆస్ట్రేలియా, భారత్, ఆగ్నేయాసియా, మధ్య, దక్షిణ అమెరికాలోని కొన్ని ప్రాంతాలు ఈ టెలిస్కోప్ తిరిగి రీఎంట్రీ పరిధిలో ఉన్నాయని తెలిపారు. ఈ పరిధి దక్షిణ అక్షాంశం 20.6 డిగ్రీల నుంచి ఉత్తర అక్షాంశం 20.6 డిగ్రీల మధ్య విస్తరించి ఉంది. భారత్ విషయానికొస్తే పశ్చిమ తీరంలోని డామన్ నుంచి తూర్పు తీరంలోని ఒడిశా రాష్ట్రం కటక్ వరకు దక్షిణంగా ఉన్న ప్రాంతాలు ఈ పరిధిలోకి వస్తాయి. దీంతో ముంబై, హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాలు ఈ భౌగోళిక పరిధిలో ఉన్నట్లు పేర్కొన్నారు. అయితే, టెలిస్కోప్ మొత్తం బరువు 1500 కిలోలు అయితే, దీంట్లో 100 కిలోల విడిభాగాలు మాత్రమే భూ వాతావరణంలోకి ప్రవేశించే అవకాశం ఉన్నాయి. చాలా వరకు సముద్రంలోనే పడే ఛాన్స్ ఉంది. 2004 నవంబర్ 20న అంతరిక్షంలోకి ప్రయోగించిన ఈ టెలిస్కోప్ .. అనుకున్న దాని కన్నా ఎక్కువ కాలం పనిచేసింది. దాదాపు 22 ఏళ్ల పాటు అంతరిక్ష పరిశోధనలు చేసిన ఈ టెలిస్కోప్, 2000కు పైగా గామా కిరణాల విస్ఫోటనాలను, 1400 సూపర్ నోవాలను పరిశీలించింది. అయితే, దీర్ఘకాలంగా సేవలందించడంతో దీని కక్ష్య క్రమంగా క్షీణించింది. దీనిని సరైన కక్ష్యలో పెట్టేందుకు నాసా చేపట్టిన మిషన్ కూడా విఫలం కావడంతో, ఇది భూమి పై కూలడం అనివార్యంగా మారింది.

రామాయణానికి తొలిరోజే 100 కోట్లపైగా వసూళ్లు..

- **నాలుగువేల కోట్ల బడ్జెట్ చిత్రంపై బాలివుడ్ అంచనాలు**

ముంబయి, నవంబరు 4: రణబీర్ కపూర్ నటిస్తున్న రామాయణం సినిమాపై భారీ అంచనాలున్నాయి. రూ.4,000 కోట్లకు పైగా బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించనుంది. వేల కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న నితేశ్ తివారీ దర్శకత్వంలోని రామాయణం ఇప్పటికే భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత భారీ ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలుస్తోంది. రణబీర్ కపూర్, యష్, సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ పౌరాణిక ఇతిహాస చిత్రాన్ని నమిత్ మల్హోత్రా, యష్ నిర్మిస్తున్నారు. రామాయణం భారీ ఓపెనింగ్ సాధించే అవకాశాలు ఉన్నాయి. ట్రేడ్ విశ్లేషకుడు రమేశ్ బాలా అంచనా ప్రకారం రామాయణం భారత్‌లో విడుదలైన మొదటి రోజే సుమారు రూ.125 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించవచ్చు. భారత్‌లో తొలి రోజే ఈ సినిమా దాదాపు రూ.125 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వసూలు చేసే అవకాశం ఉందని భావిస్తున్నానని అన్నారు. రామాయణంకు ఐమ్యాక్స్ వంటి ప్రీమియం ఫార్మాట్లలో విడుదల కావడం, ఉత్తర భారతదేశంలో మంచి ఆదరణ ఉండటం అదనపు ప్రయోజనాలని పేర్కొన్నారు. హిందీ వెర్షన్‌కు మంచి వసూళ్లు వచ్చే అవకాశం ఉందని, ముఖ్యంగా హిందీ బెల్ట్ రాష్ట్రాల్లో సినిమా భారీ ఓపెనింగ్ సాధించవచ్చని అంచనా వేశారు. అన్ని భాషలను కలిపి మొదటి రోజు దేశవ్యాప్తంగా రూ.100 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు రావచ్చని అంచనా వేశారు. రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాలను మనం పెద్ద తెరపై చాలా తక్కువసార్లు చూశాం. ఇప్పటివరకు ఎక్కువగా టీవీల్లోనే వీటిని చూశాం" అని అన్నారు. రణబీర్ కపూర్, యష్, సాయి పల్లవి వంటి ప్రముఖ నటీనటులతో పాటు ఏఆర్ రెహమాన్ సంగీతం కూడా సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని తెలిపారు. అక్షయ్ రాఠీ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆస్కార్ అవార్డు గెలుచుకున్న ప్రముఖ విజువల్ ఎఫెక్ట్స్ సంస్థ డీఎన్ఈజీ ఈ చిత్రానికి పనిచేయడం మరో ప్రత్యేకత అని పేర్కొన్నారు. నితేశ్ తివారీ దర్శకత్వం, భారీ నిర్మాణ విలువలు, అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్స్ సినిమాకు బలంగా మారతాయని అభిప్రాయపడ్డారు. దర్శకుడు నితేశ్ తివారీ గతంలో తెరకెక్కించిన దంగల్ చైనాలో భారీ విజయాన్ని సాధించింది. దర్శకుడు ఒక్కరే అయినప్పటికీ, ఈసారి కథ నేపథ్యం పూర్తిగా భిన్నమైనది. ఇది భారతీయ పురాణ ఇతిహాసం. చైనాలో ఎంతమందికి ఈ కథ గురించి తెలుసో చెప్పలేమని రాఠీ అన్నారు. అందుకే చైనా మార్కెట్ విషయంలో ఇప్పుడే ఎక్కువ అంచనాలు పెట్టుకోవడం లేదని తెలిపారు. రామాయణం గురించి చర్చ వచ్చినప్పుడు దాని భారీ బడ్జెట్ అంశం తప్పనిసరిగా ప్రస్తావనకు వస్తోంది. ఈ సినిమా బడ్జెట్ సుమారు రూ.4,000 కోట్లని ప్రచారం జరుగుతోంది. అయితే ఈ మొత్తం రెండు భాగాలకు కలిపిన బడ్జెట్ అయి ఉండవచ్చని ముగ్గురు విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. నిర్మాత నమిత్ మల్హోత్రాకు విజువల్ ఎఫెక్ట్స్ సంస్థ ఉండటంతో కొన్ని నిర్మాణ ఖర్చులు తగ్గే అవకాశం కూడా ఉందని పేర్కొన్నారు. కోమల్ నహతా అంచనా ప్రకారం మొదటి భాగం బడ్జెట్ గరిష్ఠంగా రూ.1,200 కోట్ల వరకు ఉండవచ్చు. ఓటీటీ, శాటిలైట్ హక్కులు వంటి నాన్ థియేట్రికల్ ఆదాయ మార్గాలు నిర్మాతలకు ఉపయోగపడతాయని రమేశ్ బాలా చెప్పారు. మంచి విజయం సాధించిన సినిమాలకు రిపీట్ ఆడియన్స్ ఎక్కువగా ఉంటారు. ఈ సినిమా కూడా తన బడ్జెట్‌ను తిరిగి రాబట్టుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంది" అని తెలిపారు.

45 దేశాల్లో ఆహార సంక్షోభం

- **వచ్చే ఏడాది చివరికి 27.4 కోట్లమందికి ఆహార సమస్య**
- **ఐక్యరాజ్యసమితిప్రంచ ఆహార పథక విభాగం హెచ్చరిక**

న్యూఢిల్లీ, నవంబరు 24: పసిఫిక్ మహాసముద్రం నుంచి పుట్టుకొచ్చిన ఈ శతాబ్దపు అత్యంత శక్తివంతమైన సూపర్ ఎల్‌నినో భారత్‌లో మూడు రకాల విపత్తులను సృష్టించే అవకాశం ఉంది. రుతుపవనాల గతి దెబ్బతినడం, శీతాకాలంలో కూడా అధిక ఉష్ణోగ్రతలు నమోదవ్వడం, దేశ ఆహార సరఫరా వ్యవస్థపై తీవ్ర ప్రభావం వంటి ముప్పులు ఎల్‌నినో వల్ల దేశంలో ఏర్పడనున్నాయి. మరోవైపు, ఈ ఎల్‌నినో పరిస్థితులు 2027 చివరి నాటికి ప్రపంచవ్యాప్తంగా సుమారు 27. 4 కోట్ల మందికి ఆహార సంక్షోభాన్ని కలిగించవచ్చని ఐక్యరాజ్యసమితికి చెందిన వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ హెచ్చరించింది. 45 దేశాల ప్రజలు తీవ్ర ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొంటారని అంచనా వేసింది. మొదటిది ఈ ఏడాది దేశంలో రుతుపవనాల వ్యవస్థను ఎల్‌నినో తీవ్రంగా దెబ్బకొట్టింది. సగటు కంటే తక్కువ వర్షపాతం నమోదు కావడంతో అనేక ప్రాంతాల్లో కరవు పరిస్థితులు వచ్చాయి. రెండోది సాధారణంగా డిసెంబర్, జనవరి నెలల్లో భారత్‌లో తీవ్రమైన చలి ఉంటుంది. కానీ, ఎల్‌నినో ప్రభావంతో ఈ శీతాకాలంలో ఉష్ణోగ్రతలు పెరిగి చలికాలంలో వేసవి అనుభూతి కలుగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. శీతాకాలంలో కూడా ఫ్యాన్లు వేసుకోవాల్సిన పరిస్థితి ఉంటుందని చెబుతున్నారు. మూడోది రుతుపవనాలు సరిగ్గా లేకపోవడంతో ఇప్పటికే భారత్‌లో ఖరీఫ్ పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వర్షాలు సరిగ్గా కురవకపోవడం వల్ల ఎండకు ఎండిపోయాయి. అయితే శీతాకాలంలో పెరిగే వేడి వల్ల రబీ పంటలు కూడా తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని తెలుస్తోంది. ఎల్‌నినో వల్ల ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆహార సంక్షోభం మరోవైపు, ఎల్ నినో కారణంగా 2027 చివరినాటికి ప్రపంచంలోని 45 దేశాల్లో తీవ్ర ఆహార సంక్షోభం ఏర్పడ వచ్చని ఐరాస అనుబంధ సంస్థ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ అంచనా వేసింది. తత్ఫలితంగా 27.4 కోట్ల మంది ఆహార సంక్షోభం బారిన పడొచ్చని హెచ్చరించింది. మరోవైపు, వాతావరణ మార్పులు, భౌగోళిక రాజకీయ సంఘర్షణల వల్ల ప్రపంచవ్యాప్తంగా ఎరువుల కొరత తీవ్రమైందని ఐఎంఎఫ్ తన నివేదికలో పేర్కొంది. దీని ఫలితంగా బియ్యం ధరలు 50శాతం, గోధుమల ధరలు 37శాతం, సోయాబీన్స్ ధరలు 21శాతం మేర పెరిగాయని పేర్కొంది. భారత్, ఇండోనేసియా ఎల్‌నినో ప్రభావం రుతుపవనాల వైఫల్యం, జలాశయాల్లో నీటి మట్టాలు తక్కువగా ఉండటంతో భారత్ ప్రస్తుతం ఒక భారీ ఆర్థిక, వ్యవసాయ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. దేశంలో మొక్కజొన్న ఉత్పత్తి 28-32శాతం, వరి ఉత్పత్తి 12-18శాతం, పప్పు ధాన్యాల ఉత్పత్తి 14-17శాతం మేర తగ్గవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆహార ద్రవ్యోల్బణం 3-5శాతం మేర పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. ఎల్‌నినో దక్షిణ, ఆగ్నేయాసియా అంతటా గణనీయమైన రుతుపవన లోటు, రికార్డు స్థాయి వడగాలులు, కరవు పరిస్థితులు, తీవ్రమైన అటవీ కార్చిచ్చులకు కారణమైంది. భారత్‌లో రుతుపవనాలను ఎల్‌నినో తీవ్రంగా దెబ్బతీసింది. దీంతో దేశంలో లోటు వర్షపాతం నమోదైంది. ఇండోనేసియాలో అటవీ కార్చిచ్చుల నుంచి వెలువడిన ప్రమాదకరమైన పొగ వల్ల లక్షలాది మంది ప్రభావితమయ్యారు. మారుతున్న వర్షపాత సరళి కారణంగా మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా, జికా వైరస్ వంటి వ్యాధులు విజృంభించే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వరదల వల్ల నీటి సరఫరా కలుషితమై కలరా, టైఫాయిడ్ వంటి నీటి సంబంధిత వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని అంటున్నారు. అలాగే అధిక ఉష్ణోగ్రతల వల్ల వడదెబ్బ, డీహైడ్రేషన్ వంటివి ఎదురవుతాయని చెబుతున్నారు. ఈ పరిస్థితులు వృద్ధులకు, పిల్లలకు ప్రాణాంతకం కావచ్చని హెచ్చరిస్తున్నారు.

సామాన్యుడి ఖాతాలో రూ.1,000 కోట్లు

- **అమోంట్ ఫ్రీజ్ చేసిన బ్యాంక్ అధికారులు**



TOTAL BALANCE

₹0

Savings ₹0

ActivMoney ₹0

Lien marked ₹10,00,00,00,224.71

హిందూపురం టౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త :పాసుబుక్ అకౌంట్లో రూ.1,000 కోట్లు జమ అయినట్టు శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం వాసి తోట ఆనంద్ కు ఫోన్లో మెసేజ్ రావడంతో ఒక్కసారిగా మైండ్ బ్లాక్ అయింది. పట్టణంలోని సదాశివ నగర్ కు చెందిన ఆనంద్ షాక్ నుంచి తేరుకుని సంభ్రమాశ్చర్యాలతో వెంటనే సంబంధిత కొటక్ మహేంద్ర బ్యాంకుకు హుటా హుటిన వెళ్లి సమాచారం బ్యాంక్ అధికారులకు ఇచ్చారు. ఉలిక్కిపడిన స్థానిక బ్యాంక్ ఉద్యోగులు ఆ వెంటనే బ్యాంకు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో క్షణాల వ్యవధిలో అకౌంట్ నుంచి ఆ డబ్బు డ్రా చేయకుండా ఉండేలా ఫ్రీజ్ చేసేసారు. కార్పొరేట్ దిగ్గజాలకు సంబంధించిన భారీ మొత్తంలో ట్రాన్స్ఫర్ చేయడంలో పొరపాటుగా ఆనంద్ అకౌంట్ కు జమ అయిందా.. లేక సాంకేతిక కారణాలు ఏమైనా ఉన్నాయా అన్నది తెలియాల్సి ఉంది. ఈ విషయంపై ఆనంద్ మాట్లాడుతూ తనది కాని.. ఆ సొమ్ము తనకు ఎందుకని చెప్పడం విశేషం. అందుకే వెంటనే బ్యాంకు అధికారులకు సమాచారం ఇచ్చేసానని అన్నారు.

సహచర మహిళా ఎంపిని చంపదెబ్బకొట్టిన కాంగ్రెస్ ఎంపి

- **సోషల్‌మీడియాలో విడియో వైరల్**

న్యూఢిల్లీ, నవంబరు 4: కాంగ్రెస్ ఎంపీ శ్యామ్‌కుమార్ బర్వే తన సహచర మహిళా ఎంపీ ప్రతిభా ధనోర్కర్‌ను చెంపదెబ్బ కొడుతున్నట్లుగా ఉన్న ఒక వీడియో దుమారం రేపుతోంది. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన ఇండియా కూటమి ర్యాలీకి బస్సులో వెళుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దీనిపై తీవ్ర రాజకీయ దుమారం చెలరేగింది. కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే, శివసేన నేత సంజయ్ నిరుపమ్ ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. ఈ వివాదంపై ఎంపీ ప్రతిభా ధనోర్కర్ స్పందించారు. తన సోదరుడి లాంటి సహచర ఎంపీతో చాలా తేలికగా, సరదాగా జరిగిన సంభాషణను వక్రీకరించి రాజకీయ ప్రయోజనాల కోసం వైరల్ చేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇందులో ఎలాంటి దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. నా ప్రతిష్ఠకు భంగం కలిగించేందుకే ప్రత్యర్థులు ఈ ఘటనను వాడుకుంటున్నారు. దివంగత మాజీ ఎంపీ బాలుభౌ ధనోర్కర్ వారసురాలిని, ఆడపులిని నేను. ఇలాంటి దుష్ప్రచారాలకు భయపడను, మరింత ధైర్యంగా నిలబడతానని ఆమె సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

ఈ ఘటనపై కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే తీవ్రంగా స్పందించారు. ఒక మహిళపై చేయి చేసుకోవడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళలను గౌరవించాలి. కానీ వారి చర్యలు అలా కనిపించడం లేదు. మహిళపై చేయి ఎత్తడం తప్పు. ఆ ఎంపీ వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. శివసేన నేత సంజయ్ నిరుపమ్ కూడా ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ వీడియో చాలా అభ్యంతరకరంగా ఉందని, ఇది చూశాక కాంగ్రెస్ నేతలు సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు. "ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలంటూ ర్యాలీకి వెళుతూ.. ఒక మహిళా ప్రజా ప్రతినిధి గౌరవానికి భంగం కలిగించడం సిగ్గుచేటు" అని అన్నారు. మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతానికి చెందిన బర్వే, ధనోర్కర్ ఇద్దరూ కాంగ్రెస్ ఎంపీలు. తన భర్త, మాజీ ఎంపీ బాలుభౌ ధనోర్కర్ మరణం తర్వాత ప్రతిభ చంద్రపూర్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. ప్రస్తుతం ఈ వీడియో చుట్టూ రాజకీయ విమర్శలు, ప్రతివిమర్శలు కొనసాగుతున్నాయి.

కార్తీకశుద్ధ విదియ నాడు దుర్గమ్మవారికి గాజుల అలంకారం



ఇంద్రకీలాద్రి, నవంబర్ 4, ప్రభాతవార్త :విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన జగన్మాత శ్రీ కనక దుర్గమ్మ వారు కార్తీక శుద్ధ విదియ (భగినీ హస్త భోజనం - (బ. ా తోృ వి ది య్ ం) పురస్కరించుకుని నవంబర్ 11న విశేషంగా గాజుల అలంకారంలో భక్తులకు దివ్య దర్శనమివ్వనున్నారు. శ్రీ అమ్మ వారికి కుంకుమ, గాజులు అత్యంత ప్రీతిపాత్ర మైనవి కావడంతో దేవస్థాన ఆనవాయితీ ప్రకారం ఈ దివ్య అలంకారాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఈ విశేష పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ అమ్మవారి దివ్యాలంకరణ నిమిత్తం విజయవాడకు చెందిన గ్రంధి రాము, రాధిక దంపతులు మరియు శ్రీ కనకదుర్గ లలితా పారాయణ బృందం తరఫున 446 తోడాల గాజులను దేవస్థాన కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఈవో వి.కె. శీనా నాయక్ ప్రత్యేకంగా అభినందిస్తూ గాజుల ఉత్సవం వేళ అమ్మవారి దివ్య అలంకరణ కొరకు భక్తులు సైతం తమ వంతుగా గాజులను విరాళంగా సమర్పించవచ్చని వివరాలకు దేవస్థానం టోల్ ఫ్రీ నెంబర్ 1800425 9099 ను సంప్రదించాలన్నారు.

కార్తీక మాస ప్రత్యేక పూజలకు ప్రత్యేక ఏర్పాట్లు:

శ్రీ పరాభవ నామ సంవత్సర కార్తీక మాస పర్వదినాలను వ్ ు ర్ న్ క రి ం చ ు క ు ని ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో మరియు శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో వైదిక కమిటీ సూచనల మేరకు నవంబర్ 10 నుండి డిసెంబర్ 8వ తేదీ వరకు నెల రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించబడుతున్నాయని ఈవో వి.కె. శీనానాయక్ తెలిపారు. నవంబర్ 09వ తేదీ ప్రదోష కాలంలో శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయం మరియు శ్రీ నటరాజ స్వామి వారి ఆలయాలలో శాస్త్రోక్తంగా "ఆకాశ దీపం" ఏర్పాటు చేస్తారన్నారు. కార్తీక మాసమంతా ప్రతిరోజూ ఉదయం 6 నుండి 9 గంటల వరకు ప్రథమ కాల అభిషేకాలు, ఉదయం 8 నుండి 11 గంటల వరకు లక్ష్మీ ్ర గణపతి పంచాక్షరీ పఠనము మరి యు కారక పారాయణములు, ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ద్వితీయ కాల అభిషేకాలు జరుగుతాయి.